శ్రీరస్తు.

ఉత్తరహరివంశము.

నాచన సోమనాథప్రణీతము.



చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

1937.

పీ ఠి క.

నాచనసోమన

ఉత్తరహరివంశమును తెనుఁగున రచియించిన యీకవి నియోగి బ్రాహ్మణుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; భారద్వాజ గోత్రుఁడు; నాచనకుమారుఁడు.

దేశము

విద్యానగరాధిపతి యగు సంగమబుక్కభూపాలునిచే నేటి కడపమండలమందలి పెంచుకలదిన్నెగ్రామమును బ్రతిగ్రహించుటచే నీకవి కడపమండలమువాఁడయి యుండవచ్చు ననవచ్చును. హరివంశముగాక వసంతవిలాస మని మఱియొక గ్రంథమును గూడ నీకవి రచియించెను. లక్షణగ్రంథములం దుదాహృతమగు నీక్రిందిపద్యమును బట్టి తత్కృతిపతి మాచయబ్రహ్మఁడని యెఱుఁగ నగుచున్నాఁడు.

ఉ. శ్రీచన్నుంగవ క్రేవఁ గ్రొమ్మెఱుఁగులన్ శృంగారపుందోఁటలన్
ప్రాచీనం బగుచున్న వింశతి నఖప్రాధీన్ సుఖాంభోధివే
లాచంద్రోదయ మైనదేవుఁడు కృపాలంకారచిత్తంబునన్
జూచున్ మాచయబ్రహ్మధీమణిఁ గవిస్తోమైకచింతామణిన్.

ఈ మాచయబ్రహ్మని శాసనము పల్నాడుతాలూకాలోని కారెమపూఁడిలో నున్నది. *కావున నీకవి గుంటూరు మండలము వాఁడేని కావచ్చును.

---

* అది నేఁ జూచితిని; కాపి వ్రాసికొనిరాలేదు.

కాలము

ఈ కవికాలమును గూర్చి పలుదగవులున్నవి. ఇంతదాఁక నెవ్వరును సముచితమయిన సిద్ధాంతమును నెలకొలుపలేదు. వాదస్వరూపము నించుక వివరించి నాకుఁ దోఁచినసిద్ధాంతము నెఱిఁగింతును. ఎపిగ్రాఫికా కర్ణాటికాలో నాచనసోముని కాలము నిర్ణయించుటకుఁ దోడ్పడుశాసనములు రెండున్నవి. ఆ రెండును నేకదానమునే పేర్కొనుచున్న యేకశాసనమునకే భిన్నప్రతులు. నాగరిలిపితోనున్న తామ్రశాసనములనుండి యెత్తఁబడినవి. మూలప్రతిబింబము లాగ్రంథమునఁగానరావు. కావున నిప్పుడందుఁగానవచ్చుచున్న శాసనపత్రికలలోఁ గొన్ని యక్షరములు పాఠకప్రమాదమునఁ జేరి యుండవచ్చు ననవచ్చును. సంగమరాజుకుమారులు, హరిహర, కంప,బుక్కరాయ, మారప, ముద్దపనాము లయిదుగురిలో నడిమివాఁ డగుబుక్కరాయఁడు, విద్యారణ్యకృతమయిన విద్యానగరమున రత్నసింహాసనముననుండి రసభూనయనేందు రసాభ్రనయనేందు(రెండు ప్రతులందు రెండువిధములుగా నున్నది) సంఖ్యాకమయిన శకాబ్దమున, తారణచైత్ర శుక్లనవమినాఁడు అష్టాదశపురాణముల తత్త్వార్థము నెఱిఁగినవాఁడు, అష్టభాషాకవిత్వ శ్రీమహితుఁడు, నాచనకుమారుఁడు నగుసోమునకు గుత్తిదుర్గమందుఁగల పెంచుకలదిన్నె గ్రామమును దానముచేసెను అని శాసనసారము. రసభూనయనేందు, అనఁగా1216 అగును. రసాభ్రనయనేందు, అనఁగా 1206 అగును. శక 1216 గాని 1206 గాని తారణవత్సరము కాదు. మఱియు నీకాలమునకు దాత యగుబుక్కరాయల యునికియే తెలియరాదు. మఱియు నాకా

లమునకు విద్యారణ్యులు విద్యానగరమును నిర్మింపఁజేయనే లేదు. శక 1258అగు ధాతృనామసం. వైశాఖశుద్ధసప్తమినాఁడు పుష్యనక్షత్రయుక్త సింహలగ్నమున విద్యారణ్యులనిదేశమున విద్యానగరమునిర్మింపఁబడినట్లుగా *కాపలూరుశాసనము చెప్పుచున్నది. దీనినిబట్టి చూడఁగా నిప్పుడు చెప్పిన రెండుశకకాలములు సరిగావని యేర్పడుచున్నది. తారణవత్సరము సరిగా శక 1266 సంవత్సరమున వచ్చుచున్నది. అప్పటికి విద్యానగరనిర్మాణము జరిగి యెనిమిదివత్సరము లగును. కావున పయిశాసనమీఁ 1266 కాలమునే తెలుపునదిగా నుండవలెను.

శ్లో. "అలంకృతే శకస్యాబ్దే రసర్తునయనేందుభిః, తారణాబ్దే చైత్రమాసే నవమ్యాం శుక్లపక్షకే" అని యుండవలసిన శ్లోకము శాసనము చెక్కినవారో, చదివినవారో తప్పుటచే 'రసభూ' 'రసాభ' అనునపపాఠము లేర్పడియుండునని నేను తలఁచుచున్నాఁడను. నాగరిలిపివ్రాఁత 'రసర్తు' అనునది 'రసభూ' గాను 'రసాభ్ర'గాను పొరపుచ్చుట సంభావ్యమే.

కాని దొరతనమువారి పరిశోధనలవలన బుక్కరాయలు శక 1274 నాఁటికి రాజ్యమునకు వచ్చినట్లును నంతకుఁబూర్వమాతనియన్నయగు హరిహరరాయలురాజ్యమేలుచున్నట్లును దెలియవచ్చును. రాజ్యమునకు రాకపూర్వము బుక్కరాయలు దానము నెట్లుచేయఁగల్గు నని యొకయాక్షేప మున్నది. దీని కిట్లు సమాధానము చెప్పవచ్చును.

ఎపిగ్రాఫికా కర్ణాటికా వాల్యూం 5. హసన్ జిల్లా చెన్నరాయపట్నంతాలూకా శాసనము నెం 256 లో హరిహరరాయలు

---

* నెల్లూరి శాసనములు 1 వాల్యుం 15 నెం॥ తామ్రశాసనము.

రాజుగానున్నను, వాస్తవమునకు విద్యానగరమును నిర్మింపఁ జేసినవాఁడు పేరుపెట్టినవాఁడు బుక్కరాయలే యనియున్నది. అన్న హరిహరుఁడు రాజుగా నున్నను సర్వసమర్థుఁ డయిన తమ్ముఁడు బుక్కరాయఁడు యువరాజుగా నుండుటచే నిట్లు దానశాసనము వెలయింపఁ దగినవాఁడే యగును. ఇదియొక గొప్పయాక్షేపము గాదు.

ఇట్లు చూడఁగా నాచనసోమన క్రీ. 1344 లో నున్నవాఁ డగుచున్నాఁడు. ఎట్లా ప్రగ్గడకంటె నీతఁడు ప్రాచీనుఁడు గాఁడు. సమకాలమువాఁడుగాని యించుక తర్వాతివాఁడుగాని యగును.

బిరుదములు

సకలభాషాభూషణ, సాహిత్యరసపోషణ సంవిధాన చక్రవర్తి, నవీనగుణసనాథ బిరుదముల నీతఁడు హరివంశగద్య మందు చెప్పికొన్నాఁడు. చిన్నయ్యసూరిగారు 'అలికంబున యక్షినిడాఁచినట్టి సర్వజ్ఞుఁడ'ని యీతనిఁ బ్రస్తుతించిరి. అది మొదలుగాఁ గొంద ఱీతని సర్వజ్ఞబిరుదాంకుఁ డనుచున్నారు.

ఉత్తరహరివంశము.

ఇప్పు డుపలబ్ధమై ప్రకటితమైయున్న యీ యుత్తరహరి వంశమునేకాక పూర్వహరివంశమునుగూడ నీతఁడు రచించి యుండవచ్చునని కొందఱందురు. రచించెనని కాని లేదని కాని యొత్తిపలుకుటకుఁ దగిన యాధారములు గానరావు. ఇందు గ్రంథావతరణిక గానరాకుండుట, పూర్వభాగకథానుస్మరణ

ముండుట, పూర్వహరివంశమునుగూడ నీతఁడు రచించియుం డుటకు హేతువులందురు. బ్రహ్మశ్రీ నడుకుదుటి వీరరాజుపంతులుగా రిట్లు వ్రాసినారు.

"సోముఁడు పూర్వహరివంశమును రచించిన ట్లొండు రెండు నిదర్శనములు గానవచ్చుచున్నవి. శ్రీమదోగిరాల జగన్నాథకవి రాజుగారు తమసుమనోభిరంజనకావ్యము వ్యాఖ్యానమున చాచనసోమనాథుని యీక్రిందిప్రయోగము నుదాహరించినారు.

శతతాళదఘ్నహ్రదమునను జెకెెం. సుమద్వి. 48 ప. వ్యాఖ్య.

ఈపాదముగలపద్యము ఉత్తరహరివంశమున లేదు. ఇది శ్రీకృష్ణుఁడు యమునానదియందలి కాళియనాగరాజు హ్రదమున నుఱికినఘట్టములోనిదని తోఁచుచున్నది. నలువదిమూఁడేండ్లక్రిందటఁ గవియే ముద్రింపించుకొన్న గ్రంథములోనిదీయుదాహరణము. ప్రక్షిప్త మనుటకుఁగాని లేఖకప్రమాద మనుటకుఁ గాని వలనుపడునది గాదు. కాళియునిమడువున శ్రీకృష్ణుఁడుఱికినది పూర్వహరివంశములోని కథయైయున్నది.

నలువదియేండ్ల క్రిందటివఱకును గల యిమ్మహాగ్రంథ మిప్పు డేమయ్యెనో యని భాషాభిమానుల కెవ్వరికి విచారము గలుగకుండును? మొన్నటి జగన్నాథకవియఁట! సోముని హరివంశపు నిండుప్రతియఁట! నేఁడు గానరాదఁట! కాలమా! శ్రీజగన్నాథకవిగారి కుటుంబము గోదావరీమండలములోని ఫ్రెంచివారి యీనాముకడనున్న నీలపల్లెగ్రామమునకు వెడలి పోయినట్లు వినియుంటిని. మహనీయు లెవ్వరైన దాని యునికిని గనుగొందురుగాక యని వేఁడుచున్నాఁడను."

ఇట్లు వ్రాసిరి. కాని శతతాళదఘ్న ప్రాదము పేరు పింగళి సూరనార్యుఁడు రచించిన కళాపూర్ణోదయమందు సుగాత్రీశాలీనులకథలో నున్నది. కాని పద్యపాదము భిన్నవిధము గలది.

ఓగిరాల జగన్నాథకవిగారు ప్రామాదికముగా దానిని హరివంశమందలిదానిఁగా స్మరించి యుందురేమో! (అప్పకవి- 'ఒకనాఁడిందుధరుండు' ఇత్యాదిపద్యమును దెనాలిరామలింగని యిందుధరోపాఖ్యానమందలిదానిఁగాఁ జెప్పినట్లుగానే.)

కవిలోకచింతామణిలో వెల్లంకి తాతంభట్టు నాచనసోమనాథునిదిగా నీక్రిందిపద్యము నుదాహరించినాఁడు —

క. ఆపాదశిరోలంకా, రాపాదితచారుతాభిరామాత్మీయా
రూపాలోకనతుష్టా, కూపారకుమారికాముకురమణిబింబా!

ఇది యుత్తరహరివంశమునఁ గానరాదు.(ప్రథమాశ్వాసాంతమందలిదేమో!) పూర్వహరివంశ మాతఁడురచించియున్నచో నందలిదయి యుండునేమో! లేక వసంతవిలాస మనిపేరు గల గ్రంథాంతరమందలిదేమో! సోముని వసంతవిలాసమందలివిగాఁగొన్ని పద్యములులక్షణగ్రంథములందును బ్రబంధరత్నావళిలోను గానవగును. ఈ క్రిందివితాళచౌపద వసంతవిలాసములోనిదిగా లక్షణగ్రంథములందుఁ గానవచ్చుచున్నది.

వీణాగానము వెన్నెలతేట
రాణమీఱఁగా రమణులపాట,
ప్రాణమైన పినబ్రాహ్మణువీట
జాణలు మెత్తురు జాజఱపాట.

సోమనాథుఁడు తనగద్యమున "బుధారాధనవిరాజితిక్కన సోమయాజి ప్రణీతంబైన మహాభారత కథానంతరంబున...నా

చన సోమనాథ ప్రణీతంబైన" అని తిక్కనతర్వాతఁ దనపేరే పేర్కొనఁదగిన దన్నట్టు తనయభిమతమును దెల్పుకొన్నాఁడు గాని విద్వల్లోకము, తిక్కనతర్వాత నెఱ్ఱాప్రెగ్గడనే పేర్కొన్నది. కవిత్రయమని నన్నయ తిక్కన యెఱ్ఱనలకే పేరయ్యెను. వారు ముగ్గురు సమానసమ్మానార్హు లగుటచేతనే యిట్లు పేర్వెలసెను. ఎఱ్ఱాప్రెగ్గడకవితకుఁగల ప్రసాదగుణము సోమనాథుని కవితకు లేదు.

అప్పకవి సోముని హరివంశములోనిదానిఁగా నీక్రింది పద్యము నుదాహరించినాఁడు.—

శా. నాతో మార్కొనలేరు నిర్జరపురీనాగేంద్ర బృందారకా
రాతుల్ మున్నుగ దేవసంఘములు పోర స్థిరసంగ్రామకుం
డీత్రైలోక్యమునందుఁ గల్గఁడు రణం బెచ్చోటు లేకుండఁగాఁ
జేతుల్ వేయు వృథాభరం బగుచువచ్చెన్ దేవ యీమేనికిన్.

ఇది బాణాసురుని కథలో (౫ ఆశ్వాసము) నిది కాఁదగును. కాని యుత్తరహరివంశపు వ్రాఁతప్రతులలో నిది గానరాదు.

మననాచనసోమన తెల్గుహరివంశమునకు మూలమయిన సంస్కృతహరివంశమున్న దేమో యెఱుఁగరాదు. ఇప్పుడు ముద్రితమయియున్న హరివంశమునకు నీతెల్గునకు మిక్కిలి భేదములున్నవి. అందలికథలు పెక్కులిందు జేరనేలేదు. ఉన్న కథలుగూడ వెనుకముందులుగా నున్నవి. సంస్కృతహరివంశమున హంసడిభకకథ గ్రంథాంతమందున్నది. ఇందు చతుర్థాశ్వాసమున నున్నది. సంస్కృతమున హంసడిభకకథకు మిక్కిలి

పూర్వమందున్న బాణాసురకథ తెల్గునఁ గట్టకడపటిదిగా నున్నది. మూలమునసుండి కొన్ని కథలనుమాత్రమే కయికొని సోమనాథుఁడు తర్వాతి ప్రబంధరచనకు మార్గదర్శకముగా నవీనగుణసనాథుఁడై యీహరివంశము నిచ్చ మెచ్చునట్లు రచించియుండునని నేను దలఁచుచున్నాఁడను.

నన్నయ్యభట్టారకుని ధారాశుద్ధియును, తిక్కన భావ గాంభీర్యమును గలయికఁజెంది మన సోమనాథునికవిత నాశ్ర యించిన వనవచ్చును. కొన్నిచోట్ల శయ్యాసౌభాగ్య మతి మాత్రమై యర్థంపుసొంపును గొంత కొఱఁతపఱిచినదనియు ననఁదగియున్నది.

మ. గనయంబుం గొనయంబు నెన్నడుముతోఁ గర్ణావతంసంబుతోఁ
జనుదోయిం గనుదోయి సాయకముతో సంధానహస్తంబుతోఁ
జెనకం జేయుచు నేయుచుండె సతి లక్ష్మీభూతయై తేయత
ర్జనగర్జారవజర్జరాంగరుధిరాసారంబు తోరంబుగాన్.

శా. ఈరూపంబున సంస్తుతిందొలఁగి మీరేచింతలం జెంతలం
జేరంగోరక యూరకున్న నిట విచ్చేయంగఁజేయం గడుం
బారం బేదని వంతయుంగలిగెనే బాలార్కబింబంబులో
నారంగూరిన యంధకారమన నాహా సాహసంబెట్టిదో!

చతుర్థాశ్వాసము.

శా. ధారాస్ఫారకృపాణబాణపటలీధారాహతిం దచ్చతు
ర్ధారిశోణితఫాణితద్రవనిపీతప్రీతులై తన్నుఁ జె
న్నారం బన్నగయక్షరాక్షసు లమర్త్యవ్రాతచేతస్స్ఫురత్
స్ఫారసఫ్ఫూరవిహారఘోరనటనార్భటాటోపులై. షష్ఠాశ్వాసము.

ఈకవీశ్వరునిరచనము పెక్కుపట్టులఁ దిక్కనసోమయాజి రచనమును బుడికిపుచ్చుకొన్నట్టు గానవచ్చును. భారతమున సంజయునిరాయబారమును, ఉత్తరహరివంశమున హంసడిభక కథలో జనార్దనునిరాయబారమును బోల్చి చూచిన నీవిషయము తేటపడఁగలదు. మఱియుఁ దిక్కనవలె నీతఁడు మాటలు తేటగానున్నను లోఁతుగా నాలోచించినఁగాని యర్థము గానియట్లుగా ననేకపద్యముల రచియించినాఁడు. హంసడిభకోపాఖ్యాన మీగ్రంథములోని కథలలోనెల్ల హృద్యతమమై విరాజిల్లుచున్నది.

తెలుఁగువాఙ్మయమున నితరకవులెవ్వరును సాధారణముగాఁ బ్రయోగించి యెఱుఁగని యుపమానములను, అర్థాంతరన్యాసములను దృష్టాంతములను నీతఁడు ప్రయోగించెను.

బీరపుఁబొత్తముఁ గట్టుకొనిపోయె, పువ్వులువేడుకైనఁ గడివోయిన వాళ్ళుడువంగవచ్చునే, ఎంతదఱిఁగిన మిరియాలుం జొన్నలసరిపోవే, కొత్తెవ్వఁడింటికిఁ గంబము సేసెగా, *నోఁచినవారి సొమ్ములవినోమనివారికి వచ్చునే ధరన్.

---

*ఇదే చరణము సమస్యగా మైలమభీమని పేర నెవరో పూరించినారు. ఆపూర్తికూడ నీతనిదియయినను గావచ్చును. అది యిది:—

ఉ. యాచకఖేచరుండు సుగుణాంబుధి మైలమభీమఁ డీల్గినన్
జూచిపరించె రంభ యెదఁజొచ్చెఁ దిలోత్తమ; దారి నిద్దఱన్
ద్రోచె ఘృతాచి ముగ్గురకు దొడ్డడికయ్యము పుట్టె నంతలో
నాఁచుకపోయె ముక్తిసతి సవ్వరి యద్దశఁ జూచి నిర్జరుల్
(నోఁచినవారిసొమ్ములవినోమనివారికి వచ్చునే ధరన్.)

పిడుగు చిట్లినభంగిఁ, జీలుగు వెఱిగినమాలెకుఁ గంబంబు గాదు, చెఱువువిడిచి కాలువఁ బోగడంజనునే, ఎదిరికిన్నడఁచు వాఁడు, తనకుఁదగరంబు సఱచు వెంతటిభరంబు- ఇత్యాదులు. ఈకవియుద్ధవర్ణనలుతత్కాలపుయుద్ధములఁజూచి చేసినట్లున్నవి.

ప్రాచీనాంధ్రకవికృతులలో దురవబోధములనఁబడువానిలో సోమనాథునికృతి ప్రధానమయినది. అప్రతీతపదప్రయోగాభిమానము చేతను, శయ్యాస్త్రైగనిగ్యసంపాదనప్రీతిచేతను, అనుప్రాసవిన్యాసాభిరతిచేతను, నీతఁడు తనకృతిని బెక్కుపట్టులందు దురవబోధము గావించెను. అందును వచనరచనలో మఱియుఁ గఱకుఁదనముఁ జూపెను. ఆంధ్రకవులలోఁ జిత్రకవిత్వమును వెలయించినవారిలో నీతఁడే ప్రథముఁడుగాఁ గానవచ్చుచున్నాఁడు. అచ్చతెలుఁగుపద్యములు, నిరోష్ఠ్యపద్యములు, అనుప్రాసపద్యములు నీతనికృతిలోఁ గానవచ్చుచున్నవి. ద్విత్రిచతుష్ప్రాసపద్యములనీతఁడు చెప్పినాఁడుగాని యందు కందములందు రెండేసి చరణములకే యాప్రాసములుండుట విశేషము.

అచ్చతెలుఁగు.

సీ. తొలుకారు మెఱుఁగులతోఁటలో నాడెడు
 రాయంచకొదమతో రాయఁజాలి
యిరులబండారంపుటింటికిఁ బెట్టిన
 బొండుమల్లెలకోటఁ బోరగెలిచి
బలుమంచుఁగంబాల బలసిరాఁజుట్టిన
 క్రొత్తమంజిడిబాగుఁ గొఱఁతచేసి
పాలవెన్నురువుగుబ్బలిమీఁద నెలకొన్న
 నిండువెన్నెలమ్రుగ్గు నిగ్గుఁ జెఱిచి

గీ. జడల క్రొన్నెల మెడఁబాఁప సరిగెదోడలఁ
బోడలతో లేనవెలిమిడిపూఁతమించఁ
బోడమి ప్రేతేనిముందటఁ బోడవు సూపెఁ
బోడుపలందెల్లఁ బోడువైనబోఁటువేల్పు.

ద్వితీయాశ్వాసము.

నిరోష్ఠ్యము.

చ. చనిచని కాంచె నంత ఋషిసంహతి ... ...
... ...

ప్రాసవిశేషములు.

క. అరిగరమున నేఁదాల్చిన, నరిగరము నగేంద్రధీరుఁడైనం జెడఁడే
యరి దిరమై నన్నడుగుట, యరిదిరమైకాభిలాషులగు నృపతులకున్.

చతుర్థాశ్వాసము.

ఈకవి ప్రయోగించినపదములు కొన్ని యితరత్ర గాన రాకున్నవి. శబ్దరత్నాకరమునఁ జేరనిపదము లీకవికృతిలోఁ బెక్కులున్నవి.

‘గండారపుబొమ్మ’ అనుపదము నీతఁడు ప్రయోగించి నాఁడు. శబ్దరత్నాకరమున నిది లేదు. దీనికిఁ బలువురు పలు దెఱఁగులనర్థము చెప్పుచున్నారు. దేశ్యనామార్థకోశమున, ‘గండా

రవుబొమ్మనఁగా, మండలమున దృష్టిబొమ్మ' అని యున్నది. ఇట్టివి యీ కృతిలోఁ బెక్కులున్నవి.

బమ్మెరపోతరాజాదు లీకవీశ్వరునిరచనల ననుకరించిరి. శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు, వేలూరిశివరామశాస్త్రిగారు, నడుకుదుటి వీరరాజుపంతులుగారు మొదలగువా రీకవీశ్వరుని దేశకాలములనుగూర్చియుఁ గవితారీతులనుగూర్చియు నిది వఱకుఁ గొంత విపులముగా విమర్శనముల వెలయించిరి. ఆయా సమయములందు నేను వానిని జూచితినిగాని యీలఘుపీఠిక వ్రాయునాఁడు నాకు శ్రీ వీరరాజుపంతులుగారు సాహిత్యపరిషత్పత్రిక 12, 13 సంపుటములందుఁ బ్రకటించిన 'సోమునిహరివంశము' అను వ్యాసమే చూడఁగల్గెను. పయిఁ బేర్కొనఁబడిన వారు విలువగల విషయములెన్నో వారివారి విమర్శనములందుఁ జెప్పిరి.

తంజావూరిలైబ్రరిలో నుత్తరహరివంశమునకు రెండు వ్రాఁతప్రతులున్నవి. వానిఁజూచి నేను గొన్నిపాఠభేదములను గూర్చుకొంటిని. శ్రీ వేంకటగిరిసంస్థానాధీశ్వరులపుస్తకశాలలో నొక వ్రాఁతప్రతి యున్నది. అది ప్రాయికముగా బహుజనపల్లి సీతారామాచార్యులుగారికిపి రేశలింగముపంతులుగారికిఁ జేరు ఁటనప్రతిని బోలినదే. దానిలోఁ బ్రథమాశ్వాసము లేదు.

ప్రాచ్యలిఖితపుస్తకశాలలో నొకతాళపత్రప్రతి కలదు. పయిప్రతులలోనిపాఠములుగూడఁ గొన్ని యీముద్రణమునఁ గైకొనఁబడినవి.

పాఠ భేదములఁగూర్చుటలో నావలనఁగాని ముద్రణమున నచ్చుచిత్తులఁ జూచుటలో ముద్రాలయమువలనఁగాని యేవేని దోషము లిందుదొరలి యుండవచ్చును. 'నడచుచునుండువాని చరణంబులకేకద రాళ్లుతాఁకుడుల్' అనున్యాయము నెఱిఁగి యిందుఁబొడకట్టుతప్పిదములను సహృదయులుక్షమింపఁగలరు.

వేటూరి ప్రభాకరశాస్త్రి.



శ్రీరస్తు.




ఉత్తరహరివంశము.

నాచన సోమనాథ ప్రణీతము.

ప్రథమాశ్వాసము.





శ్రీ సర్వమంగళాకుచ
వాసంతీవకుళగంధవద్వనమాలా
వాసుకివిలాస వేద
వ్యాసమునిమనోనివాస హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

క. హరివంశప్రథమకథాం
తరమునఁ గలవింతలెల్లఁ దప్పక మదిలోఁ
దిరమయ్యెఁగదా మీఁదట
నరవర! యేకథలాకో వినం బ్రియ? మనుడున్. 3

క. జనమేజయుఁ డిట్లను న
మ్మునితోఁ; బలదేవులావు మును విని మఱియుం
దనియదు మది ముద మొదవఁగ
వినఁ గోరెదుఁ జెప్పవే వివేకనిధానా. 4

క. ఘనబలుఁ డుదగ్ర తేజుం
డనఘుఁ డనంతుఁ డన విందు మాదిమకథలం
దనుటయు వైశంపాయన
మునిపతి భూపాలచంద్రమున కిట్లనియెన్. 5

శా. పాతాళాధిపుఁ డైన శేషుఁడు ప్రలంబఘ్నుం డను నారాయణ
ప్రీతిం బుట్టినశంకరుం డని జనుల్ పేర్కొన్నచో నంధకో
ద్భూతస్నేహముఁగామపాలతయుఁదప్పం దప్పఁగా కేమి ప్ర
ఖ్యాతిం బొందఁడె పాండురాంగమహిమన్ హాలాహలస్వీ
[కృతిన్.

వ. మఱియును. 7

సీ. కడిమి జరాసంధగంధసింధురముఁ ద
ద్బంధుమండలి[1]తోన పాఱఁ దోలె
బలియు నాగాయు(యు?)త[2]బాహు జగత్ప్రాణ
తనయు గదాకేలి దర్ప మడఁచె
[3]వీఁకతోడ వరాటవీఖేలనమ్మున
ధీరుఁ బ్రలంబదైతేయుఁ జంపెఁ
దెగువ రాసభరూపు ధేనుకాసురుఁ బట్టి
విన్నాణమున మేను విఱిచి వైచె

1 యును బా. 2 ప్రాణు. 3 విస్మయవికచాటవీఖేలనంబున.

గీ. నగరపరిఖాపయఃపూరణంబు సేయ
సీరముఖమునఁ గాలిందిఁ [1]జీరి తెచ్చె
మెఱసి మూఁడులోకంబుల మేటిమగలు
రాయనేర్తురె యా[2]దవరాముతోడ. 8

సీ. కౌరవాధీశ్వరుకన్యకారత్నంబుఁ
గామించి సాంబుండు గజపురంబు
సొచ్చి మ్రుచ్చిమి సేయఁ జూచిన నెఱిఁగి యా
రారాజు వానిఁ గారాగృహమున
నిగ్రహీతునిం జేయ నెఱ[3]సినవార్త వే
గమ విని నగరంబు గంగలోనఁ
ద్రవ్వి వైచెద నని తనభూరిహలమున
నెత్తి [4]యెత్తేఁపె నయ్యేటినీరు
గీ. పఱపెఁ బట్టణ మిట్టట్టు వడఁ గదల్చి
కొడుకుఁ గోడలి రావించి కోటవెలికి
వియ్య మని శిష్యుఁ డని కాచి విడిచె నతని
సీరపాణితో రాజులు చెనయువారె. 9

గీ. అతఁడు నాఁగట నెత్తినయంతనుండి
యేటిదిక్కన కంతయు నెగసియుండు
హస్తినాపురి; యదియేల యమున నాఁటఁ
గోలె మధురాపురము చుట్టికొంచుఁ బాఱు. 10

క. హలపాణిమహిమ చెప్పం
గలవా రెవ్వరు పురాణకథలఁ మఱియుం

1 జీల్చి. 2 బల. 3 సె నవ్వా. 4 పఱపిన. 5 క్కంతకంతకు.

తెలిసికొనుము నేఁ జెప్పక
నిలిచినచోటులు వివేకనిర్మలబుద్ధిన్. 11

క. అనుటయు నాజనమేజయ
జనపతి యిట్లనియె రుక్మి సచ్చిన మగుడం
జని యాదవనగరంబున
జనార్దనుం డేమి సేసె సౌజన్యనిధీ. 12

వ. అనుటయు వైశంపాయనుం డిట్లనియె. 13

మ. తనవీటన్ హరి యుండ రాక్షసులు రత్నస్వర్ణసందోహముల్
వినతిం గప్పము దేరఁబుచ్చికొనెఁదద్విఘ్నంబుఁ గావించినన్
వనదత్తాఖ్యుల దైత్యులం దునుమ నోర్వంజాలకంభోరుహా
సను చేతన్ నరకుండు లబ్ధవరుఁడై చాలెం గ్రియాహానికిన్.

మ. అతఁడంతంతకు వాలివాలుబలిమిన్ హాలాహలాహంక్రియా
ద్భుతభంగిన్ వివిధాస్త్రధారలు సమిద్భూమిన్ వెలార్పుం
బ్రభాఃపతితీవ్రద్యుతి సోదరాప్తరథినీపాదాతకుంతంబులం
బ్రతివీరప్రమదాకపోలఫలకప్రాంతాలకాంతంబులన్. 15

మ. ధనదాంతఃపురతారహారములు యాదఃపాలబాలాఘన
స్తనకాశ్మీరము ధర్మరాట్కులవధూసంవ్యానకౌశేయముల్
దనుజేంద్రారివరావరోధదయితాధమ్మిల్లమాల్యంబులున్
గనుకం దెచ్చి ఘటింపఁ జూచు జయలక్ష్మీనిత్యనైపథ్యమున్.

వ. ఇట్లు వర్తించి వర్తించి దిగ్విజయంబు సేయుతలంపున. 17

నరకాసురుఁడు స్వర్గముమీఁద దండయాత్ర వెడలుట.

సీ. ఒకనాఁడు దనుజనాయకుసేన[1]తో దివ్య
ధామంబుపై కటు దాడివెట్టి

---

1 గూడి దివ్యపురంబుపై దాడివచ్చి యేచి.

వజ్రిమందిరముక వాటంబుఁ దనవింటి
కొప్పునఁ బోడుచుచుఁ గ్రూరసింహ
నాదుఁ డై సమరంబు నా కిమ్ము చాలవే
జయ మి మ్మనుడుఁ బాకశాసనుండు
నై రావతం బెక్కి యమరసైన్యంబుతో
నగరంబువెలి కేఁగి మగతనంబు

తే. మిగులఁ దద్దైత్యవాహినిమీఁద నడచె
నప్పు డుభయబలంబులు నసికుఠార
కుంతతోమరక్షురికాదిఘోరశస్త్ర
ఘట్టనంబున నసమసంగరము సేయ. 18

గీ. అచలగతి నుండె దనుజసైన్యంబు మిగులఁ
బరగి [1]దైవసైన్యంబుచేఁ దరల దయ్యె
దనుజసింహనాదములు డెందములు సొరఁగఁ
దిరుగఁబడఁ జొచ్చె నమరకుంజరబలంబు. 19

క. అట్టియెడఁ [2]సురబల మి
ట్టట్టు పడం జేసి దనుజు లసిముసలగదా
ఘట్టనముల బలమర్దను
కట్టెదురన నెఱపి [3]రసమకౌతుకమతు లై. 20

క. అరగయ్యంబున దివిజులు
దిరుగుడుపడి రింకమీఁఁద ధృతి చెడి తిరుగం
బురుహూతుఁ డనుచుఁ దమవా
రరసినఁ దలపున్న వాఁడ దని సంతసిలన్. 21

---

1 సమరుద్గణంబు. 2 సురబలముల నట్టిట్టువడంగఁజేసి యని. 3 పఱపి.

చ. నిలు నిలు మంచు దానవుల నిర్జరనాథుఁ డదల్చి వింట మం
టలగతిఁ దూపులుం జటులటంకృతులున్ నిగుడారఁ బోరన
క్కొల్లఁది నుదారసారరణకోవిద బాహులు లోకపాలకుల్
గలసిరి కారుచిచ్చునకు గాడ్పులు దోడగుచంద మొందఁగన్.

వ. వా రెవ్వ రంటేని. 23

గీ. వచ్చె యక్షగుహ్యకులతో వైశ్రవణుఁడు,
దోఁచె దారుణభుజగయాదోబలముల
తోడ వరుణుండు, కాలమృత్యువులతోడ
నడచె దండధరుండు, దానవులమీఁద. 24

వ. అప్పుడు. 25

గీ. ముర నిశుంభ హయగ్రీవ నరకముఖులు
బరవసంబునఁ దలపడ్డ బవర మచట
భీకరం బయ్యె నుద్భట లోకపాల
రచిత సమకాల బాహువిక్రమము చేత. 26

వ. ఇట్లు సంకులసమరంబు చెల్లుసమయంబున వరుణుతోడ హయగ్రీవుండును దండధరునితోడ నిశుంభుండునుం బురుహూతుతోడ నరకుండును గుబేరునితోడ మురుండును మఱియుం దక్కినగీర్వాణులతో నితరపూర్వగీర్వాణులుం దలపడి పరిఘ ప్రాస ముసల పరశు తోమర శక్తి ప్రముఖంబు లగువివిధాయుధంబుల నొండొరుల గండడంగించు సమయంబున. 27

గీ. కినుకఁ బాశహస్తుఁడు హయగ్రీవు నొంచె
మర్మభేదిబాణాసారమహిమ నతఁడు

గిరివిధంబున నచలుఁడై వరుణుమీఁద
శితశరపరంపరా [1]సారశతము లేసె. 28

క. ఏసిన వరుణుఁడు దనుజు శ
రాసారములోన ముంచె నతఁ డాతని బా
ణాసనము క్షురప్రంబున
నేసెను లస్తకము విఱుగ నింద్రుఁడు సూడన్. 29

వ. ఇట్లు ఖండితం బైన కోదండంబు సకాండంబుగా దిగవిడిచి.

చ. వరుణుఁడు వైచెఁ బాశమున వైచిన నబ్బలితంపుఁగైదువుం
గరమునఁ బట్టి దానవుఁడు క్రమ్మఱ వైచెఁ దదస్త్రమంబుధీ
శ్వరునకు నొవ్విసేయద నిజప్రభుఁ డంచు సురారి రేఁగి ని
ష్ఠురగద[2]నూఁచివైచినఁగడుంగ్రొవడిమస్తముమీఁదఁదాఁకినన్.

క. నెత్తురు గ్రక్కుచు మూర్ఛా
యత్తుం డై తెలిసి వరుణుఁ డని మొన నిలువం
జిత్తంబు లేక బీరపుఁ
[3]బొత్తము గట్టుకొని పోయెఁ బోయినపోకై. 32

వ. ఇట్లు వరుణుండు పాఱి వెండియు నొక్కెడ నెసఁ. 33

సీ. తఱిమి నిశుంభుఁ డంతకుమీఁద నిరువదే
నమ్ము లేసిన నతం డతనిమీఁద
నేసె సాయకశతం బింద్రుండు చూడ న
ద్దనుజుఁ డారవిసూనుధనువు నఱకె
నతఁడు దండం బెత్తి యద్దైత్యుఁ బొరివుచ్చు
[4]నాదిగొనంగ బాణాసనంబు

1 పరశ్శతము. 2 పూంచి. 3 బొత్తనమటుగట్టితొలఁగెఁ. 4 నయిది.

వైచి వాఁడసితోడ వైవస్వతునిమీఁద
నడచె నద్దేవదానవులు కడఁగి
తే. జోడు గానికైదువులఁ బోరాడి రచట
ముందఱ సురాసురులబలంబులు గడంక
వాసవుఁడు [1]బలుఁడును బోరువడువు దోఁప
నట్లు గదిసి జయోల్లాస మతిశయిల్ల.
మ. గదదట్టించినిశుంభుమస్తకమునక్కాలుండుప్రేయన్ మెయి
సదరం బైననొకింత కన్దిరిగియున్ శాతాసిచే వాఁడు
డు దెగన్ వ్రేసిన మేను[2]ప్రస్వియముఁ డాటోపంబుఁ జైతన్యవ
ర్త్రిదులన్ యామ్యబలంబులావలనికిన్ భీతిం దొలంగించిన
క. ఇట్టిక సూఁడినవాఁ[3]డో
యొట్టిడుకొన్నాఁ[4]డో యనుచు నుల్లసమాడం
బట్టగుచు మగిడి చూడక
పట్టణమున కేఁగె లజ్జ బండతనమునన్.
వ. మఱియు నొక్కదిక్కున.
గీ. శ్రీదుఁ డుద్ధతి మాణిభద్రాదు లైన
యక్షులును గుహ్యకులును విద్యాధరులును
మొనసి తోతేరఁ దాఁకె నమ్మురునితోడఁ
జేరి నడవ డెబ్బదివేలు [5]పౌరవులును.
వ. ఇట్లు (నడచి) శరపరంపర లా దనుజేంద్రుపయిం గురిసిన
చ. మురదనుజుండు[6]పౌరవసమూహామునుం గని రాజరాజ
శరనికరంబు పుచ్చి తనచక్కిన యెక్కినయక్షగుహ్యకు

1 బలిపోరిన. 2 డస్సి. 3 డా. 4 డ వ. 5-6 కా.

విరియఁగ ఖడ్గపాశముల వ్రేసిన వచ్చినత్రోవ పట్టి [1]కా
తరమున మాణిభద్రసహితంబుగ వచ్చినవారు పౌరులున్.

గీ. కైదు[2]వులు విడిచి యొడళ్లు గగురుపొడువ
నంత నంతఁ గకాపిక లైన వారిఁ
గని మురుండు కుబేరునిఁ గదిసి యేసెఁ
బ్రతిభ [3]యాశీవిషోపమబాణతతుల. 41

చ. చను[4]మఱలందువక్షమునఁ జక్షురుపాంతములందు తెప్పలన్
మునిఁగినబాణజాలముల ముప్పిరిగొన్న భయంబు ఖేదమున్
మనముననిండఁగాఁదొడఁగి మార్కొనలేక కుబేరుఁడేఁగె న
ద్దనుజుల నింత చేసినవిధాతకు గోడనఁ బోవుచాడ్పునన్.

గీ. మఱియు దానవసైన్యంబు మాఱు లేక
యొప్పి తప్పిననిర్జరయోధవరులఁ
దోలి తొప్పఱవెట్టి నింద్రుండు నిలిచె
బవరమున నొక్కరుఁడు [5]నేఁదుపల్లువోలె. 43

ఉ. దేవతలెల్లఁ బాఱిన మదిన్ రణకౌతుక ముల్లసిల్ల నై
రావణదంతి నెక్కి నిజరాజితకార్ముకఘోరశింజినీ
రావము సూప నేపునఁ బురందరుతో నరకుం డెదిర్చె నా
నావిధసింహనాదుఁడయినాగముపైఁ జనుసింగమో యనన్.

మ. ఇటు రాచూతువు చేతిలావనుచు మ్రోయించెన్ గుణంబప్పుడు
త్కటసం[6]గ్రామము సెల్లె నిద్దఱకు దైత్యస్వామి నారాచమొ
క్క[7]టియేసెం దెగనిండఁజాఁపిహరి మైఁగాఁడన్ సురేంద్రుండు నె
త్తుటఁ జొత్తిల్లుచుమూర్ఛవోయికరిపైఁ దూలెన్ వివైచె తన్వ్యఁడై.

---

1 రా. 2 వ. 3 నా. 4 మొన. 5 నేదు. 6 రంభముసూప నీడుగని.
7 టనే.

సీ. అంతలోనన[1] తేఱి యమరేంద్రుఁ డెనిమిది
బాణంబు లతనిపైఁ బఱపి మఱియు
రథము డెబ్బదిట సారథిఁ దొమ్మిదిట నేసి
పడగ శాతక్షురప్రమున నఱకి
సూతు నంతట శితాశుగపరంపరచేత
జముఁ గూడ ననిచి రథ్యముల నాల్గు
శరములఁ జంపి తచ్చాపంబు క్రూరభ
ల్లమున ఖండించిన నమరవైరి
తే. విరథుఁ డై చేతఁ గరవాలు వెలుఁగుచుండ
దాఁటి గజకుంభములఁ గాలఁ దన్ని వజ్రి
వక్షు మదరంట వ్రేసిన వ్రాలె నతఁడు
మీఁదమీఁదనె ప్రాణంబు మిడు[2]కుచుండ. 46

వ. ఇట్లు వ్రేసి. 47

గీ. కరటికుంభస్థలం బొక్క ఘాతఁ గొన్న
మురిసి హరి మూర్ఛదేఱకమున్న పాఱె
నది రయంబున దనుజుఁ డల్లంత నుఱికెఁ
జూప ఱగ్గింప విక్రమాటోపలీల. 48

వ. ఇట్లు సంగరవిజయోత్సాహంబునసింహనాదంబుచేసి వరుణ
సైన్యవార్ధిబడబానలుండును దండధరసేనావనదవానలుం
డును హరసఖవీరభటహరిణశార్దూలుండునుసురరాజశూర
పరివారవారివాహపవనుండును నను్కై వారంబులు సెలంగ
నరకాసురుండు. 49

---

1 నఁ దెలిసి. 2 కమిడుక.

క. సమరమున గెలిచి పగతుర
సమస్తసంపదలు సేర సంతోషమునం
దమవారు మిగుల నుబ్బఁగ
నమరావతి సొచ్చె విభవ మరయుతలఁపునన్. 50

వ. ఇట్లు సొచ్చి. 51

సీ. నృత్తగీతంబులు నిస్సాణపటహాసం
జాతంబులును లేనిచదుకములును
గాశ్మీరనికరంబుఁ గల్హారపుష్పోప
హారంబు లేనిసౌధాంగణములు
మణితోరణంబులు మహనీయశృంగార
[1]వారణంబులు లేనివాకిళులును
గర్పూరధూమంబుఁ గాంతాకటాక్ష ని
రీక్షలు లేనిగవాక్షములును

తే. గదళీకాదుకూలంబులుఁ గంపమాన
చమరవాలంబులును లేనిచంద్రశాల
లునుఁ గనుంగొని ప్రమదకల్లోలలోల
మానసుం డయ్యె దిక్పాలమర్దనుండు. 52

వ. మఱియును మగలు దిగవిడిచి పోవుటయును మానంబుతో
డన ప్రమంది మందిరంబుల నడంగియున్న మగువలఁ దెగువ
తోడ వెడలం దిగిచి తెచ్చి చక్కనివారి నేర్పఱిచి యొక్క
యెడఁ గూడఁబెట్టుధూర్తదనుజులును, గడచిపోవచ్చిననొడి
చి కచభరంబులు పట్టికొన్న నన్నన్న! నీచెలియల నని విడి
పించుకొని కన్నీరు దొరుగు మొగంబులఁ బయ్యెద లొత్తు

---

1 వారంబులును.

కొనియేడ్చుసుదతుల నదలించునిర్దయ దైతేయులును, సవరని పాపలం దడవితడవి తమయేలికకుం గానికగా నీవలయునని కొనిపోవచ్చినం బైపడి విడువంజాలక పెనంగుతల్లులం బ్రల్లదంబునం ద్రెళ్లంద్రోచి తిట్టుచు నైకపుంబైదలిమూఁక లగపడెనని చెలంగు ఘాతుకదైతేయులును, వెండియుం గడుసరి దానవులు మిసిమిగల పసిఁడి కాసచేసి పడఁద్రోసి గాసిం బఱచినప్రాసాదంబులునుం జతురు లగు దితిసుతులు దమతమనికేతనంబులకుం గొనిపోవుటకై విఱుగకుండం బెఱికించి సురకుమారకులతలల కెత్తి(ంచి)న ఘటితమణికోటికోటీమండితకవాటసంఘాతంబులును, వాహనంబులు గంధేభంబులు లేనిదివిజవైరులు మగిడి పోవునప్పటికి మనలకమనోవేగంబుల నెక్కించుకొని చన వలసి(పోలసి)నం బోపనీక దామెనలం గట్టినదివ్యవిమానంబులును, విఱిగినరత్నస్తంభంబులును, విటతాటనంబు లగు హేమకుంభంబులును, బగుల నడిచినపట్టెలుం, బైపడం దిగిచినపట్టెలు, నోడుపఱచినచిందంబులు, నొరగం ద్రోచినదారబంధంబులును, దప్పిపడినసూపురంబులుం, దల్లకెడవైన గోపురంబులును, నిలువునం గూలినమేడలు, నెఱిదప్పినవాడలుం, బాఱవైచిన దివ్యాస్త్రంబులునుం, బలుచోట్లం బడినశస్త్రంబులునుం, జూచి చిఱునవ్వున నరకాసురుండు భాసురం బగుజంభారిమందిరద్వారంబుం బ్రవేశించి వాహనంబు నవతరించి కక్ష్యాంతరంబులు గడచి యంతక మున్న యంతఃపురకాంతలు దొలంగుట యెఱింగి యచ్చట సభామండపంబున నున్న యున్నతరత్నసింహాసనంబున నాసీనుండై. 53

నరకాసురుఁ డూర్వశిని రావించి సంభాషించుట.

ఉ. ఊర్వశిఁ దోడి తెమ్మనుచు నొక్కనిఁబంపఁ బదాంద్రువాఱిసౌ
పర్వణసౌధవీథులయుపాంతములం దిరుగంగ నంతకుం
బూర్వసురేశ్వరుండు సురపుంగవుగద్దియమీఁద నుండి గం
ధర్వులపాటవించుఁబ్రమదంబునఁబొందుచునున్నయత్తఱిన్.

క. తడవం బోయినదైత్యులు
పొడగని యూర్వశి! తొలంగిపో నేల నినుం
దోడితె మ్మనె మారా; జదె
బడిబడి వచ్చెదరు వేగ పనివిను మనినన్. 55

వ. అజ్జోటి డిట్టగావునం దలంకక వచ్చునప్పుడు మునుముట్టిన
భయకారణంబున. 56

సీ. తొడవు లూడ్చిననైనఁ దొయ్యలి[1]రూపుతోఁ
జిన్నపోయినపట్లు సెన్నుమీ[2]ఱ
విరులు వుచ్చిననైన వెలఁదిపెన్నెఱితావిఁ
బాయనిజవ్వాది బయలుమెఱ[3]య
బూఁత రాల్చిననైనఁ బొలఁతుకమైచాయ
గవునెన[4]లోనున్నక్రమము దెలు[5]ప
మడుఁగు మాసిననైన మగువపిఱుందునో
యగము చూపఱచిత్త మాఁకగొలు[6]ప

తే. మురిపముల నుజ్జగించిన[7]ముగుదనడపుఁ
గలికిచూపుల వీడ్కొన్న కన్నుఁగవయుఁ

1 మేనిలో. 2 ఱు. 3 యు. 4 వుచ్చిన. 5 పు. 6. పు. 7 ముదురు.

జిఱునగవు నోసరించిన చిగురుమోవి
నింత మది భీతి వెలు[1]పలి కెఱుక సేయ. 57

క. దనుజేంద్రుఁ డాతలోదరిఁ
గనుఁగొని చొల్లెంబు నిమురుఁ గ్రమ్మనఁ బైకొం
గనువుపఱుచు గేదఁగిరే
కు నఖంబులఁ జీఱు [2]గులుకుఁ గోర్కులఁ దేలున్. 58

క. అత్తెఱఁ గంతయు నూర్వశి
చిత్తంబున నెఱిఁగి వాఁడు చేతోజాతా
యత్తుండై తనుఁ బిలువం
బుత్తెంచుట తెలిసి లోనఁ బూనినలజ్జన్. 59

ఉ. తోరపుఁజన్నుదోయిపయిఁ దొంగలిఱెప్పలదాఁచి చూపు నీ
హారము లేనిక్రొమ్మెఱుఁగులై నిలువంగొలు వల్లఁ జొచ్చియ
చ్చేరువకంబముం గదిసి చిత్తరువో కరువో యనంగ గం
డారపుబొమ్మవోలె నచటం గదలించుక లేకయుండఁగన్.

ఉ. ఆలలితాంగిఁ జూచి నరకాసురుఁ డిట్లను బాకశాసనుం
డాలములో ననుం గదిసి యంతక పాశి కుబేరయుక్తుఁడై
తోలుపులం బడెన్ సతులుఁ దోడనె డాఁగిరి దైత్యభీతలై
[3]ప్రోలు వొలంగి తేమిటికిఁ బొత్తులదానవు నీపు తొయ్యలీ.

ఉ. నాకపురంబులో మెఱసి నందనకేళిఁ జరించి దివ్యకాం
తాకరతాలవృంతసముదాయసమీరము సోఁక రాజ్యముం
గైకొని నేఁడు దిగ్విజయగౌరవధన్యుఁడ నైననాసభన్
నీకనుదోయివెన్నెలలు నిండక కోర్కులు నాకు నిండునే.

---

1 వీడుటె. 2 నొడలు గులుకుచు నిక్కున్ (మెచ్చున్). 3 పోలఁ దొ.

మ. అవె సుత్రామరథంబు; లల్లవె కుబేరానేకపశ్రేణు; ల
ల్లవె వార్ధీంద్రతురంగమంబు; లవె ప్రేతాధీశవీరావళుల్
దవులం బాఱినఁ బట్టితెచ్చి రనిలో దైతేయు[1]లేసొమ్ము లిం
దువిదా నీకుఁ బ్రియంబు? గైకొనుము నీయుల్లంబు వెల్లంబుగన్.

ఉ. కౌఁగిటి కాస చేసి నొడికారితనంబున నిన్నుఁ దేల్చి రం
రాఁ గొఱగానివాఁడ నయి రామలలో నగుఁబాటు దేనునీ
కేఁ గలుగంగ సంపదల కేల విచారము పద్మగంధి? నీ
లోఁగిటఁ జేర్చ నేయుభయలోకసుఖంబులు నన్నుఁ బొందినన్.

వ. అనుటయు నక్కాంత చింతాక్రాంత యై యొక్కింత దెలిసి
యతనితో నిట్లనియె. 65

చ. చతురవచోవిలాస గుణసాగర! సాగరమేఖలావనీ
పతియగునీకు నింతు లొకభ్రాంతియె? నీ విటు గోరుటెల్ల నా
యతులితభాగ్య; మింత నిజ; మైనఁ గలంగకమున్న వైభవో
న్నతి మెఱయంగ వచ్చి యొకనాఁడయినన్ ననుగారవించితే.

ఉ. నావుడు దానవేశ్వరుఁడు నవ్వుచు నూర్వశితోడ నిట్లనున్
నీవిటు దూఱ నేర్తు వని నేరమి వెట్టితి గాక యేను మా
దేవత లున్న వీటి కరుదెంతు నె మిండఱికంబు చేతకై?
లావున రాక వే ఱొకతలంపున వచ్చినఁ గీడు పుట్టదే? 67

చ. అనుటయుఁ బూర్ణచంద్రముఖి యద్దనుజేంద్రునితోడ నిట్లనున్
మనమున నింతమాత్ర మనుమానము గల్గిన నిందు నిన్ను ర
మ్మనుట పొసంగ; దొక్కదిన మైనను నీవిహరించుచోటికిన్
ననుఁ బిలిపింప వైతి తగునా చన వింతకు నాకుఁ జెల్లదే?

వ. అనుటయు నతండు. 69

---

1 లేసొమ్ములం.

క. పగవాఁ టడ దేవేంద్రుఁడు
మగువా నీ వతనికోలువుమానిసివట నిఁ
దగవు చెడి పిలువఁ బనుచుట
మగతనమే యిట్టిలంజెమాటలు గలవే. 70

వ. అనుటయు నచ్చెలువ విచారించి. 71

ఉ. లంజియ నౌదు నేను విను లావున నీ వమరేంద్రు గెల్చి న
న్నుం జెరవట్టి తెమ్మని వినోదము చేసితిగాక చిత్త మె
ల్లం జెడి యుండ రిత్తయొడలం జవిచేరు నెచిల్కవోయినం
బంజర మేమి సేయు? రసభంగము సంగతిలోన మెత్తురే.72

ఉ. నవ్వులమాటలో నిజమొ నాకములోన ననేకకన్యకల్
మవ్వపుదీఁగెలం దెగడు మానిను లుండఁగ సంత నెన్నఁడో
జవ్వన మమ్ముకొన్న [1]గడసాని ననుం గవయం దలంచితే
పువ్వులు వేడుకై నఁగడివోయిన[2]వాళ్ ముడువం[3]గవచ్చునే.

వ. అనుటయు. 74

క. అంజెదవుగాక ననుఁ జెం
తం జేరఁగనీక యెంత[4]దఱిఁగిన మిరియా
లుం జొన్నల సరి పోవే
లంజెతనములందుఁ గోమిరెలఁ గెలువ వశే. 75

గీ. అనుడు నవ్వామలోచన యతనిఁ జూచి
చిఱుతనగవుల తెప్పల సిగ్గు దేర్చి
నీవు రాజవు! మాటలు నిన్నుఁ గడవ
నాడ నేర్తునె, విన్నప మవధరింపు. 76

---

1 కడసారె. 2 వేస్మ. 3 దలంతురే. 4 దఱిసి.

చ. శతముఖుఁ డోడె నీవతనిసంపద కంతకు రాజవైతి త
చ్చతురవిలాసినీ[1]గణము సంతతసేవ యొనర్చు నీమనో
హితముగ నింక నేననఁగ నెంతటిదానమహీ! మహామునుల్
క్రతువులు సేయుచోటికధికారివిగానికొ యంతయేటికిన్? 77

క. యాజకులు యజ్ఞభాగ
భ్రాజిష్ణునిఁ జేయ నిన్ను భావజ[2]సౌఖ్యా
వ్యాజపదరాజుఁ జేసెదఁ
దేజముసూ వలపు దెలుపుఁ దెఱవల కెందున్. 78

వ. అనుటయు నతండు. 79

చ. అవునిదివో యిలు వాసవుఁడు నంతకుఁడుం వరుణుండుఁ బార్వతీ
ధవసఖుఁడుం బ్రతాపమునఁ దత్పద మేలెదరంచు నిట్టినే
నవిహితయాగభాగములహంకృతిమైఁ గొనకున్న నూర్వశీ
కవకవ నవ్వరే త్రిదశకాంతలు వింతలుసేయు నాపనిన్. 80

వ. అని యొడంబడి యావెలంది వీడ్కొలిపి యమరావతీపురం
బునం దడవి తడవి చక్కనికన్యకాజనంబులం బట్టించి
తెప్పించి యందంద నందనపాదపంబులు వెఱికించి తెప్పించి
యెనిమిదివేల యేనుంగులం గైకొని మాహిష్మతీపురంబు
నకు వచ్చి మఱియును. 81

గీ. త్వష్టకు నుదాహరకుఁ జతుర్దశి యనంగ
నొక్కకూఁతురు గలిగినయిక్కు వెఱఁగి
[3]గంధగజరూపముననునక్కన్యఁ దెచ్చి
కవసి నరకాసురుండు సౌఖ్యములఁ దేలి. 82

---

1 మణులసంగతిసేవయొనర్తు. 2 సుఖనీరాజ. 3 కదిసి గంధర్వుఁ
డనుచు నక్కన్యఁ దెచ్చి (కదిసి కందర్పరూపునం గన్యఁ దెచ్చి.)

క. నాకంబునయందును భూ
లోకంబునయందు ధనములు మణులు దైత్యా
నీకంబు దేర మంచివి
గైకొని యాచంద్రముఖికిఁ గానుక యిచ్చెన్. 33

వ. వెండియు గంధర్వదేవ మానుష కన్యకలం బదాఱువేలు
న్నూఱుగురఁ నప్సరోగణంబు (లేడింటిం) జెఱలువట్టి తెచ్చి
మణిపర్వతంబునం బురంబు చేసి కావలివెట్టికొని యుండె
నట్టియెడ. 34

మ. మురదైత్యుండుదపోవసానమునవైముఖ్యంబముఖ్యంబుగా
[1]వరదత్తాపరనామధేయమున దేవవ్రాతనుం గిట్టి ము
ష్కరుఁడై కుండలముల్ హరించెనదితింగారించిదైతేయు లె
వ్వరుఁబూర్వంబుననింతచేయరనుచుఁ వారింపవారింపఁగన్.

క. ఆకుండలములు నరకునిఁ
జేకొమ్మని యిచ్చి యతనిచేఁ దాఁ బడసెన్
నాకోడుకులకుఁ బదుండ్రకు
నీకావలి యొసఁగు మనుచు నిచ్చలుఁ గొలువన్. 36

మ. అతఁడున్ వారికి నాత్మరక్షయును గన్యారక్షయుం జేయనై
హితులందోడుగఁబెట్టియిచ్చెమహిలోనింపారఁబ్రాగ్జ్యోతిషా
ర్పితుఁడై తచ్చతురంగరక్షకు హయగ్రీవున్ నిశుంభుంబొాన
ర్చుతఱిం బంచజనున్ మురుంబని చెఢీరుండై జగంబేలుచున్.

క. ఆమురుఁడు రాక్షసకుల
స్వామి [2]సుకృతి వానిఁ జంప వచ్చుటకుఁ బరం

1 వరదంతావళ. 2 బలుఁడు.

ధామపతి పుట్టె సుజన
క్షేమంకరుఁ డగుచు దేవకీగర్భమునన్. 88

క. మురనరకాసుర లిరువురు
సుర లరిగెడుత్రోవ లుడిపి సుత్రామభయం
కరులై మునిగణమానస
సరోవరంబులు గలంచి చరియింతు రిలన్. 89

నరకాసురుఁ డధ్వరభాగంబు లిండని మునుల బాధించుట.

మ. ఒకనాఁ డూర్వశిమాటఁబొందు నరకుండూహించినాకాధినా
యకునింటాపసముఖ్యులధ్వరము చేయంబూని రావించుచో
టికి డాఁ బోయి[1]ధరామరావతులు రెంటింగొంటిమీకెల్ల నే
లికనై యుండెదఁయాగభాగములుపాలింపన్ విభుండయ్యెదన్.

శా. పాశిం బాఱఁగఁ దోలి యంతకు దిశాపట్టంబు గావించి పూ
ర్వాశాధీశ్వరు వెన్నడిం జని ధనాధ్యక్షున్ విభాళించి కే
లీశస్త్రాస్త్రవిహారసార మెచటన్ లేకుండ నిర్మించితిన్
మీశాస్త్రంబుల నింక నెవ్వరికగున్ మేలైనయజ్ఞాంశముల్.

క. మ్రొక్కులకుఁ దగుదుఁ బూజల
కెక్కినమంత్రార్థవిధుల కెల్లం దగుదుం
బెక్కుల యేను నెలిగా
స్రుక్కక యాగముల కొకట సొరఁ గలవారే. 92

చ. అనుటయు సంయముల్ బదరికాశ్రమవాసులుగూడివానికి
ట్లనిరి సురాధినాయకుఁడ యాగము లేలెడువాఁడుగాకలా

1 ధరామరేశ్వరులదండింబిల్చి (ధరామరామరుల వెట్టింగొంటి).

వునఁ బడునయ్యా పేర్మి? యలవుం దగవుం దలపోయ కేలకూ
డనిపని సేయఁ[1]జొత్తు? వకటా వికటాచరణంబు పాడియే.

క. మనుజాశను లట బలు లట
మును లట యాగంబు లట నమో విశ్వసృజే
[2]విన మింతకు మున్నెన్నఁడుఁ
గని కని కొత్తైవ్వఁ డింటికంబము సేసెన్. 84

వ. అనుటయు నద్దనుజుండు. 95

క. ఏలిక నాదు మఖాంశ
శ్రీలకు; నోరుఁ దడవ నేల? శిర సుండఁగ మోఁ
కాలను నేసలు వెట్టుట
బేలుఁదనము గాక మీఁకుఁ బెద్దఱికంబే. 96

క. త్రిదివసుఖమ్ము మఖమ్మునఁ
గదియించుఫలంబుఁ దనకుఁ గాననిదయ్యుం
బెదిరికి వర మిచ్చు ననుట
చదురే యతఁ డేఁగె మును దిశాపట్టముగాన్. 97

వ. అనుటయు నమ్మునీంద్రులు విడియనాడం దలంచి యతని
తోడ. 98

శా. పాపాత్ముండవు దానవుండవునినుం బాటించియాగార్హుఁగాఁ
జేపట్టం దగునే మునీంద్రులకు మాచేఁ జెల్లదీకల్ల దు
ర్వ్యాపారంబులు ధర్మకర్మములలో వర్తించునే? నావుడుం
గోపాటోపగజంబు మానససరఃకోలాహలోత్సాహి గాన్.

---

1 జూతు. 2 విన మెన్నఁడు ము న్నిట్టివి, కన మెవ్వఁడు గోర
నిట్టి కర్జము సేయన్.

చ. తనపరివారముం బిలిచి దానవుఁ డాశ్రమసంభృతార్థముల్
గొనుఁడు పరంపరాకమునఁ గుఱ్ఱ మును యజ్ఞపశువ్రజంబులం
దినుఁడు కుమారికావితతిఁ దెండు బలాత్కృతినంచు నమ్మహా
మునులకు నెగ్గు చేసి మదమోహమునం దనవీటి కేఁగినన్.

వ. తదనంతరంబ. 101

సీ. జడలు [1]కంపలు పట్టి జరగనీ కున్నచోఁ
విడిపింప శిష్యుల వెదకువారు
జన్నిదంబులు కాలిసంకెల లై పడ్డఁ
దెగఁ దన్ని మిన్నక తిరుగువారు
ముందటిది కుఱ్ఱాఁడి మొలత్రాడుఁ దవిలిన
తోఁక[2]గోఁచులవెంటఁ దూలువారు
దగ యొత్తి పోలేక దండంబు లటు వైచి
"హా విధీ" యని చేతు లార్చువారుఁ

తే. గడవసంబుల మోఁదినఁ గలఁగువారు
వల్కలంబులు దోఁచిన వంగువారుఁ
జెఱలుపోయినవారలఁ జీరువారు
నై మునీంద్రులు గలఁగి రయ్యాశ్రమమున. 102

చ. నరకునిచేత నిత్తెఱఁగునం బరిభూతికి భాజనంబు లై
హరి కెఱిఁగింత మీ బదరికాశ్రమదుర్భరబాధలంచు న,ప్ప
రమమునీంద్రులందఱు గృపాపరతంత్రునియాదవాన్వయాం
బురుహదివాకరుం గొలువఁబోయిరి వేడుకతోడుపాటుగాన్.

గీ. అరుగునెడ భరద్వాజ కాశ్యప వసిష్ఠ
వామదేవ జాబాలి కణ్వ బృహదశ్వ

---

1 క్రవ్వలు. 2 గోఁచు.

ధూమ్రముఖ్యులు దనుజారి తొల్లి చవులు
గన్న బదరీఫలంబులు గానుకలుగ. 104

క. తెం డనుచు దుష్టదానవ
ఖండితయాగోపకరణఘనభారంబుల్
దెం డనుచు [1]వేగమే చను
దెం డనుచుఁ శిష్యులకును దెలియఁ బలుకుచున్. 105

నిరోష్ఠ్యము.

చ. చని చని కాంచె నంత ఋషిసంహతి సారసకేసరాంతరా
సనసరసాళిసంగఁ దటచందనశాఖిచలత్తరంగఁ గాం
చనసరసీజలార్ద్రియతిసంచితసైకతలింగ గంగ నం
జనగిరిగాఢగంధగజసంగతశృంగరథాంగ నత్తఱిన్. 106

క. ఆనిమ్నగలోనఁ గృత
స్నాను లయి మునీంద్రు లమలినస్వాంతశరీ
రానూనమహిము లగుచును
దానవరిపుఁ గానఁ జనిరి ద్వారావతికిన్. 107

మ. చని వా రందఱు దేవతారచిత పంచత్సౌధరాంతస్థలం,బున
నొప్పారెడువీడుచొచ్చిమనముప్పొంగం[2]గదాశార్ఙ్గినా, వి
నుతింబొందుసభన్ నిషణ్ణులగుచున్ వేవేగఁ బ్రద్యుమ్నుఁ డా
సనపాద్యాదిసపర్యలం దనుపఁగా సంప్రీతచేతస్కులై.

చ అచటికి దానవాంతకుఁడు నంతటిలోఁ జని యానుపూర్వితో
నుచితవిధోపచారముల నూఱటగాఁ గుశలానుయోగవా
క్యచతురతన్ముదం బెసఁగ నందఱ ధన్యులఁ జేసి భక్తిన,ప్ర
చలితుఁడయ్యెవారలునుపాయనముల్ మునుసూపిపిమ్మటన్.

---

1 గూడరాఁ జ. 2 సుదాశార్ఙ్గి.

మునులు నరకునియాగడములు శ్రీకృష్ణునకు విన్నవించుట.

క. నరకుఁడు యాగంబులకుఁ
జోరకుఁడు మీరనుచు ఋత్విజుల నడుచుటయుఁ
సరకులఁ జూఁడాడుటయును
వరకులకన్యకలఁ బట్టి వాఁ డేఁగుటయున్. 110

వ. విన్నపంబుచేసి తమ తెచ్చిన విధ్వస్తోపకరణంబులు విచ్చి చూపి. 111

మ. అది నాయుద్ధమనీయవస్త్ర మది నాయాషాఢ రాంభద్వయం
బది నాస్రుక్స్రువపాత్రవర్గ మది నాయజ్ఞోపవీతవ్రజం
బది నాదారవయంత్రపీఠ మది నాయైణోత్తరీయాజినం
బది నారాంకవకంబళంబని పదార్థాలోకనవ్యగ్రులై. 112

వ. వేఱువేఱ యొఱఁగించి. 113

క. నారాయణ! నీమన్నన
కారణముగ నేము బదరికావనభూమిం
జేరితిమి నరకుఁ డిమ్మెయిఁ
గారించెం దనకుఁ జేటుఁగాలంబునకున్. 114

క. నీతోఁ జెప్పినయంతకు
మాతలఁపులు దుఃఖజలధిమగ్నంబులు గాఁ
కాతల నాతలఁ కేలా
దైతేయాంతకుఁడ వెల్లతగవుఁ దెలియవే. 115

వ. అని మునిలోకంబు శోకంబుం గ్రోధంబును బోధంబు సడలింపం జేయ నిలింపవైరితెఱం గెఱింగించుటయును. 116

మ. అరుణాంభోరుహపత్త్రనేత్రుఁడుసముద్యద్భ్రూకుటీభంగభా
సురఫాలస్థలుఁడుం జలాచలమనశ్శూలాయమానవ్యథా

పరివేషానకభానుమండలుఁడు నై ప్రత్యక్షరౌద్రంబనర్
నరకాలంఘవిజృంభణంబు నెఱపెన్ నారాయణుం డాకృతిన్.

వ. అప్పుడప్పరమపురుషుం గొనియాడం దలంచి యత్తాపసో
త్తములిట్లనిరి. 118

సీ. పన్నగంబులరాజుఁ బగవాఁడుం గూడి నీ
శయనంబుఁ బయనంబు సంతరింప
దుగ్ధవారాశికూఁతును నేలుఁ గూడి నీ
శరణంబుఁ జరణంబు సవదరింపఁ
దామరసగర్భుఁడు దయితుండుఁ గూడి నీ
బడిమాపుఁ గుడిమాపుఁ [1]బరిఢవింపఁ
జందురుచెలికాఁడు సయిదోడు గూడి నీ
యుల్లంబు మొల్లంబు నుపచరింపఁ
తే. గంపమానమనోధ్యానగతులు మాన
కేకతం బున్నమునులకు నేకతంబు
లేక పొడగాన వచ్చునీలీల గాన
నన్యులేనాఁటి ధన్యులే యంబుజాక్ష. 119

గీ. అనుచుఁ గొనియాడి వందన మాచరించి
మునులు సంతోషవార్ధిని మునిఁగి యాడఁ
గొలువునం దున్న యాదవకోటి యెల్ల
మొగుపుఁగేలు ఫాలంబున మోచియుండె. 120

గీ. ఇట్లు మ్రొక్కినమునియాదవేంద్రసమితి
సంతసము నొంద నరకునిఁ జంపువాఁడ

---

1 బరికరింప.

నందఱును జూడ నని పంత మాడుహరికి
మఱియు మ్రొక్కుచు సంయము ల్మగిడి చనిరి. 121

క. తదనంతరంబ రాముఁడు
మొదలగుయాదవుల కెల్ల మోదము నెఱఁగన్
మది మొలవఁ జక్రధరుపై
వదలక వినువీధిఁ బుష్పవర్షము గురిసెన్. 122

ఉ. తోడన దివ్యగంధములతో సుఖశీతలమారుతంబు ద
ట్టాడనియుత్తలంబుగలయుంతటఁగాఱుమెఱుంగుమూఁకకున్
జోడగుకాంతి పర్వమఱి సుట్టులఁబాయుతొలంగుమంచు బె
ట్టాడెడుమాట లుప్పతిలె నంతటిలో గగనాంతరంబునన్.

ఇంద్రుఁడు నరకునిదుండగములు నివేదింపఁ గృష్ణునికడకుఁ బోవుట.

క. ఈరీతిఁ దోఁచి సంతట
నైరావణదంతి నెక్కి యమరులతో జం
భారి చను దేర యాదవ
వీరులు నిలుచుండి రధికవిస్మయమతులై. 124

క. వాసవుఁ డేనుఁగు డిగి, సిం
హాసనమునసుండి డిగి జనార్దనుఁ, డన్యో
న్యాసక్తిఁ గౌఁగిలింపఁగ
నాసభవారలకు ముదము నచ్చెరు వయ్యెన్. 125

వ. ఇట్లు పరస్పరపరిరంభణం బాచరించిన యనంతరంబ జంభాం
తకుండు. 126

శా. రాముం గౌఁగిటఁ జేర్చి [1]సాత్యకిని నా ప్రద్యుమ్ను నక్రూరునిం
బ్రేమం బారఁగఁ గౌఁగిలించి వరుసన్ బేర్వార భోజాంధక

1 యాదవుని.

స్తోమం బెల్ల వయోవిశేషగతి రాఁ దోడ్తోఁ బరీరంభలీ
లామాధుర్యమునన్ సుఖాంబునిధిఁ దేలం జేసె నెయ్యంబునన్

మ. హరి చేయించినయర్ఘ్యపాద్యమధుపర్కాద్యోపచారంబులన్
హరిసమ్మోదము మోమునం బొడమఁగా నర్హాసనాసీనుఁ ద్రా
కరమద్దేవుకపోలఫాల[1]చిబుకగ్రైవేయసంక్రీడకుం, దిరుగం
జేయుచు నొయ్యనొయ్యఁ జెవికిం దియ్యంబుగాఁ బల్కుచున్ -

క. సరసీరుహసంభవుచే
నరకుం డేవరము వడసి నమ్మినవాఁడో
పురములు గైకొని [2]కొఱకుల
తెరువులఁ బట్టించె నన్ను దిక్పాలకులన్. 129

వ. అంతనుండి. 130

చ. చొరనిబిలంబులున్ వెడలఁజూడనిక్రంతలుఁ గాలు రాపడం
దిరుగనిత్రోవలున్ విడియఁ దీర్పనిగొందులు నాలు బిడ్డ నే
కరయనిరేలుఁ జీమ చిటుకన్నను విప్పనిమూఁకలుం బయిం
జిరుఁగనిచీరలుం గలవె చేరినయీసురకోటి కచ్యుతా. 131

వ. నాతెఱంగు వినుము. 132

శా. లోకాలోకనగంబు[3]డింపలకుఁ గల్లోలాహతాంభోధివే
లాకుంజంబులకుం జనం జనఁగ నాలా[4]వెంత చింతాభరం
బాకంపంబు మనంబునం బెనుపఁగా నైరావతో చ్చైశ్శ్రవ
స్స్వీకారంబున దిక్కులం దిరుగ వచ్చెన్ దేవకీనందనా.

వ. అది యట్లుండనిమ్ము. 134

---

1 ఫలక. 2 కొండల. 3 డాపలకు (చెంపలకు); డింపులకు; చెంపలకు.
4 వేది.

క. ఇటమీఁద నాకు నరకుఁడు
కుటిలమతిం గీడు చేయఁ గోరెడు నతనిం
జటులతరచక్రధారా
త్రుటితశిరఃకమలుఁ జేయు తోయజనాభా. 135

క. ఈవైనతేయు నెక్కినఁ
గావింపఁగ రానిపనులుఁ గలవే నీకుఁ
గోవింద! తిరుగు నీతఁడు
దేవతలకుఁ దిరుగ రాని తెరువున నైనన్. 136

చ. అనుడు జనార్దనుండు నరకాసురుఁ జంపుట కింతయేల నీ
కనిమిషనాథ! మున్ బదరికాశ్రమతాపసపంక్తిముందటం
గినిసి ప్రతిజ్ఞ చేసి రణకేళికి నప్పుడ పోవువాఁడ నై
పనిపడి నేఁ దలంచితి సుపర్ణుని నాతఁడు వచ్చె నింతలోన్.

—— శ్రీకృష్ణుఁడు సత్యభామతో నరకాసురుని వధింపఁ బోవుట. ——

ఉ. నావుడు నింద్రుఁ డుబ్బ యదునాయకుఁ డప్పుడ సత్యభామతో
నావిహగేంద్రు నెక్కి వివిధాయుధుఁడై వియదంతరంబుపై
త్రోవఁ జనంగ నాతఁడునుఁ దోడన యభ్రగజంబు నెక్కి సం
భావనఁ గొంతదవ్వరిగి పాసి చనం దనవీటిచోటికిన్. 138

గీ. హరియు మాహిష్మతీపురి కరుగు దెంచి
రక్షగాఁ జుట్టి తిరిగెడు రాక్షసులకుఁ
దొలుత జముబానసమునింటిత్రోవ చూపి
పాంచజన్యంబు చేనంది బలము మెఱసి. 139

గీ. కత్తివాతులతో నూరు గాచి తిరిగి
యాడు [1]మురపాశెములఁ గాంచె నాఱువేల
వానిలోనిపిశాచముల్ వచ్చి వచ్చి
పొదువ నన్నింటిఁ దునుకలప్రోవు చేసె. [చి [2]మీఁ

మ. కని శౌరిఁ మురుఁడంత మార్కొని గదాఘాతంబుల న్నొం
దనవార్యాద్భుతశక్తి వైచుటయుఁ గోదండంబుసారించి య
ద్దనుజారాతి శితక్షురప్రమునఁ దత్కాండంబు ఖండించి శం
ఖనినాదంబునభూనభోంతరభయోత్కంపంబుగావించినన్.

ఉ. అంత నిశుంభుఁ [3]డెద్దుకొనియాశుగముల్ దనమీఁద నేయదై
త్యాంతకుఁ డంతకంతకు గదాహతి నొవ్వఁగ సత్యభామ దు
ర్దాంతమదంబుతో ఘనగదం గడు బెట్టుగ వైచె దైత్యు న
త్యంతరయంబునఁ రుధిరధారలు గ్రక్క రణాంగణంబునన్.

క. ఆలోకించి మురాంతకుఁ
డాలోననె శరపరంపరాంభోనిధిక
ల్లోలములఁ దేల్చి వానిం
గాలుని కందిచ్చె రౌద్రఘనవాయుగతిన్. 143

శా. కేలీవిక్రముఁ డైనచక్రికి హయగ్రీవుండు మార్కొన్న నా
భీలాయోధన మయ్యె నయ్యెడ శరప్రేంఖద్గళోద్వేలకీ
లాలాలోలము చేసి వానితల నేలం గూల వైచెఁ జయ
శ్రీలోలుండుమురారిపంచజనుఁబం చెందత్సహాయుండు గాన్.

వ. ఇట్లు విజృంభించి దనుజాంతకుండు. 145

---

1 మురపాశములఁ. 2 యం,తన చక్రం బటుమీఁద వైచుటయుం.
3 డాదిగొని.

క. ప్రాగ్జ్యోతిషంబు గదిసి స
దృగ్జ్యాటంకృతులు లేక దితిజులమీఁదన్
దృగ్జ్యోత్స్న జెవురింపఁగ
దిగ్జ్యాగగనాంతరంబు దివురఁగ నార్చెన్. 146

క. విని కడఁగి యసుర లెనుఁబది
యెనిమిదివే లొక్కమొగిన యెత్తిన హరియుం
గినిసి విశిఖంబు లేసిన
మొనపడు గగనంబు మొయిలు మూఁగినమాడ్కిన్. 147

వ. ఇట్లు మధుసూదనుం డేయుసాయకంబులు గాలువలు గట్టి
గట్టిమెయిమఱువులు సించియుఁ, గాయంబులు నొంచియు,
మర్మంబులు గీఱియు, మహీతలంబులు దూఱియుఁ, బ్రేవులు
వెఱికియుఁ, బెనుమూఁకల కుఱికియు, సీసకంబులు వగి
లించియు, శిరంబులు నొగిలించియుఁ, గైదువులు గఱ
చియుం, గరవాలంబులు సఱచియు, నెత్తురులు సిమ్మియు,
నెనళ్లు గ్రుమ్మియుఁ, జరణంబులు దొలిచియుఁ, జర్మంబు
లొలిచియు, బాహుదండంబులు గత్తరించియు, బయళ్లకు
నొత్తరించియుఁ, బలుగండలు సెండియు, బరులురాసి
మఁడియు, గుండెలు ద్రుంచియుఁ, గుత్తుకలు ద్రెంచియు,
నురంబులు గాఁడియు, నరంబులు దోఁడియు, నుదరంబులు
వ్రచ్చియు, నూరువులు గుదిగ్రుచ్చియు, మకుటంబులు విఱి
చియు, మదంబులు చెఱిచియు, జంఘలు సెల(లి)సియు, జఘ
నంబుల బల(లి)సియుఁ, బాణులం బెనంగియుఁ, బ్రాణంబుల
మ్రింగియుఁ, జట్టలు వాపియుఁ, జమత్కారంబులు మాపి

యుఁ, బైపయిం దోఁచిన నేచినదనుజబలంబు చలంబుకొని
పోరిపోరిలోఁ దునుకలయ్యును దుమురయ్యును నింతింత
లయ్యును నిసుమంత లయ్యునుఁ జిఱుసుగ్గయ్యునుఁజిదురుప
లయ్యును మంచయ్యును నడిమంచయ్యును రూపుచెడి
తిరుగుడువడి వాహినులు చిక్కువడి చింపఱవందలై మతి
చెడి మల్లామడిమై యేపుదెగి[1]య (యె?)పుర సపురై
యనుపుదప్పి యదవద నై యంతంత పిచ్చి యరవరలై
హాఱలేక పలపలనై వెఱఁగుపడి వెలవెల్లనై చిదుముడిపడి
చెల్లాచెదరై పాడవడంగి ప్రోవునవొక్కండై పోవిడిచినఁ
బోయినపోకై పోయినంగని దనుజనాయకుండు తనమొన
కభయదాయకుండై నిజకథ నిహితబహువిధసాయకుం డై
చాలుఁ జాలుఁ బోకుపోకు నిలునిలు మని యదలించి కోదం
డంబు ధరియించి గొనయంబుసారించి సారథికి రథవేగం
బుపదేశించు సమయంబున. 148

క. కమ్ములఁ బవిలెడు నేనిక
కొమ్ములు నెమ్ములును సుభటకోటులయమ్ముల్
నెమ్మనమునూఁకు సెఱుపఁగ
నుమ్మలికపుఁగింకఁ గొంక కురవడి నేసెన్. 149

మ. దనుజుం డేసినసాయకంబులు గరుత్మంతుండు పక్షావళీ
ఘనకక్షాంతరవీథులన్[2]నిలిచి పీఁకన్ మేను వొంగంగ హ
మ్మని జాడించినలాగు వేగమునుగా నాయంపచా లేసె నా
తనిపై సారథిపై హయంబులపయిం [3]దట్టాడఁ బెట్టాడుచున్.

---

1 యెప్పరుసపట్టయి. 2 విఱిచి. 3 దట్టాడు చిట్టాడుచున్.

సీ. క్రేఁగంటిచూపున [1]గిఱిగొన్నసన్నగే
దంగిఱేకుల కన్నదమ్ము లగుచు
జడగొప్పులోను [2]నచ్చుపుసజ్జకము లైన
విరవాదులకు వింతవిందు లగుచు
బిగువుఁజన్నులమీఁదఁ బెనుపడం బైనచెం
గలువక్రొవ్విరుల సంగడము లగుచు
[3]గేలికి హరి వైవఁ గేలఁ దాలిచిన సం
పఁగిబంతికొనల జోపాప లగుచు
తే. [4]వేగ నరకాసురుం డేయు వేగిరంపు
బాణములఁ బ్రాణములు సత్యభామ మేనఁ
గుసుమశృంగారముల కెల్లఁ గ్రొత్తసేయ
నెనిమిది దెఱంగు లై సొబ గినుమడించె. 151

క. పగలిటిభానుఁడు వోలెను
ధగధగ యనుమొగము దివుర దనుజుం డేసెన్
జగదేకనాథుమీఁదను
దెగ నిండఁగఁ దిగిచి యొక్కదివ్యశరంబున్. 152

క. అరచందురుడెందములోఁ
జొరఁబాఱె వణంకుతోఁకచుక్కయపోలెన్
నరకుం డేసినబాణము
హరినిటలతటంబు నాటి యల్లలనాడెన్. 153

సత్యభామ నరకాసురునితోఁ బోరాడుట.

ఉ. కాఁడినయమ్ముచే సొలసి కంసవిరోధి శిరోధి వ్రేలఁ జే
యాడకమూర్ఛవోయె భుజగాంతకుఱెక్కలకొక్కలాగునం

---

1 గెఱి. 2 న్నచంపకసజ్జక. 3 గెలిచిన. 4 వెఱచి.

దోడుగఁ దాలవృంతములఁ దూఁకొని చల్లనిగాలిచల్లెఁ దో
డ్తోడనె సత్యభామ విభుఁడుం గనుఱెప్పలు విచ్చెఁ జెచ్చెరన్

ఆ. అట్లు సేద దేఱి యరవిందనయనుండు
సత్యభామఁ జూచి చంద్రవదన!
శార్ఙ్గ మీఁద నీవు సమరంబె కోరు[1]దు
వవసరంబు వచ్చె ననుచు నిచ్చె. 15.

ఉ. ఇచ్చినఁ బొంగియచ్చెలువ యింపును దెంపును లోనమానముల్
మచ్చరముం బెనంగ మురమర్దనుపై నరకాసురేంద్రుపై
నచ్చపుఁజాయలం గువలయచ్ఛదగుచ్ఛవిపచ్ఛటావళిన్
మెచ్చనివానిఁ గేల్కొలిపె మేలపుఁజూపుల వాఁడితూపులన్

మ. గనయంబున్ గొనయంబు నెన్నడుముతోఁ గర్ణావతంసంబు
తోఁ, జనుదోయిం గనుదోయి సాయకముతో సంధానహస్తం
బుతోఁ, జెనకం జేయుచు నేయుచుండె సతి లక్ష్మీభూతస్థై
యత, ర్జనగర్జారవజర్జరాంగరుధిరాసారంబు దోరంబుగన్.

క. అరవిందనయన శరముల
సరవిం దనయనువు చూపఁ జాపము గుడుసై
పరివేషము గలచంద్రుని
సరివేషము దాల్చె మొగము జగము నుతింపన్. 158

చ. కమలముఖీకటాక్షకటకాముఖపాణినఖోపకారివి
భ్రమమణిపుంఖరింఖదభిరామరుచుల్ గరమొప్పెఁ జెక్కులం
జెమటలఁ బత్త్రభంగములు చిందఱవందఱ లైనఁ దోన సం
భ్రమమున వీరలక్ష్మి సమరక్రమరక్షకు వ్రాసెనో యనన్.

---
1 చో.

శా. సత్రాజిత్తనయాకరాంతరధనుర్జ్యారావ మైరావతీ
సూత్రానర్గళనిర్గతస్తనిత మై సుత్రామచాపప్రభా
పాత్రభ్రూలతికావిలాసముల కొప్పం గప్పు శార్ఙ్గాంబుము
క్షత్రిక్రూరమహాశనుల్ దనుజరాడ్గాత్రంబు గోత్రంబుగన్.

సీ. తంత్రీవినోదంబు తడవు సైఁపనివ్రేళ్ల
గోనయంబు తెగలపైఁ గోరు కొనుట
యద్దంబుపిడి ముట్ట నలయుపాణితలంబు
లస్తకం బిఱియించు లావుకలిమి
చెలికత్తె నొత్తిలి చీర లేనియెలుంగు
సింహనాదంబుచేఁ జెదర కునికి
ప్రమదనర్తనకేలిఁ బరిఢవింపనిపదం
బైదుశాణంబుల నలఁతఁ బడమి

తే. సోయగపుఁజిత్రరూపంబుఁ జూచుచోట
వేసరువిలోచనంబులు వికృతదైత్య
లక్ష్యమీక్షించుటయు మొక్కలం[1]పుగెలుపు
గైకొనియె సత్యభామ సంగ్రామసీమ. 161

మ. అరిఁజూచున్ హరిఁజూచుఁజూచుకములందందందమందారకే
సరమాలామకరంద[2]బిందుసలిలస్యందంబు లందంబులై, తో
రుగంబయ్యెదకొంగొకింతదొలఁగం దోడ్తో శరాసారమున్
దరహాసామృతపూరముం గురియుచుం దన్వంగి కేళీగతిన్.

ఉ. ఊఁచినకత్తి వంపనిపయోరుహలోచన మింట మంటలం
బూఁచినబాణజాలమునఁ బూర్వసుపర్వపురాణగర్వమున్

1 పుఁదెంపు (బు దెలుపఁ). 2 ఘర్మ.

వేఁచినచందముల్ విపులవీరరసంబున నాత్మచిత్తముం
దోఁచినచందముం దెలియఁ దోఁచినసచ్చర లిచ్చ మెచ్చరే.

ఉ. అక్కమలాయతాక్షి నరకాసురుపై సరి నేసె బాణముల్
వెక్కు దెఱంగులయ్యసురభీకరుఁడై నడుమాఱుతూపులన్
గ్రక్కునఁ బార్వఁ దేమెఁడువిశిఖంబులనొంచిన సత్యభామ కెం
పెక్కినమోము లేనగవుటీరికలం దళుకొత్త నత్తఱిన్. 164

గీ. [1]గోడుగుకామయు విల్లునుఁ బడగతోన
తుమురు సేసి రథ్యంబులఁ దునిమి వైచె
నతఁడ యతఁ డొండుకోదండ మందికొన్న
నఱకె వేఱె విల్లెత్తిన విఱుగ నేసె. 165

క. గద విసరి వైచె నరకుఁడు
వదలక సతి దునిమె శక్తి వైచెను దితిజుం
డది ముదిత దుమురు సేసెను
దుదిఁ బరిఘము వైచె నతఁడు దోయ్యలి విఱిచెన్. 166

మ. సతి దైతేయపతిన్ని శాతవిశిఖాసారంబుల న్నొంప దే
వతలున్ సంయములున్ను తించిరిమఱిన్ స్వామాక్షితత్పూతును
ద్ధతి నేసెం [2]దల నేలఁగూలనొకటన్ దైత్యాంతకుండిచ్చెలా
లితకంఠాభరణంబుతో నతివకున్ లీలాపరిరంభమున్. 167

ఉ. ఏఁచు నుపేంద్రునిం బదక మిమ్మని రుక్మిణియున్ను, దేవుఁడుం
బూఁచినపూఁపుదప్పటకుఁబోకులఁబోవుచునుండునమ్మెయిన్
డాఁచినసొమ్ము చేరె నిచటన్ మదిఁ గోరనిసత్యభామకున్
నోఁచినవారిసొమ్ము లవి నోమనివారికి వచ్చునే ధరన్. 168

1 గొడుగు. 2 దెగనిండ గోల.

వ. ఇవ్విధంబున సత్యభామ చేసినసంగరంబునకు సంతోషించి.

గీ. చెలువచెక్కుల నెలకొన్న చెమట దుడిచి,
తరుణినుదటఁ బైకొన్నకుంతలము లొత్తి,
రమణికుచమధ్యమునకు హారములు ద్రోచి,
పాలఁతిపయ్యెదకొంగు పైఁ బొందుపఱిచి. 170

మ. హరి యక్కామిని చేతివిల్లుగొని యేయం జొచ్చినన్ ధీరుఁడై
నరకుం డొండుశరాసనంబు గొని యన్యస్యందనం బెక్కి వే
తొరిగించెన్ శరముల్ మురారిపయినైదున్ రెండురెండైదులు
న్సరినైదేఁడులు సత్యభామయెడలన్ సౌపర్ణగాత్రంబునన్.

క. క్రమ్మఱ నేడుశరంబుల
నమ్మురరిపు నేసె విభుఁడు నద్దనుజనిచా
పమ్ముఁ దుమురు సేసెను ర
థ్యమ్ముల సారథిని నంపధారలఁ బొదివెన్. 172

గీ. తనరథంబుననుండి యద్దైత్యవిభుఁడు
దాఁటి దనుజాంతకుని యురస్థ్సలము వ్రేసి
తిరిగి [1]గరుడుని నడిచి యేతెంచి తోన
పరిఘముచవైచె నది శౌరి పగుల నేసె. 173

శా. తాలన్ వైచెసురారియొండొరులమీఁఅంబాఱియయ్యుద్దఱు
న్మైలానోకహముద్గరంబులను బాశప్రాసఖడ్గంబులన్
శూలవ్రాతగదాకదంబపరశుస్తోమంబులన్ భిండివా
లాలీపట్టిసమాలికాపరిఘసాహస్రంబులం బోరుచున్. 174

---

1 గరుడని.

శ్రీకృష్ణుఁడు చక్రము ప్రయోగించి నరకుని సంహరించుట.

ఉ. అంతట దానవాంతకుఁ డహంకరణంబునఁ జేర్చి వేడ్కతో
వింత యొకింత సూపి పృథివీతనయుం దనయుగ్రచక్రవి
క్రాంతికి విందుచేసె సదరంబుగ డెందము దాఁకి వ్రక్కలో
క్కంతగ నేలఁ గూలెదనుజాకృతిత్రాసునఁ దూఁపభూతముల్.

వ. ఇట్లు. 176

చ. అతిశితచక్రధార నరకాసురు వ్రక్కలు చేసి డాసి దై
వతపతి కింక రక్కసులవాఁడిమిపోఁడిమిమాల్చి గెల్చి యూ
ర్జిత విహగేంద్ర పక్ష పరిశీతల మారుత చారుతా నివా
రిత సమరాంత సంతత పరిశ్రముఁడై హరియున్న యత్తఱిన్.

సీ. మాఁగువాఱినచంద్రమండలంబునుఁబోలె
వదనారవిందంబు వన్నె దఱుఁగ
మకరందమున నిండుమధుకరంబులుఁ బోలె
నేత్రోత్పలంబులు నీటఁదేల
నెఱి దప్పి వ్రాలిన నీలిమేఘమువోలెఁ
గచభారబర్హ మగ్గలము వీడఁ
దొడఁగి చాలఁ జలించు తొండంపుఁగవవోలె
నూరురంభాస్తంభయుగము వడఁకఁ

తే. గడఁక లేనితనూవల్లి ఘర్మజలము
దళముగాఁ జిందఁ జెందనితాల్మి తోడ
వగపుచిత్తరువో కళవళముకరువో
యనఁగ నొకకాంత గానంగనయ్యె నంత. 178

వ. ఇవ్విధంబున నవ్వామలోచన వసుదేవనందనుముందటనిలిచి.

క. అమరారిచెవులముందఱ
గొమరారి వెలుంగునమృతకుండలముల న
త్తిమిరారిద్వయ మన నె
త్తి మురారికిఁ జూపి యపుడు దెలియఁగఁ బలికెన్. 180

ఉ. ఏను వసుంధరన్ యదుకులేశ దయాకర సూకరాకృతిం
బూనిననాఁడు నీవు ననుఁ బొందినఁ బుట్టినవాఁడు వీఁడు నీ
చే నపరాద్ధుఁ డైన మఱి చెప్పెడి దెవ్వరి కింకఁ గింక లో
నూనఁగ నీక కుండలము లొప్పఁగ నొప్పన గొమ్మ కమ్మఱన్.

గీ. అకట యిచ్చినవాఁడు దయ్యంబ కొన్న
వాఁడు దయ్యంబ దీనికి వగవ నేల?
కాలపా[1]కంబు దప్పింపఁ గమలనాభ!
నాదుదుఃఖప్రలాపంబునకుఁ దరంబె. 182

క. తనయుని[2]కి పదిలముగ నా
తనయునికిం గలుగ దితనితనయునికై నన్
వనజోదర యాదరమునఁ
గనుఁగొని ప్రాగ్జ్యోతిషంబు గరుణింపఁ దగున్. 183

మ. దివిజుల్ దల్లడిలం దదీయజనయిత్రీకుండలద్వంద్వముం
జెవులం బెట్టికొనంగ రా వగుటసూ చెంగాని యాతప్పు నీ
చెవులం బెట్టి కొనంగ రానిపురి గాసిం బెట్టి కట్టిండివా
సవుఁడెట్టుం దనుఁజంపఁజాలుటితెఁ డిచ్చెంజూడఁడింద్రానుజా.

గీ. శత్రులకుఁ బుత్త్రులకు నొక్క సంద మగుట
పెద్దలకు మంచిగుణ మని పేరుకొనఁగ

---

1 శంబు దప్పదు...నకుఁ దలంచి. 2 కిం బదిలము.

సకలదానవసంఘుంబుఁ జంపినట్లు
కొడుకుఁ జంపితి మునికోటికోర్కి దీర్ప. 185

క. అట్టేల జగము లన్నియుఁ
బుట్టింపం బెంపఁ ద్రుంపఁ బురుషులు మువు రై
పుట్టిన వేలుపవట నా
పట్టియెడం దగునె నడిమిపని మానుటకున్. 186

గీ. కన్న మోహంబు విడువదుగాన యేను
వగపుమై నెంత దూరిన వనజనాభ
సెలవు లే దింక గతజలసేతుబంధ
నంబు చేసిన నాదట నవ్వుఁబాటు. 187

[1]వ. అనిన విశ్వంభరుండు దేవీ నరకాసురునకు వగవం బనిలేదు వాఁడు సురమునివర్గంబునకు నెగ్గు చేసెం గావున వధియింప వలసె దుష్టశిక్షణంబును శిష్టరక్షణంబునుం జేయ నవతరించిన నాకుం బుత్త్రమిత్త్రాదు లని చూచుట ధర్మంబు గాదీయర్థంబు నీయెఱింగినదియ యదియునుం గాక కాలంబు గడవ నెవ్వారికి నశక్యం బని యూఱడిలం బలికి నరకాసుర తనయుం డగుభగదత్తునకుం బ్రాగ్జ్యోతిషం బొసంగి వసుంధరాకాంత వీడ్కొని నిజపురంబున కభిముఖుం డై చనుదెంచు నప్పుడు వైనతేయుండు నభోమండలంబున మురళీభంజళికాసుడాలవల్గితంబు లనుగతివిశేషంబుల రా నమందానందంబున రైవతకసమీపంబునకు వచ్చుటయు హరిరాక యెఱింగి బలభద్రసాత్యకిప్రముఖసోదరులు ప్రద్యుమ్నసాం

1 ఈవచనము శ్రీ వీరేశలింగముపంతులుగారి ముద్రణమున నున్నది. మాచూచినవ్రాతప్రతులలో పయి గీతపద్యమువఱకే కలదు.

బానిరుద్ధాదిపుత్త్రపౌత్త్రవర్గంబును యదువృష్ణిభోజాంధకానీకంబునుం జతురంగబలసమేతంబుగా నెదుర్కొనుటయుం బరస్పరవాహనావతరణంబులు చేయునెడం గృష్ణుండు బలభద్రునకు నమస్కరించి గాఢాలింగనమ్ముఁ జేసి తనకు మ్రొక్కిన సాత్యకి ప్రద్యుమ్న సాం బానిరుద్ధాదుల దీవించి యదు వృష్ణి భో జాంధక వర్గంబులం దగుతెఱంగుల నాదరించి బలభద్రాదులు నిజవాహనంబు లెక్కం దానును గరుడాధిరోహణంబు చేసి వందిమాగధసందోహ స్తుతిరవంబులును వేణువీణాగానంబులును భేరీమృదంగాదినిస్వనంబులును రోదోంతరాళంబు నిండ నిండువేడుకతోఁ బురప్రవేశంబు చేయునెడం జంద్రశాలికల బాలికలు సేసలు చల్లం జామరానిలంబులు మార్గశ్రాంతి నపనయింప రాజమార్గంబు దఱిసి నిజమందిరతోరణంబున సుపర్ణావతరణంబు చేసి సకలజనంబుల నిజవాసంబులకు ననిచి సత్యాసహితంబుగా నంతఃపురంబునకుం జని సముచితవ్యాపారంబుల సుఖంబుండె ననుటయు విని యభిమన్యుపౌత్త్రుండు సంతోషపులకితగాత్రుం డై మునీంద్రా తరువాతివృత్తాంతం బెఱింగింపు మనుటయు. 188

[1]శా. పారావారనగాధిరాజతనయాపాంగేక్షణోదంచిత
శ్రీరాజత్పులకావళీ వరతనుప్రీతిప్రకాశాంతరా
కారుణ్యామృతవర్షిభాషణవిధా కల్యాణరత్నాకరా
దూరీభూతతరాంతరాయనివహా దుష్టాత్మశిక్షాపరా. 189

---

1 ఈపద్యము షష్ఠాశ్వాసాంతమందునున్నది.

[1]క. చక్రపరశ్వథయుతదో
ర్విక్రమజితదానవేంద్ర వివిధవినోదా
పక్రాంతహృదయ భావా
శక్రప్రముఖామరౌఘ సతతనిషేవ్యా. 190

మాలిని.—

జలధిగిరినివాసా చంచదుద్యద్వికాసా
విలసితదరహాసా వ్యాప్తసచ్చిద్విలాసా
ప్రళయబహుళరూపా పండితా[illegible]ప్ర[illegible]సా
దళితవివిధపాపా దైత్యసంహారికోపా. 191

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతంబైన శ్రీమహాభారతకథానంతరంబున శ్రీమత్సకలభాషాభూషణసాహిత్యరసపోషణసంవిధానచక్రవర్తి సంపూర్ణకీర్తి నవీనగుణసనాథ నాచనసోమనాథ ప్రణీతంబైన యుత్తరహరివంశంబునందుఁ బ్రథమాశ్వాసము.

---


1. ఈరెండుపద్యములు పంచమాశ్వాసాంతమునందున్నవి.

వ్రాతప్రతులలోఁ ప్రథమాశ్వాసము సంపూర్ణముగానుండుటచే శ్రీ కం. వీ. గారో మఱెవరో వచనమును గ్రొత్తగ రచియించిరి, ౨, ౩. ఆశ్వాసములనుండి యాయాశ్వాసాంతపద్యములఁ గయికొని సంపూర్ణ పఱచియుందురు.

శ్రీరస్తు.

ఉత్తరహరివంశము

ద్వితీయాశ్వాసము.



శ్రీపార్వతీకుచాగ్ర
గోపితముక్తేందుకాంతిగోచిర్చిచితా
సూనామ్నశైలహారిణ
[1] ప్రాపితమణిసంచితనాథ హరివంశకథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

మ. శరతల్పంబున నున్న శాంతనవునాపజ్ఞం బుణ్యుగ్రహ సముధి
స్థిరుతో నమ్మును పిమ్మట హరిం బ్రశంసింపఁగా రాఁ దేవుని
శ్వాసులు ద్వారకకేఁగుచు యతిఁ గదు సంబంధులం జూడనాఁ
డసుర ద్వేషుని నందునందను సాత్యకి బన్నుగ జేయుగన్.

క. ఆపట్టణమున నుండిరి
వ్యాపారతఁ గుఱ్ఱ వృష్టి యదు భోజ సమూ
జాపాదితోత్సవుఁడై
యా వసుదేవుఁడు నాతని యోమునుజ్ఞ గుడిసె. 4

---

1 వ్యాపారణగుంచి. 2 జ్ఞాత. 3 లే.

శ్రీకృష్ణునియొద్ద కొకబ్రాహ్మణుఁడు వచ్చి
తనకుమారుని రక్షింప వేఁడుట.

క. ఒకనాఁ డొకశాస్త్రములో
నొకక్రతు వొకనాఁటిదీక్ష నొనరిసఁ గని ధా
ర్మికుఁ డాహరి యది గైకొని
యొకచో నుండంగ విప్రుఁ డొకఁ డేతెంచెన్. 5

చ. అకట కుమారులార కడుపార మిముం గని పాఱఁడై చుత
ల్లికి నటు సూచుతండ్రికి బలే తొలుబొమున లేఁపునోములూ
రక ననుఁగన్నుఁ బ్రామి విధివత్ను పుబొమ్మల నాఁచికొన్న నా
మొకమున వ్రేలుచున్న యవిముప్పిరమూగ్గులుసంచువార్యుఁ [6.

క. వెడ వీడెడుదోవతియును
బెడతలచేతులు వడంకు పెదవులు తూఁగా
డెడువెండ్రుకలునుఁ బైపై
వెడలెడు కన్నీటఁ గలుగు వేషముతోడన్. 7

క. ముందట నిలిచి ముకుళితక
మందరధర భక్తలోకమందార దయా
కందళితహృదయ సురముని
వందితపాదారవింద వసుదేవసుతా. 8

గీ. దేవదేవ రక్షింపవె దివ్యమూర్తి
యనుచుఁ బలుకునవిప్రునియార్తభంగి
చూచు[1]మురవైరి శోకంబుఁ జూడలేక
వెడలె నాకునుఁ గన్నీరు వేగు నేల. 9

1 నప్పుడు మురవైరి చూడ్కి— కేల.

వ. అట్టియెడ నేనవ్వృద్ధమహీదేవున కిట్లంటిని. 10

క. ఏలయ్య భూసురోత్తమ!
దూలెదు నీయట్టివారు దుఃఖాంబుధిలోఁ
వేలుదురే మముబోంట్లకుఁ
దాలిమి లేకున్నఁ దెలుపఁ దగునా యన్యున్. 11

క. మేలుం గీడును సమ్ముం
గాలముతో రెంటిచేఁ గలఁగరు ధీరుల్
తేలుచు మునుఁగుచు నితరులు
జాలిం బడుదురు వివేకసంగతి లేమిన్. 12

వ. అనుటయు నవ్వాసుదేవునకు భూసురోత్తముం డిట్లనియె.

వక్షంబుతో ఘట్టించియుఁ గరంబులు కరంబులతో సప్పు
ళించియుఁ బిక్కలు పిక్కలతో నుప్పళించియుఁ జరణంబులు
చరణంబులతోఁ దాఁచియు సడుము లాగించి పైచియు లులా
యంబులు మలయుమాడ్కిఁ బులులు పెలుసడ్డ పోలికఁ గరులు
పోరాడుకయివడి సింగంబులు పసంగు భంగి నుసాత[3]యితో
నళువాయి నిరుపురుం జదిసియుం గుదిసియు నచ్చలంబున
జముపు చల్లినమంటలకయివడి బ్రత్తిత్రొళ్ళుసమసమసుపుసని
మ్మపండు సలంచినపగిదిఁ బొదపసంబు మర్దించుచుండం
బునఁ [4]జోళంబు విఱుచు తెఱంగున మనసునం బలిమి లేక

---

1 జొచ్చిడొక్కరముహత్తి, చడికిమైబిడఁ(బెడఁ)గొని...బొక్కమూఁగి
జృంభ ...వింజపట్టి. 2 భంగిం. 3 లోనమవాయ. 4 బాళయంబుగా.

విను[illegible] జయకాంక్షలం బరాక్రమించునవసరంబున.

ఉ. [illegible] నరారె యరారె యరారె యనంగ నొం
[illegible] జంపుఁబో
[illegible] సాత్యకి [illegible] భుజాపరిఘుండు పౌండ్రభూ
మండలనాథుఁ జంపు ననుమానము లేదను వారుఁ బోరిలోన్.

క. అస్త్రగురుఁడు [illegible]
ధట్టించి [illegible] ముష్టిహతిన్
[illegible]
నెట్టన [illegible] యనఁగన్. 72

బలరాముఁడు నేకలవ్యునితోఁ దలపడి పోరుట.

గీ. అంతలో నేకలవ్యుండు హలధరుండు
[illegible] మతిశయిల్ల
[illegible] నేకలవ్యుఁ
డేసె బలభద్రు [illegible] నిరువదింట. 73

క. ప్ర[illegible]
బలియుండు [illegible] నేసెన్
[illegible]
[illegible] నేసె [illegible] 74

ఉ. అంతట [illegible] నిషాదనా
యకుని [illegible] ప్రకాండ మిం
[illegible] ద
ద్దంతిబలుండు [illegible] ధరం బడ భగ్న మేసినన్.

సీ. [illegible] దండంబు
[illegible] ప్రమాణదశక

ముగ మహోమూర్వికముగ ధరించి నిశాత
ముఖసాయకమున రాముని యురంబు
నెఱ నాట నేసిన నిట్టూర్పు నిగిడించి
యతఁ డేకలవ్యు బాణాసనంబు
దశవిశిఖముల లస్తకము[1]చక్కాడెఁ ద్రుంచి
నవ్వీరుఁ డొకనిశాతాసి వైవ
తే. నడుమ నయిదు బాణంబుల నఱకి సీరి
వాఁడు సూతుపై నొకహేతి వైవ నదియుఁ
బదిశరంబులఁ దునిమె నబ్బలుఁ డతండు
ఘంటలు చెలంగ నొకశక్తిఁ గనలి వైచె. 76
గీ. ఒడలు నొలియించి. యదుపుఁ డొడిసిపట్టి
యమ్మహాశక్తిఁ గ్రమ్మఱ నతని వైచె
నురము గాడఁగ భూపతుల్ తిరిగి చూడ
వేగ నది చేసె నింపుక వెలితిచాన్ప. 77

వ. అట్టియెడఁ దదీయసైన్యంబు గజిబిజించిన. 78

శా. దృష్టారాతినృపప్రతాపకలుషోద్రేకోగ్రమై తాఁకె నం
దష్టాశీతిసహస్రనిష్ఠురనిషాదాధీశసైన్యంబు సం
ఘృష్టాన్యోన్యభుజావిజృంభణరణత్కేయూరధారాస్సృత
స్పష్టాసిచ్ఛురికాకుఠారపరిఘప్రాసక్షురప్రోద్ధతిన్. 79

వ. ఇట్లు దాఁకి బలభద్రుం బొదివి వివిధాయుధంబులం గసలిం
చిన నవ్వీరుండు లయకాలశూలాయుధుండునుం బోలె
హాలవిహారం బమర సమరంబు సలుప బలుపు మిగిలి మగత
నంబునం దలపడి మడిసినముంగలిపీరులం గనుంగొనియునుం

---

1 చక్కిడెఁ.

గడిపోవనికడిమి నిగుడం దెగి నడచి నగుడుం దెసవు లేక
నెగ డడిచినచండసంబునం బొలిచినబలుమూంకలును నాంకో
నిన బెబ్బులికి నబ్బినగిబ్బలవిధంబున బహువిధసంఘంబులం
బడిన బలుమానుసులును నుసులు లేక మాసంబు మనంబు
నను ధనంబుగా ననంబునం గాఱ్ఱిచ్చునం గమిరినయుట్లు
రూపు సెడి పీనుంగుపెంట లగుచోట్ల శిరంబులు తెగినను
శిరంబులు వంపక గుంతంబులు వడినను బంతంబులు విడలక
ప్రాసంబులు విఱిగినను రోసంబులు సడలక గదలు వ్రాలం
గినను నెదలు సలుపక శూలంబులు వ్రయ్యినను వ్రోలం
బులు దలంపక చాపంబులు విఱిగినను దాపంబులం బొరలక
లావున నిక్కియుం జేవలం జిక్కియు మెడలు ద్రుగ్గి
యుం దొడలు వ్రగ్గియుం బ్రక్కలు నలిసియు డొక్కలు ను
లిసియు వీపులు నగిలియు మూంపులు నొగిలియు ముక్కు
లు చదిసియుం జెక్కులు చిదిసియు నెత్తురుల నొత్తిల్లి లత్తు
కపుత్తళులపోలికం గాలు గాలునం బెనంగ నిసుపోసనప్పనం
గూలినయట్టలతెట్టలు గట్టలుగొన్న నెదురునవొట్టినసుధిరత
రంగిణీతటాకంబులనోలలాడుభూతబేతాళంబుల హృత్తాళం
బునకు నంతసంగంబు పంజిల్ల నయ్యాత్యవసింహంబు సింహ
నాదంబు చేసిన. 80

మ. హ్రాదిక్షైత్తస్యమువొందం జెప్పిటి నిషాదేశుండు సంభ్రాంతం
గదచేతం గొని కామపాలహాలసంఘట్టితుత్తాత్త్యుష్ణ
నృదశాదర్శసజాతరోషతం బ్రలంబారాతిజత్రుస్థలం
బదరన్వ్రేయుగసీరియుంగదదదియాంగంబునొప్పించినన్.

క. అయ్యిరువురు గద లడరఁగ
వ్రయ్యం గ్రుయ్యంగ వ్రేయురవమున జలధుల్
వియ్యాలందఁగ మదమున
డయ్యక పోరిరి విశంకటబలోద్భటు లై. 82

క. ఆసమయంబునఁ బౌండ్రుఁడు
వ్రేసెఁ గద వ్రేసినట్లు వృష్ణివిభుఁ దిరం
బై సాత్యకియును వానిం
జేసేతన వ్రేసెఁ బిడుగు చిట్లినభంగిన్. 83

క. వేవినయంతకు నలువురఁ
జావంకంబులును బోలె సైన్యము హాహా
రావములతోడఁ జూడఁగ
దీవన వడయంగఁ దూర్పు తెలతెల [1]వారెన్. 84

వ. తదనంతరంబ. 85

సీ. కుంకు[2]ము హత్తించి కొనగోరఁ దీర్చిన
పురుహూతునిల్లాలిబొట్టనంగఁ
జక్రవాకములకుఁ జల్లఁగా మందు ప్రా
గించినచెంద్రపుగిన్నె యనఁగఁ
బార్వతీపతికిఁ బ్రభాతభూపతి గొన్న
యలరుగెందమ్మికోహళి యనంగఁ
దొలిదిక్కుతొయ్యలి చెలులపైఁ జల్లంగ
నిండ ముంచినపైఁడికుండ యనఁగ

తే. మేరుధరణీధరంబుతో మేలమాడ
నుదయగిరిరాజు దల యెత్తెనో యనంగఁ

1 వేగె. 2 మ.

గ్రమముతో నించుకించుక గాన నగుచు
భానుబింబంబు గన్నులపండు వయ్యె. 86

శ్రీకృష్ణుఁడు ద్వారకానగరమున కేతెంచుట.

ఉ. అంత మురాంతకుఁడు బదరికాశ్రమవాసులు వీడుకొల్ప ని
శ్చింతుఁ డతండు పత్త్రిరథసింహము నెక్కి విమానపంక్తులం
తంతఁ దొలంగ వచ్చి నగరాంతికసంగరసంభ్రమారవం
బెంతయు దవ్వులం జెవుల నించుక సోఁకిన సంశయించుచున్.

తే. హలధరుని యార్పు సాత్యకి యార్భటియును
బ్రతిభటనినాదములు దాఁటి పరగుటయును
దెలిసి కంసారి సంగరోద్రేకఘూర్ణ
మానసయనుఁ డై యిట్లని మదిఁ దలంచు. 88

చ. కటకట పౌండ్రనందనుఁడు కన్నులఁ గానక వచ్చి వీటిపై
నిటు విడియంగఁ జాలినటు లుంకిటు యాదవకోటి కేటికిం
జటులపరాక్రమంబనుచుఁ జయ్యనఁ జేరి మురారి యుత్త్రసు
ద్భటకుటిలారిహృత్స్ఫుటవిపాటన[1]ఘనస్వనముఁ బాంచజన్యమున్.

క. ఆనినదము విని యాదవ
సేనలు పొంగారె నెదిరిసేనలు సళ్లెన్
మానవపతితతి వందిజ
నానూనస్తుతులు చెలఁగె నచ్యుతు మ్రోలన్. 90

చ. గరుడని డిగ్గి వీడ్కొలిపి కంసవిరోధి పురంబులోపలం
దిరపడి చారుసుంగబనిచి తేరలవాటుగఁ జేసి యెక్కి సం
గరకుతుకంబుతో వెడలి గర్వితు లెల్లను వల్లడిల్ల నిస్స్వార
రవపాంచజన్యుఁ డగు[2]డఁ డనిగడఁ గనిపౌండ్రుఁ డత్తఱిన్.

1 జ. 2 చుఁడ నిగుడఁడ.

క. శినిమనుమఁడు నిలు నిలు మని
వెనువెంటం దవిలి రాజవే నీవు ననుం
జెనకి యపకారితనమునఁ
జన వచ్చునె యనుచు శౌరి సాత్యకి కనియెన్. 92

మ. రణసంరంభము మాన్ప నేమిటి కనా రానిమ్ము రానిమ్ము వా
రణగర్వంబు మృగేంద్రసంచరణపర్యంతంబ నీ గాలికం
దృణమీతం డనుచున్నిజానుజునిఁ బ్రీతిం బిల్చినం బౌండ్రుఁడు
ల్బణరోషంబున వాసుదేవునకు సుల్లాసంబుతో నిట్లనున్.

ఉ. నీవును వాసుదేవుఁడవు నిక్కము యేనును వాసుదేవుఁడం
బో వినువారికైన నిది పోలునె యింతటనుండి ధాత్రిలో
గోవులఁ గాచి గాడిదల గొడ్డులఁ బోతులఁ జంపి రేని నే
జీవుల వాసుదేవుఁ డనఁ జెల్లునె లావునఁ బేరు సెల్లునే. 94

క. నాకును గద నీకును గద
నాకును నందకము నీకు నందక మహహా
నాకును జక్రము చక్రము
నీకును విలు నాకు విల్లు నీకుం దగునే. 95

మ. నిను నీవారలఁ బోరిలోఁ గెలిచెదన్ నేఁ డెందు[1] పోవచ్చునీ
కనుమానింపక వాసుదేవుఁ డన నొయ్యారంబునం జెల్ల వె
వ్వనిఁ గాఁ జూచితి నన్ను నొక్కగుహలో వర్తింప సింహాద్వ
యం, బునకుం గూడునె యోడునే యొరునికిం బుండ్రక్ష
మాధీశుఁడున్. 96

ఉ. నావుడు నవ్వు నెమ్మొగమున న్నగయంగ జనార్దనుండు పౌం
రా వెడమాట లాడక దురాగ్రహ చెల్లదు వాసుదేవసం

1 ఁబో.

భావన నీకు నేఁ గలుగఁ బార్థివులన్నను గాక ¹యెన్నఁ జూడ్కి
లావు గొంత గాక నిఖిలక్రియచక్రము నీవు చక్రమున్

గీ. వెండియును నైజశస్త్రులు నీకు వేఱ కలుగుఁ
చేయ కలసొమ్ము లగుఁ బోర బెండుకంటు
లావు గల దని వింటిమి లజ్జకండ
యొడలఁ గలదేని బలుమాట లుడిగి నడవు. 98

సీ. అనుచు మురాంతకుం డావింధ్యు నొకని
నాశుగంబున నేసె నతఁడు బాణ
దశకంబుఁ గంసారి దాఁకించి దానను
నిరుపమాసమ్ముల నేసి తురగ
ములమీఁద బదిశరంబులు గ్రుచ్చి వెండియు
హరిమీఁద డెబ్బది యమ్ము లేయ
²ముష్టారి మానసంబున నగి యానిద
ర్పము గని దొడ్డనారసము దొడిగి

తే. జలజనాభుండు కోదండచతురుఁ డగుచు
గుఱ్ఱములతోడ సారథిఁ గూల నేసి
వారెనయుఁ జక్రపంచకద్వయముఁ ద్రుంచి
కల్లు బిల్లులు చేసి పెగ్గలము నవ్వె. 99

గీ. తేఱపని మానిపిన వాసుదేవుఁ డలను
దంటి భాగాసి నైచ మాఘస్నునిమీఁదఁ
బదిశరంబులఁ ద్రుంచి గోపాలవిభుఁడు
ముష్టిఁడునుబట్టి కన్నులు మూసికొనియె. 100

1 యుద్ధమునకు. 2 నగపుతో [illegible] దొడ్డనారసము దొడిగి, స్థిరముతోడన సారథిశిరముతో, గుఱ్ఱముల [illegible] గమ్ములఁ గూలనేసి.

చ. అతఁ డొకశక్తి వైచిన మురాంతకుఁ డంతన రెండుసేసె న
క్షతమదలీల వాఁడు పరిఘంబున వైచినఁ ద్రుంచెఁ బౌండ్రభూ
పతి బహులోహభారదృఢభారదృఢధారకఠోరచక్ర ము
ద్ధతిఁ గొని నీతలంబె యిది దాఁకిన నోర్వఁగ నంచు నేసినన్.

క. గగనమున వచ్చుచక్రముఁ
జిగురాకుం బోలెఁ జక్రి చేఁ బట్టి వడిన్
మగుడంగఁ ద్రిప్పి వైచిన
బెగడక నైముఱసి వాఁడు పెల్లుగ నార్చెన్. 102

క. కడు వెఱఁగంది మురాంతకుఁ
డొడి దప్పినపాము వోలె నుండఁగ మఱి [1]దా
నొడిసెల జొన్నల కాడెడి
నడుమునఁ బౌండ్రుండు ఱాల వైచెం బెలుచన్. 103

శ్రీకృష్ణుఁడు చక్రమునఁ బౌండ్రునితలఁ దునుముట.

మ. అవినారాయణుఁడస్త్రములందునిమొనాస్త్రంబులం గ్రమ్మఱం
గవియం జేసి యొకింత బీరము సెడం గారించి ద్వైతేయచ
క్రవిదారక్రకచక్రమం బయినచక్రం బెత్తి తద్దేహముం
బవుల న్వైచినఁ దుంగ ప్రచ్ఛినగతిం బాసెం బ్రకాశంబుగన్. 105

వ. ఆసమయంబున.

చ. హలధరుఁ డేకలవ్యహృదయంబు గొనన్ ఘనశక్తి వైచినన్
బలుగద వైచె వాఁడు బలభద్రునివక్షు మతండు రెండు సే
తుల గదపూన్చి వైచె నదితోరపుమంటలుమింటనంటఁ బైఁ
బొలసినఁ బేరు డిగ్గి చెడిపోయె నిషాదుఁడు గాండిశీకుఁడై.

1 యుఁ, వడిసెడిత్రొక్కుల-(కపియుం, గుడిచెడిబొన్నల.)

గీ. విఱిగి పాఱినఁ బోక నీక వెన్నడించు
హాలధరునిఁ జూచి పొగడొంది యుద్ధిలోన
సుఱికి పరివేరరా కైదుయోజనములు
లావుతో నీఁడి వాఁ డొకదీవి చేరె. 107

వ. ఇట్లు నీలాంబరుం డేకలవ్యపలాయనంబునం బరిపూర్ణమ
నోరథుం డై మరలి యంతటను మున్ను సంతసంబున సామంత
సహితుం డై సభామండపంబునం బేరోలగంబున నున్న నీల
వర్ణుం గలసె, సాత్యకియును సకలయదువీరసమేతంబుగా న
య్యెడకు వచ్చె నవ్విధంబున విజయవిభవభాసురుం డై వా
సుదేవుండును కైలాసయాత్రాప్రసంగంబు చేసి ఘంటాకర్ణ
కాలాంతకులవృత్తాంతంబును గొనియాడి పార్వతీపతి ప్రస
న్నుం డగుటయును వరలాభంబును నుడువు సంయమీశుల
హరిహరాభేదభావంబుఁ దెలియుటయును సత్కరించి యెల్ల
వారల నిజనివాసంబులకు వీడుకొలిపి యనంతరంబ యం
తఃపురప్రవేశంబు చేసి సత్యభామారుక్మిణులసన్నిధిం దనదు
కలవృత్తాంతంబును జెప్పె నని చెప్పి వైశంపాయనుండు
జనమేజయునితో నట్టియెడ నాకృష్ణనిర్యాణంబు వినఁ గల
దనవధరింపు మని యిట్లనియె. 108

కృష్ణుఁడు రుక్మిణీసత్యభామలతో జూదమాడుట.

గీ. చక్రధరుఁ డిట్లు రుక్మిణీసత్యభామ
లిరువెలందులఁ గొలువ ననేకగతిక
లంత నంత భజింప సౌఖ్యసుఖంబు
చూచి నెత్త మాడుద మనుచును గడంగి. 109

క. ఓతరుణి నేను నెత్తము
నీతో నాడునెడ రుక్మిణి గనుంగొను, ని
న్నాతిమఱియాడ నీవుం
జూ తింతియ పంత మడుగుచోఁ జెల్పుటకున్. 110

వ. అనుటయు నద్దేవి యి ట్లనియె. 111

గీ. వాదులానితోడ వాట్టీనితోడను
బూతుతోడఁ దిండిపోతుతోడ
నటమటీనితోడ నడియరితోడను
వెలకు నెత్త మాడ పెరపు గాదు. 112

క. జూదరివి సుమా[1]ళివి నెఱ
వాదివి [2]తసుకరివి గెలువ వచ్చునటే బా
మోదర నిను మా కనుటయు
నాదెసఁ గనుఁగొనక పిలువు మనె జాంబవతిన్. 113

వ. అనుటయు సత్యభామ సాసూయంబుగా వాసుదేవున కి
ట్లనియె. 114

క. కలిగె నొకజాంబవతి పె
న్నెలవడఁ [3]బడె చేల నలపు నీతల వేగఁ
బులియ[4]క పే సవతులు గల
పొలఁతుల కేపాటు వడక పో రా దనియెన్. 115

క. చిత్తం బూరక కలఁచెదు
నెత్తము నాతోడ నాడ నేరుపు గలదే?
పొత్తు గలసి నీవును నీ
తత్తబళలు రండు గెలిచెదం బరువడితోన్. 116

---

1 నిసి. 2 తనకలివి (తనుకరివి). 3 బడ సేల. 4 న.

ఉ. ఇంతయు నేల మీఁదు నెడ రెక్కటి[1]లోకమునికింబడుయీఖు నె
ల్లింతయుఁ [2]గడళ్ళగాఁకున పెలిం బడ సారె గలస్వ ఒత్తు గ
ల్పంతసుసంగ్రహాంబునసహాయుస్ర[3]తోఁ గను మూఁడిపోయుసం
బంతముతోవహాసముసఁ బట్టుడుఁ బాసికబోష్ణుగట్టుడుస.

చ. తొలితొలి రుక్మిణీసమణితో నెటివాఁడివి నెత్త మాఁడుచుఁ
గెలిచెడువేని మేలు సరికిం పగ నాఁడిన సూఁడు నట్టు సీ
కోలఁదిగుఱుంగ మీయుసుడుఁగోపముగన్నులఁగ్రోలిసవ్వియు
చ్చ్వలుసలతోడ శౌరి పొలిచెం జతుపంతసమానసంబునస.

వ. ఇట్లు చతురంతాసనంబున నుండి సకలలోకనాథుండు సత్య
భామను సంతోషసం బొసంగి రుక్మిణీసమ్ముఖంబుగా సమాసీ
నుం డైన నద్దేవియు. 119

సీ. [4]బోగిరి గోసరి [5]బైసుక పెట్టి పలకప్ప
 సారెలు పోయించి సరము సూఁచి
తనను లాఁ గయిసత్తంబు గ్గకోని నవ్వి
 పాసికలొ దాళించి పాఁ టికింగి
లోహాటంబులు సుంకి [6]యుటోఁ గన్నుఁ బడసన్నుఁ
 బనవంక మని పోవ్రుఁ బలక టిచ్చి
తప్పాటుఁ జూ రంపుదాయంబులును గని
 పారింపుసుము పోటుప్రాలు గలప్రు

తే. వంత మడిగిన సీసల భంగి మింతఁ
బోరఁ బద్దదాయంబు బాడి పోసు నవ్వి
వైచు సతి ఫన మునికి పో నొన్ను ననుమఁ
బేరుకోని పాయుతోఁకి సరిచేసి యుడిగె. 120

1 నొక్కటి. 2 సగ. 3 లోగము. 4 శేగ. 5 వైసు. 6 యుగింబులుడె.

క. అత్తీవం[1]చ తిగ దుగ యు
సత్తా దచ్చొక వంచి చౌవం చీరై
దిత్తిగ యిద్దుగ బద్రలు
చిత్తంబునఁ దలఁచినట్లు చేతికిఁ దెచ్చున్. 121

సీ. దుగుణంబు సేసినతోడనే మూఁడని
వారించి లేదని వలుము సేసి
యూరకె త్తకు దాయ ముగ్గడించినఁ గాని
పట్టి వేయకు మని పటితళించి
వెడలినసారెలు వెనుకముందఱ చేసి
యెత్తినసారె పో నీక యార్చి
సమ మాయె రమ్మని సరస[2]వాఁటలఁ బిల్చి
గెలుపుసుమాళంబు గెరలఁ జేయ

తే. బడిసి యీరైదు పూజించి పలకమీఁద
బలుపమున వ్రాసి వెలివ్రాయిఁ దోలఁగ పైచి
పన్ని పంచి యొక్కటి నాడఁ బంచి వ్రాలుఁ
దప్ప నో పత్రనయమునఁ దాన గెలిచె. 122

వ. ఇత్తెఱంగున నత్తరుణి కరకౌశలంబును పట్టనయుం బుచ్చి పెట్టువెరవును గెలుపులెక్కయు లోపలఁగలంగుటయుమో స పోక పంతం బడిగిన నిమ్మపండు పైచి యుఱికితి నని సరి సరి యన్న జొన్నల కని తాఁకె నన్నుఁ గొన్నవారికి నని గెలిచితి నన్నమగనికి మున్నని పుడికిపుచ్చికొన్నట్టు గత్త రించినచందంబునఁ బందెంబు సఱచినవిధంబున మ్రొక్కిన దీవించినవిధంబున వెరవున నాడుటయు నాకపటనాటకసూ

1 చిత్తిగ దుగ; చవుక దుగ. 2 వారికినిచ్చి.

త్రధాయం [1]డంకించుకొని యుల్లసంబున సారెయుద్ధి తొమ్మి
దిదాయంబుల కిచ్చిన నచ్చులున యుక్కపలక తప్పదా
యంబునకు నొకవ్రాయి విడిచిన ననుటయు నద్దీవుంచు నా
దాయ మిార్గైదు నినుక యొంటంబు వెలుగు ననుటయు
నుదరిపడి యమ్ముదిత సవిలాసంబుగా నైచిననాళొరి గోరిన
దాయంబ పడినం బోంగి నినుక సరి సరి యని యంతనుండి
విన్ననై యాడి యన్నాతి మిగుల నోడియుం బలంకెక. 123

సీ. చేయడు దుగుణంబు నెలవు లేకుండిన
నెక్కనపలకఁ బో నిచ్చుఁ గాని
పలుకడు రోషించి పడనివాసికలతో
ననదాయ మ్మైనను నాడుఁ గాని
యొల్లడు గోపించి యొంపునెత్తంబు వన్న
[2]నచనంబు నేప్పని యున్నుఁ గాని
నడుఁకడు నంచించి నయు మెక్కుడడిగిన
నిలుత మింటట నన్ను నిలుచుఁ గాని

తే. పలక దలుముక [3]బయసుక హల్లటిలక
బోఁటి దూఱక యాళావు పుచ్చు మనక
[4]క్రిందగలిచినవ్రాలు లెక్కింపు మనక
తప్పు నాడక తొల్లింటిదారి చెడక. 124

క. ఇవ్విధమున నుక్కటిమదిఁ
బువ్వంబరిమళముఁబోటిఁ బోలుపుగ నెత్తం

1 దెక్కించుకొని. 2 నచరంబు...యరయు. 3 బైసిక. 4 యొంత లెక్కింపుమనక వ్రాయుచుడనక.

బువ్వాయి గలిగె శౌరికి
మవ్వము దిగఁ దోడఁగె గెలుపు మట్టం బయ్యెన్. 125

గీ. చాలు నని పాసె రుక్మిణి సత్యభామ
కరము గరమునఁ గీలించి కమలనాభుఁ
డిందు రమ్మని పిలువ నయ్యింతి నగుచు
నభిముఖంబునఁ బాసిక లందుకొనియె. 126

వ. పందెంబు చెప్ప రుక్మిణిం జాలించి. 127

సీ. ఒకదాయ మాడిన నున్న దాయం బోపు
మనక వాటులు రెంటను గొని చెలంగి
కానని యాటఁ దాఁ గడచి పోయినఁ జెప్పు
నెత్తంబు పడ దని నేర్పు దెగడి
యొకదాయమునకును నొంటి దాఁకినఁ బోయి
యింక వైచెద నని యినుమడించి
పోయెడి నని ప్రేయఁ బూఁచిన వారించి
చూచి[1]పో నిమ్మని సూటి చెఱిచి

తే. సారె మోపును బారలును సదర నిదర
మెఱఁగి లాగైనఁ గైకొని యించుకంత
పాసఁగ కుండిన రుక్మిణి బొంగు బొంక
శౌరిఁ బలుమఱు గెలిచె నాసత్యభామ. 128

క. నిక్కము మొద లెక్కఁ ద్విచ
తుష్కాష్టకషోడశాదిదుర్వ్యాహారులొక్క
నిక్కములు పెరుగఁగా శ్రీ
చిక్కశదోర్యుత మగుహృష్టీకేశుమదిస 129

---

1 పొమ్మసప్రేటు సూటి.

వ. ఇట్లు విశ్వలోకేశ్వరుండు వినోదింపుచునున్నసమయంబున. 130

కాశీపతి వ్యాసునిపైఁ గృప్యను బహుమతి.

ఉ. తాపసుఁ గోపముం[1]దలముదాఁకినఁ గోండ్రసపాంగనాద్వష్టనికా
శీపతి స్థైర్య లేక హాసచేఁ బడకున్ బురదేహాదిహాసం
దీపనిఁ గృత్య నాఁగ సకలేశ్వరుఁ బ్రాణికుండమధ్యకీ
లాహరిశోభితం గొలుపులాస్యులు వేలుపుల్లైన మెచ్చఁగన్. 131

క. మంటల మలఁచినయూర్ధ్వ
మింటు నదరి చూపు చూపు మిగులఁగఁ గను నాఁ
కొంటిం గలదే యాహుతి
యంటఁను వాఁ డంటఁ బనిచె యాపత్ప్రపమున్. 132

గీ. ఒడల నేదిమ్ము సూచిన యోజనంబు
మండుచుండఁగఁ బొసును మగువ వోలె
వ్యాపపతిసేర నచ్చ్యురిఁ దల్లడిల్లి
పట్టణాం బెల్లు నిట్టట్టు నడఁ గలంగె. 133

గీ. సాత్వికంబు సిరిపాటెంబు సంగ్రమించి
తమనుఁ జెప్పినవాఁడును దనుఁ గాంచి
పెద్ద వైనసోహాసులఁ బిలిచి పంచి
రంతిప్రగముల్లో వారి నర్తనముసడేసెను. 134

వ. వారును దత్కృత్యాత్మస్వసంబున వెఁగడుఁగదనొనరిగ నొప్పున.

క. పెనుప్రులు పడుపునుఁ బనికములు
గుడిగొనఁ బట్టలిప్రమాంట గుత్తుక పగులన్
ముదినలిత్రసమున బనగున
వదలినయుంగముల మిగుల వ్రడకఁ గడంగెన్. 136

1 తలఁపు.

క. సకలజగన్నాయక నేఁ
డొకలలన వపుఃకృపీటయోనిజ్వాలా
వికటచ్ఛటచ్ఛటారవ
నికారఘోరముగఁ జేరె నీపురమునకున్. 137

క. ఆఁకొన్న మృత్యువో వెలిఁ
బ్రాఁకినలయకాలరుద్రఫాలానలమో
యూఁకొనఁ దడ వయ్యెడు నది
సోఁకినచోఁ జిల్లుఁ గాలుఁ జొర నిచ్చెదవే. 138

క. నావుడు దుగుణము సూ యిది
తీపంచన [1]యోడెఁ దప్పితే సరి యే మే
మీవెఱపకు మన[2]రో ప్రజం
బోవుఁ జుమీ పలకవ్రాయి సోఁదపోఁదఁ దనినన్. 139

వ. వార లన్నారాయణదేవుండు నెత్తంబు తమకంబునం దత్త
అంపునోడుపులఁ గలయం దమకు నుత్తరంబిచ్చినపలుకులం
బురుషోత్తముని చిత్తంబు దమమీఁద లే దని విచారించి
విన్నపం బవధారు దేవా యనుటయు సముద్యదనులాంబుధి
సుధాకరుండును సకలకళాకుశలుండును గావున నత్తఱి సత్య
భామ పాసికలు దాలించి వైచిన. 140

గీ. దాయ మెత్తనో యీసారె దాఁక నీక
కట్టి గెలిచెద నిదె పాసి కల[3]నిదయ్యె
ముల బటాబూర మిందేమి ముట్టఁ గలదో
పొంది నచ్చినవ్రాలకుఁ బోవుఁ గాక. 141

1 యొడ్డి త. 2 రోహో. 3 నువచ్చి పట్టెనో భూత మిందేమిపుట్టఁగలదో.

క. నాఁడపుడు సంతోషించిరి
సాహసులు వీరవచనచతురత సత్యా
దేవియు నెత్తపుమాటలు
గా విని తెలిసికొని మెచ్చెఁ గంసారాతిన్. 142

శ్రీకృష్ణుఁడు కృత్యపైఁ జక్రముఁ బంపుట.

మ. మతి నొక్కింతయు సంచలింపక నిలింపత్రాణపారీణుఁ డ
చ్యుతుఁ డాకృత్య కకృత్యకారిణికి మృత్యుప్రాప్తిఁ గాఁ బంచె ని
ర్గతబాష్పోదకదానధారగిపురాట్కాసార[1]విస్తారసం
తతపూరస్థగితమానమీనమహనీయాంతర్నక్రముం జక్రమున్.

వ. అదియును శతకోటిశతకోటిసన్నిభం బై చిత్రభానుచిత్ర
భానుభాసం బై సహస్రకిరణసహస్రకిరణనిపుణం బై సహ
స్రారణామండలమధ్యదేశతావివిధాయుధవిహారణావిద్యుత్త్రి
కావిలాసం బై జపాకుసుమనిభౌష్ఠలక్షణం బై మంటలు
మింట నంటఁ బెడలి కదలి పెడలిసబడబానలకీలాకలాపంబు
చందంబునఁ గాలకూటవిషవహ్నిజ్వాలామాలికాభీలం బై
నీలకంఠనిటలతటనయనశిఖిశిఖాసమాయుం బై సలలింగున
మెఱచి చఱచినం బురంబు సొరనేరక కృత్య కృత్యంబు
లేక మరలి పఱచినం జొచ్చిన విచ్చలవిడిఁ దనమయుంబుగా
గగనంబున నిగుడునచ్చక్రంబుం గనుంగొని. 144

క. సురగరుడయక్షవిద్యా
ధరకిన్నరదివ్యమునులు తద్దర్శనసం
స్మరణప్రణామపూజా
పరతంత్రతఁ దెసలు దొలఁగి బలసిరి చదలన్. 145

---

1 ధీసార.

క. పురుహూతముఖ్యదిక్పా
లురు సేవింపంగ సకలలోకేశ్వరుఁ డం
బురుహాసనుఁడు గని నమ
స్కరించి వినుతించె నిజముఁ గైవారముగాన్. 146

సీ. దైతేయమదవతీధమ్మిల్లములతోడ
విరులనెత్తావికి వీడుకోలు
దనుజశుద్ధాంతకాంతాకటాక్షములతోఁ
గలికికాటుకలకుఁ గానివాని
దానవమానినీస్తనకుంభములతోడఁ
బసుపుఁబయ్యెదలకుఁ బాయులేటసు
దైత్యావరోధసదయితాధరములతో
సొబగువీడెములకుఁ జుక్కెదురుగ

తే. చేసి సురసుందరీకరోశీరతాల
వృంతచలితాంతకుంతలవిలసదింద్ర
కులవధూటీలలాటికాకుంకుమంబుఁ
బదిలపఱుపఁ జక్రంబ నీభరము కాదె. 147

వ. అనుచుం జక్రంబు నీడుపోని కడచి పోవుటయు నానువర్ణ
నంబు నుద్దేశించి. 148

మ. సతతంబు స్మృతియింతు జంతుమయసంసారక్రియాసక్షమా
క్షతశౌర్యక్షపితారిపక్ష మగుటఁ సంగ్రామభీమభ్రమా
గతగేహాంతికదీర్ఘికాతటలుఠత్కంఠ[1]చ్ఛిదాచ్ఛాదిస
క్షతజక్షాళితకేళితామసరసక్షశ్చక్రముం జక్రమున్. 149

1 చ్ఛిదాచ్ఛేదన.

క. అనుపమఁ గొనియాడి వనజా
సనుఁ డేఁగ సువర్ణసంబు ననుచో నెదపం
గని దనుజ రాక్షసులు క్రో
ధను లై తన్నిశితధారఁ దగిలె తునియంగన్. 150

ఉ. ఆసర మేతెంచు జగదంబికతోఁ బ్రమథప్రజంబుతో
గోపతితోడఁ జక్రమునకుం జని మెచ్చెను వేదమంచుఁ గా
శీపురి నుండి నల్ల కతిశీఘ్రగతిం గల యోజనంబులం
బోవసయోగ్య మై పరగు కాలవనంబున కేఁగ నెమ్మతిన్.

క. కాశీపతినగరమ్ము నె
సాకారాకారాసకాశీహాళీహాళితహారా
క్రోశజ్జనజాలం బై
కేశవచక్రంబు కృత్యకృత్యం బయ్యెన్. 152

ఉ. ఆపురమొప్పె ద్రవ్యమాధవము నంగజవము స్తనంగొన్కచేతఁ గా
శీపతిఁ జేర నమస్కృతులఁ జేసిన సిద్ధుఁడ పంపుఁ గాఁగిటం
జేపడఁ బట్టె ముంబరము జేసి టగంబన వేసఁ గృత్యఁ ద
త్పాపపరాయణాన్వయముఁ బావకచక్రమునీలు చేసినన్.

చ. తనియుని కాంచి మెండిగాను దంతిముసంగతి తాంగస్థనికా
వనిమునమండలాధిపతిస్థితి గ్రజఘుస్వజమండలాను వే
వనదసుమాంగనేకస్తబకబంధనపాచలదుర్గ దుర్గకాం
చనత్రిణాదవనగేహాస్పృహసంచలసూత్రమున కాపాస్థనుల్.

గీ. అలయోజనములలోఁగు నందులో న
గంబు నలుసదరముఁ గాలికాశి గాంచి

యయ్యె ముప్పదియేండ్లు నిచ్చాలఱ దింద్రు
చేత నవిముక్త [1]మయి చెల్లెఁ జతి యనంగ. 155

వ. ఇట్లు కాశీపురంబు దరికొలిపి కృత్యాసంహారణంబుసం గృత
కృత్యం బై సుదర్శనంబు దామోదరదేవునకుం బొడసూపి
సుఖం బుండె దురోదరపరాయణుం డైనయన్నారాయణుం
డు గెలుపు నోటంబును సరిఁగా నద్దేసీద్వయంబుతో వినో
దించుచు మఱియు వివిధాంతఃపురవనితావిహారంబులం
బ్రొద్దు పుచ్చుచు నుండె నచ్చక్రంబు నండియు. 156

క. వైతేయకామినీసం
ఘాతము మగమొలక లైనకడుపులు ఁగిగ సం
కేతించినట్లు చక్రము
పాతాళంబునకు నరుగుఁ బ్రతిమాట్యాసిన్. 157

క. నీయెడ నాయెడ నేరెడఁ
బాయఁడు కృష్ణుండు విష్ణుపరిచర్యాసం
ధాయకము చక్రమాత్మం
జేయుము సత్పూజ లిష్టసిద్ధికి ననఘా. 158

వ. ఈచక్రప్రభావంబు భావంబునం దలంచినయతనికిం గార్యసి
ద్ధియు శరీరరక్షయుం జేయునిది నీకుఁజెప్పితిసావధానుండ
వై యెప్పుడుం దలంచునది యనుచు నమ్మునీంద్రుండు. 159

ఉ. భావనభానుమండలవిభాసివిభాకరదివ్యభవ్యసం
ధానవిధానదక్షిణసుధాకరుణారసపూరహారిచే
తోనయనా తపోనిధి విధూతతమస్స్ఫురణాంతరంగని
ధ్యానపరాయణా పరమతత్త్వమయ స్తవ వైభవోన్నతా.

1 మహిసు తేజితయనంగ.

క. కరణాస్త్రైగవిహార
స్ఫురణావిర్భూతదోషపుంజతమఃప్రా
వరణావిలీనస్వజనో
ద్ధరణసహస్రాంశుతేజ దైవసమాజా. 161

మాలిని. సురభిజనసమాన్యా దురగసంచారమాన్యా
పరిమితగుణధన్యా భక్తరేఖావదాన్యా
పరమమహిమదివ్యాస్పందితస్వాంతభవ్యా
నిరుపమతనునవ్యానిందితాక్రాంతభావ్యా. 162

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతంబైన శ్రీ మహాభారతకథానంతరంబున శ్రీమత్సకలభాషాభూషణ సాహిత్యరసపోషణసంవిధానచక్రవర్తి సంపూర్ణకీర్తి నవీన గుణసనాథ నాచనసోమనాథ ప్రణీతంబైన యుత్తరహరి వంశంబునందుఁ దృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీహైమవతీకలహా
శ్లేషావిరామప్రణామసీమంతోద్య
ద్రాపితసురసింధుశిఖా
రోపితసింధుజాలంతు హరిహరనాథా. 1

గీ. హంసడిభకులు లోనుగా నఖిలధరణిఁ
బెరుగుచుండుకకోటి వేఁ బెడ దైన
నరపతులకీర్తిపటములు నిగుడకుండ
దెప్పరంబో సుధ్ధలించిన వెల్లు శౌరి. 2

క. నావుడు జనమేజయవిభుఁ
డావైశంపాయనుని మహాదేవు మదిన్
నీవు గొనియాడుపలుకుల
భావము దనివోదు చెవులపండువులయ్యెన్. 3

క. హంసడిభకు లెవ్వరొకో
కంసారికి వారిఁ జంపఁ గారణ మేమో
సంసారసారవచనరి
రంసామతిఁ దత్కథాంతరము విన వలతున్. 4

క. అనుటయు వైశంపాయన
ముని జనమేజయనృపాలముఖ్యునితో ని
ట్లనుఁ దత్కథాప్రపంచము
వినిపించెద మొదలుకొని వివేకనిధానా. 5

క. ఎనుఁబదియొనిమిది వేవురు
దనుజుల కాఘ్యుంబు వక్రదనుజుఁడు దో ర్దై
చను దేర హంసడిభకులు
[1]చెనకిన నసఁ దునిమె శౌరి చెప్పెద నవియున్. 6

సీ. సాల్వదేశంబున జనియించె బ్రహ్మద
త్తాభిధానుండు మూర్ధాభిషిక్తుఁ
డఖిలధర్మవిధిజ్ఞుఁ డాత్మభార్యాద్వయం
బునకు బిడ్డలు లేమిఁ బొల్లవోయి
సంసార మనుచు నీశాను నారాధించెఁ
బదియేఁడు లొండుసంభ్రమము లేక

1 తనుఁ జెనకినఁ దునిమె శౌరి తగ నది వినుమా.

పరమేశుఁ డతనిసద్భక్తికి మది మెచ్చి
 కలలోన నొకనాఁడు గదిసి వరము

తే. వేఁడికొను మన్న నిటువుర వేద సుతుల
 శిష్యుఁడు నిచ్చితి నంచు విచ్చేసె నంత
 సతిని వేఁడు బిడ్డలును గర్భధారము
 మూర్తు లయి రన్నరేంద్రుఁడు ముద్దు సేసి. 7

ఉ. ఆసమయంబు నందు మహితాత్ముఁడు మిత్రసహాఖ్యుఁడు నాఁగ ధా
 త్రీసుతుఁ డొక్కఁడుండు జగతీపతికి న్సఖుఁడై సుతోదయో
 ల్లాసము లేక శ్రీపతిఁ దలంచుచుఁ దప్పక పంచవర్షముల్
 చేసినపూజకున్ హరియుఁ జిత్తములోఁ బొడసూపి పుత్రకోస.

ఉ. మెచ్చితి వేఁడికొమ్మనుడు మిత్రసహుండు సమూహుఁ గోరెన
 న్నిచ్చితినంచు నచ్యుతుఁడు నేఁగ ధరామరుఁ డాత్మ కాంతయుం
 జెచ్చెరఁ దోఁచు నవిళలు చప్పఁగఁ బల్కులు నవ్వుబోఁటులా
 ముచ్చటనుం నెనల్లచనుముక్కులు నల్లలఁబాలు చన్గులను.

క. ఈవిధమున గర్భము లగు
 మూవురలోఁ బజనతులు మును మును సుతులన్
 శైవాత్ములఁ గని బిడ్డల
 నావిప్రసద్మూంట వైష్ణవాత్మునిఁ గనియున్. 10

ఆ. హంస డింభకు లనఁగ నన్నుతుఁ బుత్త్రుండు
 నధిపసంపనుఁడు జనార్దనుండు
 విప్రతనయుఁ డిట్టు నీ రొక్క-ప్రామునఁ బు
 వాటఁ గూడి యాడ నవ్వుచుండు. 11

ఉ. వేదపురాణశాస్త్రముల విద్యలఁ దగఁ బటిలంబు గల్గ ధ
 న్వాదిసమస్తశాస్త్రవివిధాభ్యసనంబున ధీరు లై సదా

సాదినిషాదిరథ్యుచితసత్కళలందు విదగ్ధులై మనో
మోదము సేయువిద్యలకు మున్వ్వరుజాణలనంగనున్న చోన్.

హంసడిభకులు శివునిఁగూర్చి తపస్సుచేసి వరములు పడయుట.

గీ. హంసడిభకులు హిమవన్నగాగ్రమునకుఁ
బార్వతీపతిఁ గోరి తపంబు సేయ
నరిగిరి జనార్దనుండు విద్యావివేక
నిధి మురారి నారాధించె నిజగృహమున. 13

క. వారిరువురు నైచేఁడులు
నీరును గాలియును ద్రావి నిర్మలతరచే
తోరాజీవభ్రమరము
గౌరీపతిఁ దలఁచి నిష్ఠ గైకొని యుండన్. 14

క. సన్నిధిఁ బన్నగహారుఁడు
వెన్నిధిఁ గని పొంగుచున్న పేరలక్రియ న
య్యన్నాదమ్ములఁ గని మీ
కెన్నఁగ నేవరము లిచ్చు యిచ్చెద వానిన్. 15

సీ. అనుడు వారిరువురు నైకమత్యముతోడ
నమరాసురాదిసైన్యాధిపతుల
కోడకుండంగ మాకొకవర మీశాన
రౌద్ర మహేశ్వర బ్రహ్మశిరము
లనునస్త్రములు నభేద్యకవచములు దివ్య
చాపములును బరశ్వథవిశేష
ములుఁ గయ్యముల శేము పోవుచోఁ గాపుగాఁ
బ్రమథద్వయంబు మత్పార్శ్వములను

తే. వచ్చుటయు సీగి రెండవసారము నాఁగ
హాసుఁడను వారికి నడిగిన మట్ట యిచ్చి
భృంగిరిటిని గుండ్లోఁబడఁ బిలిచి సీరి
సమయములఁ గాపుఁడని పంచి చనిగొ నంత. 16

చ. నరములు గన్న మోసమున వచ్చి సమాగయుగంబు మున్నుమా, తనపత్నీవంపసంబును బనంపడి మిత్రసహాభిహాసినా
వరము జనార్దనప్రియాయుతా పరిరంభము నాచరించి సం
గరమున లేచి హంసడిభకప్రతిపము లసంగఁ బొంగుచున్.

క. కవచధనుస్త్రనికరము
నవిరళచ్ఛత్రమాలికాభరణములున్
ఘనశివిభూతియు హారహార
శివశివ శబ్దములుఁ గలిగి చెలువయి యున్నన్. 18

క. వేలఁతుల రూపసతులఁ బెం
డిలి చేసిరి వారలు హంసడిభకులు కమనీం
గులపతి జనార్దనునను
బలియించిరి మునుపు నేకసత్కృత్రతములన్. 19

వ. ఇట్లు పరప్రసాదసమ్మదభరితహ్లాదనును నై నిజజనక రాజ్య
విభవంబు విలసిల్లం జేయుచు సంభిమాంసవిజృంభణను నై
యొక్కనాఁడు వినోదార్థం బయ్యెడువారు సమానులుగాఁ
గూడుకొని. 20

—— హంసడిభకులు వేఁటకుఁ బోవుట. ——

క. కరితురగరథపదాతులు
పరివేష్టింపంగఁ గొలుచుప్రజ మున్నడగా

సరస జనార్దనుఁడుం జన
నరిగిరి వేఁటాడ ధరణి యల్లల నాడన్. 21

క. వెలివాఱును గాలురులును
వలలుఁ చెరలు దీమములును నడిఁ దీరినకు
క్కలు నారెగోలలును మం
డలక్రోవులు వేఁట కారడంబుఁ బెనుపఁగన్. 22

వ. ఇట్లు వచ్చునెడ ముందట. 23

సీ. ప్రబలదంష్ట్రాగ్రపర్యస్తముస్తాస్తంబ
జంబాలశైబలవేశాంతపంక్తి
ఘనఘనాఘననీలఘనతనుప్రతిఘాత
ఘనఘూర్ణనావభగ్నద్రుమంబు
ఘురఘురారవఘోరఘోణాప్రఘాణావి
ప్రాణచ్ఛదాచ్ఛన్నతాంతలతము
ఖననఘుళీకాక్రశిఖరఖురీకాగ్రలప్ర
హాల్యధాత్రీధ్వస్తమునసరంజి
తే. ఖేటభటభాషణోద్భటాఖేటచటుల
కుటిలకటుకటాకేతకాత్తోభబధిర
మతిరభసభాసమానయానాభిమాన
రామవిక్రియాకులము వరాహకులము. 24

వ. అప్పుడు పందికదుపుల వెనువెంటం దవిలి కొందఱగసం
జందఱు సందఱుగాఁ జేసి యేసి యట చనఁ జన. 25

గీ. నల్ల[1]సేనపుగుండులు నడచినట్లు
[2]మంపు గొని మేను మెఱుంగక మలసి మలసి
[3]నెనరు వారిక నుఱుకంగ నక్కి మన్నుఁ
బోతు లెడ బొచ్చె దుంటుడు పొదలుపోలె. 26

వ. ఇట్లున్ననం గన్న గానక తినుగు మన్నుఁబోతుల నున్న
యునికిన గన్నంతటం బడ నేసి పోవం బోవ. 27

గీ. సీర ముంచిన సొరకాయ నెగసినట్లు
నేసుకొని స్త్రైచు[4]తెల్లంటుచీర పోలె
[5]నుంగుచెండువిధంబున నుత్తరించు
తమ్ములపాఁగు నిక్కెడు క్రియ దాఁటు నిట్టి. 28

వ. ఇవ్విధంబున నెగసినయిట్టి నాలుగు కాళ్లనుం త్రెవ్వ నో
క్కమ్మున నేసి చను నెడ మఱియును నప్పటప్పటికిం బొన్నగుల
వలన నుప్పతిల్లిన చప్పుళ్లకుఁ దెప్పరం బై నలుప్పలం దూ
అుదుప్పులును (నిడువేట కుక్కలు) (వేటకుం) గడంగిన నడక
నడికిన డవారికి నడ గాక లో డగినయుమ్ము నన్నన దొంగు పిసుల
విడువక చిడిముడి నానునడంతులును నీడు ఇల్లును బో టుబ్బున
సూటి సుయి దాఁటియు నెట్లు వె విటతాటం బైన నేటి
కడుపులును బిఱుంద [6]రొప్పు వొలతి గొలనుఁ గొన పలు
చి పఱనునెడఁ దెలిపి నుఱికినలో ఉద్రొన్న నంగ గుక్కల
చేఁ బఱిపిఱి గ్గుసగనులుపుయును గొందలుగొందలు
ముందటం గొందలం బంది యుండగంద సంపడిం గ్రిందు
మీఁదనగా స్త్రైదినం బందలి నందలుగా ప్రుందినసుందే

1 సీసపు. 2 ప్రుంపుగొని సొమ్మ్య. 3 నననడుంతిక. 4 తెల్లంటి.
5 నున్కచెడక వేగంబున నుత్తరించు. 6 చొలకొలను గొన.

ళ్లను నేసెసఁ దోలంగినను నూఁదిపిఱిందిత్రొ క్కుడై [1]యాఁది
గొని పాదులవారిచే[2]యాఁదుల కాఁడులచే మూసలించినసీద
రంబులతోఁ బాదుకొనినయేదులును నిస్వ్లలుస్వ్లలనుండి యెడ
త్రెవ్వకుండఁ ద్రవ్వినయోదంబులం బడి క్రొవ్వులుక నుస్వం
బు నివ్వటిల్లం బట్టుపడినచివ్వంగులును గలగినం గనుంగొ
నుచు పెండియుఁ [3]గ్రిఁగాలి నోటం జాలుకొలిపినకాలుసల
లకుం బోలుపడి లోలోపలం గళవళించినను దోట్టోడ
జోడెంపులలను లేటిపేఁడంబు చేసినం గుఱపఁబడినయును
మున్ను పన్నినకన్నెవలల నన్నునన్నం బోనక యున్ను
నం గన్ను దిరిగిపడి నన్నునున్నంబుగాఁ బన్నికొనినయును
నడ్డగించి నించినయొడ్డువలలను నడ్డించి యడ్డునం బడక
గడ్డుటికియుమృగంబు లనేకంబులు వొలియుటయును వేట
చాలించి హంసడిభకులు నడపులం దిరిగి పరిశ్రాంతస్వాంత సేనా
సమేతంబుగా మగుడం దలంచి మధ్యాహ్నసమయంబున.

చ. కనిరి కుమారు లంత శశికాంతశిలాతలశీతలస్థలీ
వనఘనపాదపాదపనివారితవారితసంగతంగస
ర్తనపరివర్తనద్విరదదానసదానమదాళిమాలికా
తనువనజాతసూతనబరాకముఁ బుష్కరమున్ సరోవరమున్.

క. కని యాపద్మాకరమునఁ
దను పారెడునీరు ద్రావి తమసేనలుఁ దా
రును విశ్రమించి రానే
చనకము లగుతటులనీడ సైకతములన్. 31

వ. అట్లున్నయెడ. 32

1 యెయిదికొను. 2 యాఁదలకాఁడలచే. 3 క్రిగ్గా.

క. మాధుర్యంబుననధ్వని
విధ్యుక్తస్వరముతోడ విన నొప్పుటయున్
స్వాధ్యాయమునులు గాంచిన
నధ్యాపఠనంబు పుట్టె నయ్యాశ్రమమునన్. 33

క. ఊహించి యాశ్రమం బగు
నోహో యింత యొప్పునే సముచ్ఛ్రాయణమం
చాంపాంసడిభను లేసిం
దేహము లే కుండు సనుమతి సముత్థగు జై. 34

ఉ. అచ్చట సేనలన్నిలిపి యాశ్రమమంతనులం జూచు వేడుకన్
వచ్చిరి పాదచారు లయి వారు జనార్దనుఁ డేగుదెంచఁగా
లచ్చి తనూవిలాసమున లావు ఘనోన్నతధారణంబుచే
నచ్చపడంగఁ గాన్యపతి సముని యుద్ఘసమీరాభముమినిస్. 35

క. అరిగి [1]సభాంచాయ్యులనన్
బరిపాటి నమస్కరించి వదవడి నొంగం
దరమునఁ జేయునప్పలఁ
బరితోషము నొంది నిత్యసత్రప్రభృతులతోన్. 36

వ. వారును దీర్ఘనిగు. 37

క. మారింద్రి ంజనూయమునఁ
ప్రీతిం జేయఁగఁ బలంచి పిలుపం బనిచెన్
భూతలమునఁ గలన్నృపతి
వ్రాతంబుల మీఁదు నచగ బలఁనుము సచటికిన్. 38

మ. తులనాత్మజుఁడు నేనుదిగ్విజయముం జేయంగ డాయంగదున్
బ్రతిపిరప్రకటంబు డంబు మయిఁ గప్పం బొప్పనం దీక యే

1 యచటిమునివరులకు.

కత మాడం గలరే నరేశ్వరశిరోగర్వంబు సర్వంబుఁ బా
పితి మీశానవరప్రసాదమున మాపెం పెల్లెడం జెల్లఁగన్.

క. అనుటయు వారందఱు హం
సునితో నిట్లనిరి రాజసూయమునకు మీ
జనకుఁడు చోడఁగినఁ జాలును
మునుముట్టిన వత్తు మిందు మోసము గలదే. 40

మ. అనినం దమ్మునితో జనార్దనునితో హంసుండు సంతోషమొం
ది నిజేచ్ఛం జనుచోటఁ బుష్కరసరస్తీరోత్తరారణ్యపా
వనభూమిం బరమోపవేశమున దుర్వాసోమునీంద్రుండు శి
ష్యనికాయంబుఁ బ్రబోధసిద్ధిఁ జనఁ జేయన్ సాయమ్ముతోఁ జిరన్.

హంసడిభకులు దుర్వాసుని నవమానించుట.

ఆ. కావిచీరముసుఁగు కచ్ఛడంబును జూచి
బోడతలయు నిడుదబొట్టుఁ జూచి
గోచితోడి పొడుపుఁగోలయుఁ జిక్కంబుఁ
గట్టియున్న బుఱ్ఱకాయఁ జూచి. 42

వ. డాయం బోయి హంసడిభకు లతనితో నిట్లనిరి. 43

క. మిడికెడు పెదవులు ప్రేళులు
మడిచెడు కనుదోయి మొగిడి మూగుచునఁ గనున్
పెడవీఁగ యొడలు చేసెడు
కడపల జపమునకు నేఁడు గలదో లేదో. 44

వ. అని పలికి యతఁడు పలుక కుండం బదపలోన. 45

చ. తిరిసినకూడు దెచ్చి నలుదిక్కులబోడలు దిండి పట్టఁగా
బెరిగినపొట్టతోడ నొకపేటపయిం దొర పోల నెవ్వరిన్

సరకు గొనంబసుపట్టుకొని చాఁగఱ గొన్న బలేగొఱుగూఁడ
క్రూరిబలుమోపుమోచునయగాదితనం[1]బది యుట్టిగట్టినన్.

తే. బాంధవులఁ బాసి తమయిల్లుపట్టు విడిచి
తల్లిదండ్రులు నగవఁ గైతనముతోడ
బోడతలలు గాఁ బడసిరిపొమ్మన నెల్ల
నీనిమాటలచేఁ గదా నెట్టుపడిరి. 47

చ. ఎఱుఁగవు గాక లోకమున నెవ్వరికైనను మేలు సేయఁగా
నోఱపగు నాశ్రమంబున సమున్నత మైనగృహస్థధర్మముం
బఱగడ వైచి కోచిగొని పాఱెడుపోల్కను ముక్తి గల్గునే
పఱిగల నేఱిన న్గొలుచు పాఁతఱికిం గలదే ఫలంబుగన్.

వ. అని పలుకుచు నయ్యెనుపురుడు సమ్మహామునిఁ గిట్టనిరి. 49

సీ. [2]అఱుపనగుఱుకతో నాశ్రమం బిది మెచ్చి
[3]త్రిదిగాక గృహమేధ మేల యుక్తి
వేపదంబునఁ బొందె దిందు మూఢుండవు
కాక సంసారసౌఖ్యంబు మాని
కఱపె దిట్టున్న కొండఱకు నారకపాత
కీలంబుఁ దగునె నాఁ జెడ్డవాఁడు
నీనెయ్య చేతిక వెస లిచ్చి నసుమాట
నిజముగా నిచ్చోట నిన్ను నంప

తే. నాటలు లే నని తలఁ తేని నున్న వార
మేము గృహిణి గాఁ బంచయజ్ఞోచ్చఁ గలిగి
నాకసుఖ మొందు మిప్పుడు ప్రాణంబుల నుండఁ
దలఁచెదేని నాప్రుసు జహ్నసుఁడు గలఁగి. 50

1 దిగవుట్టి. 2 అలవడ. 3 తేకగ.

క. భాస్కరనిభుఁ డగుమునికి స
మస్కారము చేసి నృపకుమారులతోఁ జే
జస్కారము లగునె మాన్యా
వస్కంద శ్రుతికఠోరవచనము లనుచున్. 51

క. న్యాయము దప్పకుండుఁ పురు
షాయుషజీవికయు లౌకికాచారము ని
శ్శ్రేయససిద్ధియుఁ జెడు యతి
నాయకదూషణము చేసినను మనుజులకున్. 52

శా. నాల్గుం జెల్లెడి బ్రహ్మచారిగృహివానప్రస్థయత్యాశ్రమం
బు ల్గైవల్యవివిధము లంతిమపదంబుం జేయుచుం ద్రిష్టపీ
ర ల్గోపించినసంతసించఁ జెసుమీ రయ్యాప్పులందిష్టులై
మే ల్గీ డాడక పిరఁ జేరి మనుఁడే మీమీకుప్రాప్తిగన్.

గీ. చెలిమి మీతోడఁ జేయుట వెట్టితనము
దానఁ గీ డెంతపుట్టినఁ దగిలె నాకు
ననుభవింపక పోవునే యక్కటకట!
వరుగుతో బీఁగరయు నెండవలసినట్లు. 54

చ. గురువులు సెప్పరే చదువుఁ గొంతవివేకము మిమ్ముఁ జేరదే
తెరువునఁ బోక నేఁ డిది మదీయమనోవ్యథఁ జేసెఁ బిమ్మటన్
హరుఁ డుపదేశ మిచ్చినదియంతయుఁ గాలబలంబునన్ మహా
పురుషుల కెగ్గుసేయఁ దలపోయఁగ వారు సమాపోయుఁ బాపష్టు.

గీ. పాయఁ దగు మిమ్ముఁ గనుమారిఁ బడఁ బోసంగు
విషము ద్రావుట యోగ్యంబు పెళ్ళి లోన

మునుఁగు టుచితంబు మీరెల్లఁ గనుఁగొనంగ
నాత్మ విషయంబు చను నాకు ననుచు నడలి. 56

క. అలనడుమనే రాజాలయుం
డులువతనము విసుము యతులతో సతులమతుల్
గలుషించుట చిత్తము నోఁ
బలుకుట బాంధవులుఁ బాపు బ్రదుకుతలంపే. 57

వ. అనుచుండ నమ్మునీంద్రుండు. 58

క. కరుణయుఁ గోపముఁ గనుఁగవ
నొరయుఁగ నొక[1]చంటఁ బాలు నొక[2]చంటను నె
త్తురుఁ గురియుగతి జనార్దను
ధరణీశసుతద్వయంబుఁ దప్పక చూచెన్. 59

గీ. చూచి యిట్లను భూపాలసుతులతోడ
నన్నుఁ గనలించి బ్రదుకఁ గన్నారు లేరు
పాలిసితిరి పాలిసిరి పే పొంపు తొలఁగి
బమ్ము పరికొనుకోసంబు ద్రింగికొంటి. 60

వ. అని యిట్లనిన. 61

ఆ. చక్రధరుఁడు బారిసమర నున్నాఁడు మి
మ్మింక వేట కోప మేల నాకు
తెలుఁగు మాట నెఱుపు దిని చచ్చువానికి
విషము పెట్టువాఁడు పెట్టినాఁడు. 62

క. అనుచుఁ గదలి పోవచ్చిన
ననుమానము మాని హంసుఁ డమ్మునిఁ జేప

1, 2 కంట.

ట్టినచంద మేమి చెప్పుడుఁ
బనికిన కాలోరగంబుఁ బట్టుట దోఁచెన్. 63

వ. ఇట్లు పట్టికొని. 64

శా. తాను న్నిక్కము పెద్దవాఁడు బలె సీతం డిట్టఁడీ నక్కఁబ
గ్గానం బట్టినయట్లు బిట్టు బిగియంగా నెంతసేపైన ని
చ్చోఁచుసుండక్ సమకూడునే మనసు సంతోషించు సన్మానికా
పీనంబుక్ నృపుఁ డాజనార్దనుఁ డుపచ్ఛింపంగఁ గ్రౌర్యంబునన్.

ఆ. కలఁగి కన్నవారు కన్నదిక్కునఁ బాఱి
పోయి రెల్లయతులు బోగుమిగులఁ
గినుక యడర సన్నగిల్లినయెలుఁగుతో
నమ్మునీంద్రుఁ డిట్టు లనియె మఱియు. 66

గీ. చేయఁ దగనిది చెల్లఁ జేసితిరి మీరు
చెఱుప నోపుదు శాపంబుచేత నిమ్ము
నయిన యతి నైన నాకేల యాగ్రహంబు
దానవాంతకుఁ డిటమీఁదఁ దాన చెఱుచు. 67

మ. సకలోద్యోగకృతానుబన్ధుఁడు జరాసంధుండు మాగధుండు మా
కకలంకుం డతఁ డాశ్రమస్థులను నాసీనవ్యసనం జేయుఁ దూ
రకపాయుంగలవాఁడు నేఁడు మిముఁ దావ్యాపాదులం జూచికొం
కక మీకింకిరికిం జెలంగినఁ దొలంగం బోఁడుఁ దద్దర్పముల్.

క. పో పొమ్మని పలుమాఱుం
గోపమ్మున హంసుఁ బలికి కొనియాడుటయుం
జేపట్టుట మెఱయఁ గృపా
నూపాపాంగుఁడు జనార్దనుని దీవించెన్. 69

క. శ్రీవల్లభుతోఁ సంగతి
గావుత నే వల్లి నీకుఁ గలుగు సుజనసం
భావితలోకాన్వయసుఖ
మీవృత్తాంతంబుఁ జెప్పు మీజననమునన్. 70

చ. అనునెడఁ గ్రమ్మఱంగినిసి హుంకృతిసేనాధిపుండుఁ దోడిదు
ర్మనుజులఁ గూడి దండములఁ గమండలముం బిసలంబుఁ జక్క
ముఱ్,మునుకొని పిండియుఱ్ యతులమ్ముం బగుసొమ్ములు
[1]గాల్చి కాల్చి క్రొ,వ్వునఁ గలుసట్టులయ్యెడఁ జప్పుల్గొనిపోయిరి
వేడ్కనూరికిన్. 71

క. వారిం గనుక సంతసంబుం
జేరి జనార్దనుఁడు వేగముఁ జెడి రకటకటా!
పీనుగుల నిధివినోదము
బూరింపఁగ మనుజకోటి వశమే యనుచున్. 72

వ. ఇట్లు పోయినయనసంరంభ. 73

శా. దుర్వారోద్ధమనోహసాహసము శైలే ధూమత్ప్రలాపంబు లం
గర్విదగ్ర్యమదింపుం గలిపా యతను లంతం జేర నేతేఁ నీ
నిర్వేదం బుడిగింప నచ్యుతుఁడు వో నిర్యాహాదుం దేంచు నా
దుర్వాసోమునిపుంగవుండు గనుఁ డేఁ దుఃఖాకులస్వాంతుఁడై.

క. మండఁగ మండఁగ నార్చిన
ఖండితవిపులములుఁ బ్రేతకోపనములుఱ్
దండములతుండములును గ
మండలుశకలములుఁ జూచి మునివరుఁ డోఁడన్. 75

1 గాల్చి క్రొవ్వనఱ్, గనుకటు లయ్యెడం జపులు గాఁ గొని.

గీ. మురవిరోధిముందట నిట మోపు గట్టి
తేరఁ బంచి సహస్రయతిప్రవరులు
తోడ రా[1]నెండ దాఁకిన నీడచోట
నిలిచి నిలిచి యహోరాత్రనిగ్రమమున. 76

వ. రేపకడ. 77

గీ. ద్వారకోపశల్యం బటు చేరి యొక్క-
కొలన వార్చి దుంద్వసుఁడు గూడ నప్పు
యతులముందట నరుదెంచి యాపపేంద్రుఁ
డాడుచున్న సుధర్మాసభాంతికమున. 78

క. అలుప్రుడుగావిముసుంగును
విఱిగినపండంబుఁ దునిసి ప్రేలెడుగోచిం
బఱి[2]యులయినకరకమునయు
చుఱుకులఁ జూఁడెడి లెఱింగుమూప్రులతోడను. 79

ఉ. వాకిట నిల్చె లోన యదువల్లభుఁ డాపసనుండె గోళముం
గైకొని సాత్యకిం గడనఁ గాంను గేల నమర్చి చిన్నుచుక్
లోకులుసుం గుమారులును లోనుగ నుద్ధుల నుద్ధుల వినో
దైకపరాయణుండును ననేకవిధంబులఁ జుట్టు యూడఁగన్.

చ. అవసరమైన నచ్చిపణిహారులు దోడ్కొ నిపిలెసఁబొచ్చియూ
దవకులపారిజాతము సుదంచితగోళవినోదమానితుఁ
నవవికచారవిందనయనద్యుతిలీలలఁ గాంచి రాయతి
ప్రవరులుపూర్వజన్మకృతభాగ్యఫలంబునుబోలెనుండఁగన్.

మ. వసుదేవాత్మజుఁడుం గనుంగొనియెదుర్వాసఃపరివ్రాడ్విభుక్
రసనారూపకలాపశాపవచనప్రారంభసంభావితుఁ

1 నేర కంతంత. 2 యయినకపుండలమును.

వ్యసనవ్యాప్తరిరంసహంసడిభకవ్యాళీవ్యథావ్యాకులో
ల్లసనున్ వేషవిశేషఘోషవిషయోల్లాసాద్భుతభ్రాంతటిన్.

ఉ. అంతకుమున్న యాదవు లపాయభయంబున నాసనాదిపూ
జాంతర మాచరింపు మని యంతట నంతట రా మురారి య
త్యంతవినీతుఁడై యతికి సంయ్యుపచారము లెల్లఁ జేసి వి
శ్రాంతి యొసర్చె నర్హపరిచర్యలఁ దక్కినభిక్షుకోటికిన్. 83

వ. అట్లు సకలయతిప్రతతికిని యథోచితోపచారంబు లాచరించి
వాసుదేవుండు దుర్వాసునితో ని ట్లనియె. 84

శా. ఈరూపంబున సంస్కృతిం దోఱఁగి మీ రేచింతలం జెంతలం
జేరం గోరక యూర కున్న నిటు విచ్చేయంగఁ జేయం గడుం
బారం జేరినవంతయుం గలిగనే బాలార్కబింబంబులో
నారం గూరినయంధకార మన నాహా సాహసం బెట్టిదో

ఉ. ఆసలఁ ద్రుంపి పెట్టి హృదయంబు నకుం గొనుచు యోగవాసనా
భ్యాసపురీతి గాఁచుటను నాగమపాఠకముం బగిల్చి యా
రహస్యవిహారపమత్కృతాగతి ప్రభాకశోభ్యసుఁ బజ్జలంబు ద్రుంచఁ
బోసిన సిద్ధిరీతి మది పొందియుఁ బొందనియట్లు యూఱడించెన్.

చ. మఱిసినఁ గత్తరించి మదమానములం[1]జూఱవుచ్చి మెచ్చుఁజాఁ
గఱి గొని క్రోధకామముల గండడఁగించి పరోపకారమున్
జఱిఁ బడఁ ద్రోచి వాచఁపుంచట్టులు వాపి తొలంగి చిత్తముం
జఱపడి యున్నసీను నొకచక్కటి నెక్కటి పేడఁ గట్టెనే.

గీ. కలుగుటను మీరు విచ్చేయుకారణమున
సంతిగము లేదు మీరుమాట్లినయములను

---

1 జూఱువుచ్చి.

నేమి కార్యంబు గలిగెనో యెఱుఁగ రాదు
తెలుపవే నాకు నిర్మలధీనిధాన. 88

క. అనుటయు భగభగ మండుచు
కనుఁగవతో నొడల నడరుకంపముతో న
ట్టినసిట్టూర్పులతో మొగ
మునఁ దనికిన కెంపుతోడ మునిపతి గసరుచున్. 89

వ. తదనంతరంబ యంతరంగంబు కొంత సంతరించికొని మునీంద్రుఁడు
నారాయణున కిట్లనియె. 90

దుర్వాసుఁడు హంసడిభకులదుర్నయంబు కృష్ణునకు నెఱింగించుట.

మ. తగునే యింత మదోద్ధతిం దలఁపఁ ద్రైలోక్యప్రభుండైన నీ
వు గదా దానవదైత్యరాక్షసుల నిర్మూలంబుఁ జేయంగఁ జూపు రూ
పగు దైవంబు గదాధరుండ సుజనవ్యాపారపారంగమా
ర్గాగమావృత్తి మఱుంగనేల వినవే తత్త్వంబు తెల్లంబుగన్.

శా. ఏఁ గాదే నడ[1]తుం జతుర్ముఖునితో నింద్రాదిదిక్పాలురన్
మూఁకంబాఱఁగ భవత్పదాబ్జములకున్ మ్రొక్కంగఁ జేసున్న యే
నాఁగన్ వచ్చియు నాఁగఁజాలని ప్రతాపాటోపవిక్షేపసం
దాఁగం బోయి తలంచి వానియెదురన్ దాఁగంగ నీకేటికిన్.

ఉ. ప్రాఁతలమే మునీశ్వరుల బాములఁ బొందక యున్న నాఁట[2]సి
చేఁతలు గంటి[3]మిందఱను జిత్తముల న్వెలిఁబోవఁ జూచినా[4]లం
బూఁతల నీవ యొండుపలుపోఁతలు లేకలు మమ్ము నెన్నఁగా
లాఁతులఁ గాఁ దలంపకు నలంపకు చాల నలంగియుండఁగన్.

వ. అని మఱియును. 94

1 వం. 2 విచ్చేఁతలు. 3 మింతటికి. 4, 5 లం.

సీ. ఏ నెఱుంగుదు నిన్ను నేల నాతోఁ జనే
   కోపపూరుషులు బ్రహ్మవేత్త లెఱుఁగు
రూపు రూపులలోని రూపుఁ దోఁపురూపు
   చక్కని రూపు నీరూపు నూపి
వేదాంతముల నైన వెదకి గందని రూపు
   విజ్ఞానరూప మైన వెలయురూపు
తేజ మైశ్వర్యంబుఁ దెలుపఁ జాలని రూపు
   ప్రణవరూపంబు గాఁ బరగురూపు
తే. పంచభూతసుధాకరభాస్కరాత్మ
రూప మగురూపు నీరూపు రుచిరరూప
మొఱఁగదవె మాకు ప్రేక్షలతో మొదలు నాంచి
చు ట్టెఱుఁగువారి గాకులు సేయు నేల. 95

క. మానుం బుణ్యము చాలమిఁ
గాకేము జగత్త్రయంబు గావం బ్రోవం
గైకొన్న నీవు సకలవి
వేకవి మూడమతిఖ మెఱుఁగ వ మంగళమఖనా. 96

క. అంభోజనాభ నరపతి
డింభులు భువనమున హంసడిభకు లనఁగ
జృంభితు లయి యున్న కపా
లంభించిరి కాసలోఁ జలంబున మమ్మున్. 97

ఆ. హంసపరమహంసు లగునీయుతీంద్రుల
పేరు నైన లేక పెట్టి వరిగ
హంసుఁ డాత్మనామమాయు లని కానోపుఁ
బట్టి మమ్ముఁ జాల భంగపఱచు. 98

క. ననకుఁగొనరు సుజనులను
గురుశక్తిని భీష్మబాహ్లీకులఁ గైకొనరు
ద్ధురత జరాసంధుని పెర
వరిగా మెచ్చుదు మహేశవరగర్వమునన్. 99

తే. హంసడిభకులచేత నీయతులు నేముఁ
బడినపాటులు వేఱ చెప్పంగ నేల
కమలలోచన ముంజేతికంకణమున
కద్ద మేటికి నీసొమ్ము లరయుఁ డిదె. 100

వ. అనుచుం బుండరీకాక్షుముందటం దమ తెచ్చినభగ్నవస్తు
సముదయభాండంబు విచ్చి చూపి యిట్లనిరి. 101

సీ. ఈకమండలుపఙ్క్తి నెటు చూడు నిట్లు త
త్తాపసహస్తంబులు వగుల కున్న
నీదండనివహంబు నెటు చూడు నిట్లు త
ద్ధూర్తహస్తంబులు దునియ కున్న
నీవల్కలవ్రాత మెటు చూడు నిట్లు త
త్కపటచర్మంబులు గాల కున్న
నీశిక్యసముదాయ మెటు చూడు నిట్లు త
ద్వేషణాంత్రంబులు ద్రెవ్వ కున్న
తే. నకట మోమోట లేక తా రంత చేసి
బ్రదికి పోయిరె పులి పేదపడినఁ బసుల
[1]వాండ్రె యెక్కుడి పనుకత వచ్చు నాదు
మునులలోపల నాలుక ముట్లు విఱిగె. 102

1 వాండ్రె వెక్కుడి రను.

తే. వలదు బ్రాహ్మణ క్షత్త్రియ వైశ్య శూద్ర
జాతు లాత్మకులోచితాచారపథము
నడప నాహంసడిభకు లేనాఁట నేడి
నడపి రది చెల్లుఁ గాక నర్మముల కెల్ల. 103

క. మా కేది దిక్కుఁ జెపుమా
లోకంబులు మూఁడు నింతలో నే మగునో
నీకడు పట సర్వంబును
జేకొనవే దుష్టశిక్ష చేసి మురారీ. 104

చ. అనిన యతిం గనుంగొని మురాంతకుఁ డిట్లనుఁ బెప్పుచేసితం
గినియనుమయ్యమిమ్మొకఁడుకేసునఁ బెట్టెడువాఁడు లేఁడయుం
దని పరికింప నైతి విను మాధరణీశకుమారధూర్తులం
దుని మెప నింతలో నగలఁ దూలఁగసాత్యకితోడుసంయమీ.

క. ఎఱిఁగి యెఱిఁగి నీముందర
నఱిగోడ్డెము చేసి పోయి రది గైకొనరే
లేఱఁ గయినహంసడిభకులు
కొఱవిం దల బఱికికొన్న [1]కోఱడులు గారే. 106

క. హంసుఁడను వర మిచ్చె వాణీ
వరవరుణాదికబేరసురపతివైవస్వతు లి
త్తురు గాక నీవు గినిసిన
వరములగిరములను బ్రదుకువారే కుమతుల్. 107

క. కలఁడను జరాసంధుఁడను వా
రలకుం జెలికాఁడు నిష్ఠురభుజాపరిఘుం

1 కొడుకులు.

డలఘుబలుఁడు సేనలతోఁ
గలయకమును వారిఁ జంపఁ గలవాఁడఁ జుమీ. 108

చ. ఎద్రిచినకాలపాకమున నీగతి నీమదిఁ గ్రోధవహ్నికం
బద్రిచినవాఁడ మన్నిశితబాణపరంపర నైన నిక్కముల్
విద్రుపఁగఁ బత్ఫలంబులచవిం జరితార్థులుగా నొరింపుం
జద్రుపలు చేయఁ బత్సలుల చేతులఁ గానుకలంబువాతులన్.

చ. అనిన మునీంద్రుఁ డెంతయును బ్రియంబున సత్పుండరీకలో
చన కమలాసనాదిసురసంఘశరణ్యపదాంబుజా జనా
ర్దన దనుజాంతకా కలితచక్ర త్రిణయనమిత్ర సంస్తుతిం దనిచే
నిను ననిశంబునన్నుఁ గృపనక్కఁటని కాపుము దీననాథుఁడన్.

వ. అద్దేవదేవుం డిట్లనియె. 111

క. ఏమే నేమే నాడివిన
నామాటల కెగ్గుగా మనంబున యతిచూ
డామణివి నీవు దలఁపకు
స్వామీ మన్నింప వలయు సైరణతోడన్. 112

క. దానము ధర్మము దత్త్వ
జ్ఞానము సత్యంబు యశము శాంతపుణ్యసో
పానము లయినవి నయినఁ
దానకదా యతుల కది ప్రధానము దలఁపన్. 113

క. అని వేఁడికొని యతీంద్రులఁ
దనగృహమున నారగింపఁ దామోదరుఁ డిం
పునఁ బ్రార్థించిన నేమియు
ననుమానము లేక వారు నొగ్గా కనినన్. 114

తే. అలవరించి చతుర్విధాహారములను
దృష్టి చేసి దుకూలముల్ ద్రుంచి త్రుంచి
కట్టి నిచ్చిన యతులును గమలనాభు
నీడఁ గొని మున్ను వచ్చినజాడఁ జనిరి. 115

క. విచ్చలవిడి నాదార్వాసుం
డచ్చోటన నిట్లు సంతతానందపదం
బిచ్చెఁ దలంచుచు నారదుఁ
డచ్చెరువుఁ జెలికాఁడు గాఁ ము లెంతయుఁ దలఁచెన్. 116

వ. హంసడిభకుల వధంబంతయుఁ జూచుచుండెఁ దదనంతరంబ. 117

ఉ. శ్రీపతిఁ గ్రొవ్వి హంసడిభకుల్ సభకుం జని రాజ్యగౌరవో
దాపుని బ్రహ్మదత్తుఁ బితృతంత్రిఁగ నుంగొని రాజసూయముల్
దీపితిఁ జేసి మిక్కుటముగ దిగ్విజయంబు బోనరించి యజ్ఞసం
భారము లెల్లఁ జేర్చుమని బాహుబలంబుఁ జలంబుఁ జెప్పినన్.

క. అతఁ డట్లఁ గాకనుటయు న
న్నృపసుతులు యాగ నాజనార్థమునను ధరిత్రీ
పతినుతులను పతిపాతునగఁ
జతురతఁ బోక నపారజన్యమునన్. 119

గీ. రాజసూయంబు చేయు నే రాజు వలన
నాతనికి రాజు లరిగొల్ప రయము గాని
నిర్వహింపఁడు నన మెచ్చ నేఁడు నేము
లోపు సేయుమనె ధర యింగలాలపుట్ట. 120

వ. అని గొట్టినిన. 121

చ. ఇదె మనయొక్క మానము ధరాధిపకోటుల బరిమార్చి పేర్చి స
ద్గతతపసామ్యఁ బైనజమువగ్గి తనూజుఁడు సంగరంబులో

సరిసరిఁ బోరియుం బిడిసిఁ జాలక [illegible] నా
పరబలభీష్ము భీష్మఁ బెటిపి [illegible] పోనులన్.

మ. కుటిలనీరాగ్రణి [illegible] నె
న్వయుఁ జూపంగ నలంతుల [illegible]
కను భీమం గడి [illegible] లో
సరియాడ్డై యురి మింపిఁ బట్టు [illegible] నే.

సీ. నరకాసురప్రాణనాళ [illegible]
[1]రణకేళి నలకేళి [illegible] జా [illegible]
గంస [illegible] మల [2] [illegible]
తన మేలు [illegible] నొ [illegible]
జాణూర ముష్టిక [illegible]
నాలంబులో [illegible]
మురహాయ గ్రీ [illegible]
నా [3] [illegible] లఁగఁ [illegible]

తే. నీరరససార [4]కాసా [illegible]
విష్ణు [illegible] నతని [illegible] గ్ర [illegible]
ద్వారకా నిన [illegible] మునను [illegible]
పాఱ [illegible] తమ [illegible]. 124

మ. నిలువం జాలుదురే [illegible] లో
జ్వలవేషంబు హాల [illegible]
ప్రళయాంభోధ [illegible] గా
బలభద్రుం డతిరౌద్ర [illegible] ప్ర [illegible] సుల్.

---

1 నలకేళిననమున గలపు [illegible]. 2 [illegible]. 3 [illegible].
4 సాకార.

మ. వికలవ్యూహవిధావిహస్తభటమై విధ్వస్తమాతంగమై
శకలీభూతశతాంగమై శరఘటాశల్యాయమానాశ్వమై
సికతాసేతువు నిమ్నగారయముచేఁ జిందైనచందంబున సా
త్యకిచేతం బడుశత్రుసంఘము పరాధైన్యంబు సైన్యంబునన్. 127

వ. అదియునుం గాక.

ఉ. చేసినవారు మీరు గడుఁ జెట్టతనం బది యోర్వ లేక సు
రాసురుఁడైన వాసుదేవుఁగని వైరము తోరము చేసినాఁడు స
న్యాసులఁ గూడికొంచుఁ జని యంతయును గడత్రెవ్వి మీ
రుండక, గాసిలియుండు యాదవనికాయము వైఁ బడు
రాజసూయమున్. 128

క. మును చేసిన వైరంబును
ముని చేసిన వైరమును మిమ్ముం బడవక పౌ
రుష వైదేశికుఁ డగుచి
త్రునిచే నివ్వార్త వింటి భోజనవేళన్. 129

క. ఒప్పగునో తప్పగునో
యిప్పటికిం దోఁచుకార్య మిది నృపతులకుం
జెప్పవలె నాప్తమంత్రులు
చొప్పగునే మనకు రాజసూయము చేయన్. 130

చ. అనుటయు హంసుఁడిట్లను జనార్దనుతో ముదిజ దుర్భిక్షాసం
డనఁ బనిలేదు బాహ్లికుఁడు నాతనికంటెను బంటునైన మ
ద్ఘనభుజశక్తికిం దరము గాదు పలంకిక వచ్చి భీముఁడుం
గనుఁగొన లేఁడు మద్ధనురకాండరవిచ్ఛవిచండకాండముల్.

మ. కలు ద్రావం బని పూని యాదవులు ఖడ్గాఖడ్గి [1] వాదింతు రే
కలఁగం బోలుట గాక పంతములకుం గంసారి సైరించినం
గలనం బ్రాణముతోన పట్టు నడు నింకన్ సాత్యకిం గిత్యకిన్
బలభద్రుం గిలభద్రు నాదియదుపుం జెప్పంగ నొప్పునప్పుం జామీ.

క. మనకు జరాసంధునకును
మనసులు గలసినవి ధర్మమయుఁ దాతం డే
పని గావనఁ డింక జనా
ర్దన యాదవసంగరమునకుఁ దడయక చనుమీ. 133

హంసడిభకులు జనార్దనుని యాదవసంగరమునకుఁ బిలుచుట.

క. చని యాజనార్దనుని చే
ఘన మగులవణంబు మనసుఁ గప్ప మెఱుఁగు మే
ఘనములును సరికి రా విటు
చనుదెమ్మను మాని యజ్ఞసమయంబునకును. 134

క. ఏనుత్తరంబు సెప్పిన
నీయాననము నీకుఁ జెలిమి నీతో మిగులం
జేయుట యొండన నేనన
నూయము తలంపు మను నీనుఁ గనినను. 135

మ. అనుచు న్వేడుకతోడ నిచ్చకొని యుద్యద్యాగముల్ యాజనా
ర్దనుఁడే తేరఁ దదంతరంగము [2] మునీంద్రత్రాణశ్రీసత్త్వగం
భను నేఁడల్లికసుంగొసం గలిగినం జాలుం గృతార్థుండఁబో
మ్మని చింతింపఁగ నాను నేఁడు విదపనాపత్తీర్థముల్ సార్థమున్.

సీ. యదుకులాంబుధిచంద్రు నానందమునఁ జూచు
రామాదిపీఠచకోరములలోన

1 బొటింతురే. 2 విచారంబార.

దనుజారిపారిజాతముఁ జేరి పొడగొన్న
    రాజన్యరాజకోశములలోన
వసుదేవసుతసరోవరములలో నోలాడి
    సనకాదిదివ్యహంసములలోన
గోపాలనవపుష్పగుచ్ఛంబు మూఁగిన
    పరిచారికాద్విరేఫములలోనఁ
తే. గలయఁ దొలుబామునోములు గలుగుఁగాన
సెలవు లేక జన్మంబులు చెడియె నాకు
మీఁద జన్మంబు గలుగ నిర్మించె నేని
కమలజాని పేరఁ బాపటికాలబొమ్మ. 137

సీ. నలినమ్ములో లేఁతవెన్నెలో యమృతమో
    కన్నులో చిఱునవ్వొ కనికరంబొ
గగనమో చుక్కలో గ్రహరాజబింబమో
    వక్షంబొ మౌక్తికావళియు మణియొ
తరఁగలో ఫేనమో తనుమండలమొ హ
    స్తములో శంఖంబొ సుదర్శనంబొ
తటములో కరికరంబులొ కుంకుమ [1]ప్రభయొ
    పదములో యూరులో పచ్చఁబట్టొ
ఆ. యనుచుఁ గన్నులార నాజగన్నాథునిఁ
గనుఁగొనంగ నేఁడు గలుగఁ గాన
తలఁపులోన మున్ను దలఁచినరూపంబు
పట్టువడుట జన్మఫలము గాదె. 138

1 మప్ర భా.

వ. అని వర్ణించుచుం జని ద్వారకానగరప్రవేశంబు చేసి యదు
వల్లభునగరివాకిట హయావతరణంబు చేసి తన రాక యెఱిం
గించి పుచ్చి యుద్ధవదేవుని యనుమతంబున సభామండపంబు
నకుం జని జనార్దనుండు. 139

మ. కనియెం గౌస్తుభరత్నభూషణు సలత్కర్పూరపాంసుళీ
వనితాచాలితతాళవృంతపవనవ్యాధూతచేలాంచలున్
మనుజాధీశకిరీటకోటిఘటితన్యస్తసింహాసనాం
కునిం దేజఃప్రసరప్రభాతతరణిం గోపాలచూడామణిన్.

సీ. బలభద్రుఁడును దాను భద్రపీఠంబునఁ
గదియ శైనేయుఁ డగ్రమున నెఱయ
దుర్వాసుఁడును నారదుండును రెండు ద
క్కులఁ దన కింపుగా గోష్ఠి సేయ
నుగ్రసేనుఁడు గౌరవోన్నతిఁ దనుఁ జేర
గంధర్వగానంబు గలసి పొలయ
నప్సరోగణనర్తనాడంబరముఁ జూచు
తనచేత సభ[1]నవధానము లడరఁ

తే. దనకునై వందిమాగధస్తవము నిగుడ
సామవేదులు దనయందు సారెఁ బలుకఁగ
దనవలన లోకు లానందధారఁ దేల
లీలఁ జేరోలగం బున్న నీలవర్ణు. 141

వ. కని కదియం బోయి తనపేరు చెప్పి నమస్కారంబు చేసి
బలదేవునకు నట్ల ప్రణమిల్లి యథోచితస్థానంబునం గూర్చు
న్న యనంతరంబ మురాంతకుం డతనితో నిట్లనియె. 142

1 మత.

గీ. అనఘ మీరాజు బ్రహ్మసత్త్వునకుఁ గుశల
మా నరేంద్రసమాత్యులు మాంసడిభటు
లధిక భవ్యులె వరములు మాదునిచేతఁ
గొన్నవారట కుశలంబు గొఱఁత గలదె. 143

క. మీజనకుఁడు శుభయుతుఁడే
రాజులు మిము గారవింతురా సుఖకరులే
భూజను లిపు డిచ్చోటఁ బ్ర
యోజనమా నీవు వచ్చునుద్యోగమునన్. 144

వ. అనుటయు నాజనార్దనుం డిట్లనియె. 145

క. అంతటను గుశలము, మా
కుం బగుమన్ననల, ప్రజలకుం బరిణామం
బిం దే వచ్చినపని గో
వింద యెఱిఁగింప కెఱుఁగవే విశ్వాత్మా. 146

క. లోపల వెలుపల వెలుపల
లోపలఁ గా నుండు సఖిలలోకంబులకున్
నీపరతత్త్వము చిత్రము
రూపము నై నీవు లేనిరూపము గలదే. 147

ఉ. ఉండుట తప్పు వారికడ నుండమి తప్పిట. రంక తప్పు, రా
కుండుట తప్పు, తప్పులకు నొప్పులకున్ గతి నీవ దేవ! యే
నొంటి నొకండనే, పలుక నోపక నేరక యుండఁ జేయుచున్
జెండితనంబుచేత నిసిజెంతలు వాటిడఁ జిత్త[1]మిప్పుడున్.

చ. అనుడు జనార్దనుం డను జనార్దనుతో విను దూతకృత్యముం
బనివడి పూని యేలికలప్రల్లద మైనను జెప్పఁ జెల్లుఁ ద

1 మె.

ప్పనిపలుకైనఁ బోలు వినఁ బంతము చెల్లదునచ్చి యింతదాఁ
చినగతి నింత మాటునడఁ జేసినఁగార్యము గాద నవ్వునే.

క. రావలదే పంచినపని
సేనలనుఁ బాముకాటు సేరఁ దుడిచినం
బోవుదు వారే మునిరో
నీవేలా దాఁచె దేమినేరమి నీకున్. 150

చ. అనుచు నతండు హంసడిభకౌనుమతంబున రాజసూయముక్
జనపతి సేయఁ బూని భుజసారమునన్ సమస్త రాజులన్
ధనములు చాలఁ దెండని సదంపడి దేనిగ యన్నచోటకన్
ననుఁబనిపంపె నిన్ను యుజనంబునమున్నిడి దేనిగాదుగాన్.

గీ. అప్పుడా హంసడిభకు లిట్లనిరి మనకు
లవణ మెంతేని సంబుగు యహానవ్యపేత
వేగ రమ్మను శౌరి నియ్యాగమునకు
నాప్రుడుం బని పూనితి దేవదేవ. 152

వ. అనుటయు వాసుదేవుండు రోసంబున మూర్ధాం [illegible]
సంబు చేసి యిట్లనియె 153

ఆ. రాజసూయకర్త బ్రహ్మాదత్తుండట్టి
రభస మెసఁగ హంసడిభకు లట్టి
చేయఁ బంచువాడు చెల్లఁబో లవణంబు
మోచువాఁడ కాక మురవిరోధి. 154

ఉ. అప్పన మెంత గానలె సహాంకరణంబు దోఅంగి యిచ్చినం
గప్పము సేర నేఁడు నోడికారితనంబున మోస పుచ్చఁగా
నుప్పులు దెత్తురే సమరయోగ్యతలంబున వైరికోటితో
నుప్పనఁబట్టి లాడునెడ నుప్పులు దెత్తురు గాక యాదవుల్.

వ. అని పలికి యాదవలోకంబు నాలోకించి. 156

మ. కలరా యింతటిపుణ్యులుర్వి యాదవులచేఁ గప్పంబు దెప్పింపఁగాఁ
గలరే రాజులు రాజులం దొడవుగాఁ గల్పించిరా కానులం
గలసంతంబులఁ జేసెనా కటకటా గౌరవ్యముం దేమిగాఁ
గలవారై యిటువంటి హంసడిభకుల్ గర్వాంధకారంబునన్.

వ. అనుటయు యాదవులు దమలోన. 158

గీ. హంసడిభకులు రాజసూయంబు సేయ
మనసు గప్పంబుఁ గొనిపోక మంచిమాట
నేఁడు [1]సారిసత్తుల సొమ్మనల్ వాఁడి చేసి
నోరివారను భూతేశుండు వారిఁ జెఱిచె. 159

ఉ. యాదవు లుబ్బుమోసఁగ ముందరికి పోలలు మోచకంకఁబో
రాదని హాలగనుపుంగోలు పనమ్మనగె రటుగాని యాగము
గాదట చేయ హంసడిభకక్షితిపాలకుమారులంచు నా
ద్విపల కేల బాగుబడి పెద్దలకింబునుఁ బెట్టుటింపుమన్. 160

తే. యనుచు సాంతఁ జయిత్రిసి యుపహాసింప
హరియుఁ గలకల నవ్వి జనార్దనుండు
వినఁగ నిట్టును నాఁ డేల వీరవరుల
సలుఁగు మొనఁ గాక కప్పంబు లడుగ నగునె. 161

క. అరిఁ గనవును నేఁడా ల్చిన
నరిగరము నాగేంద్రశయను డయునం జెదఁదే
యరిఁ దిరమై నవ్వుడుగుట
యరిది రమాకాభిలాషు లగుసృపతులనుట. 162

---

1 సారిసత్తుల.

మ. పెదకం బోయినతీవ కాలఁ దవిలెన్ వేయేల దుర్వాసుచే
మొదలన్ సంచకరంబు హంసడిభకోన్మూలక్రియాకేళికిం
గుదురై యున్నది పాటిగాక యిటమీఁదం జండకాండోదర
ప్రదరప్రాసరణాంబుదప్రకటశంపాకంపహుంకారముల్. 163

వ. వారలతో ని ట్లనుము. 164

ఆ. ఈశువరముచేత నెవ్వఁడే నిప్పాట
శూరుఁడైన దున్నఁ జూచి సక్క-
యొడలు గాల్చికొన్నవసువున మీఁరింత
లాపుమాట లాడ లజ్జ గాదె. 165

ఆ. హరిగదావిహార మల్లంతఁ దోఁచిన
వరము మిమ్ముఁ గావ వలఁతి యగునె
వెఱ్ఱివార పిడుగు వ్రేసినఁ దలటొప్పి
యాఁగునే వివేకశూన్యుల రదె. 166

క. అగునో కావో వరములు
డిగ విడువఁగ రాదు హంసడిభకులు నన్నున్
మొగరించినహరినయినను
జగ మెఱుఁగఁగఁ దోలి తమ్ముఁ జంపెద ననుమీ. 167

క. పరపగుమోహర మేర్పను
వెరవగుచో నెల్లి నేఁడు విడిసెద మధురా
పురమునఁ బ్రయాగమునఁ బు
ష్కరమునఁ దా రేర్చికొన్న కల నగు మాఁకున్. 168

మ. మొగవోటంబున నీవు వారియెదుటన్ ముఖ్యంబు యుద్ధం
బ కాఁ, దెగనాడన్ వెఱతేని సాత్యకి సమిద్ధీరుండు నీతోన

యేఁ, గి గుణగ్రాహులు గానితద్ధరణిభృత్కటాంతరంగంబు
లం, బగులన్నవ్వచుఁ గఠోరవీరవచనప్రాసప్రసారోద్ధతిన్.

వ. అని పలికి సాత్యకిం గనుంగొని నీవితనితోడ సాల్వనగరంబు
నకు హయారోహణుండవై సన్నాహంబు మెఱసి యొక్క
రుండవ చని మదీయవచనంబు లన్నియుఁ దద్రాజడింభ
కుల యెదురఁ బలికి కలను చెప్పి రమ్మని వీడుకొల్పిన. 170

సాత్యకి సాల్వనగరమునకుఁ బోవుట.

ఉ. వేడ్కఁ బ్రణామపూర్వముగ విశ్వజగజ్జనకున్ జనార్దనున్
వీడ్కొని యాజనార్దనుఁడు వేగమ కూడఁగ రా సరాతులీ
మాడ్కి మహోద్ధతిం జనియె మానవశౌర్యమునం జోడుం గ్గైదువుం
జూడ్కికిఁ దోఁప శౌరియనుజుం డరిగెం దురగాధిరూఢుఁడై.

సీ. చని సాళ్వపురము చొచ్చి నరేంద్రసదన
మందిరద్వారంబునందు హయము
నవతరించి జనార్దనాంతఃప్రవేశంబు
మున్నుగా వారికిఁ దన్ను శౌరి
పుత్తెంచుటయుఁ జెప్ప బుచ్చి నాతం డట్లు
చేసి యర్థాసనాసీనుఁ డైన
పిదప రప్పించినఁ బెంపుతో సాత్యకి
యాజనార్దనుఁ డున్న యాసనంబు

తే. నందుఁ గూర్చున్న దప్పక హంసుఁ డతని
యాసనంబు విలోకించి యామనోజ్ఞ
భీషణం బగు వేషంబు డింభకావ
హిత్థరోషంబుఁ గనుఁగొని యిట్టు లనిరి. 172

మ. ఇతఁడే సాత్యకి యిమ్మహాభుజాబలం బెల్లప్పుడుం జెప్పఁగా
శ్రుతిపర్వం బగు నేఁడు గంటిమిగదా శూరుండుధీరుండు సు
వ్రతుఁ డౌదార్యసమన్వితుం డఖిలశాస్త్రజ్ఞుండు శస్త్రక్రమా
ర్జితసారుండనుమాటలన్ని యుఁదగుం జిత్తంబుదాత్తంబగున్.

వ. అనుటయు జనార్దనుండు. 174

క. హారిదక్షిణభుజము సమి
ద్ధురంధరుఁడు నయవిహారదోహాలి హాలికిం
బరమాప్తుఁడు సకలకళా
పరిణతుఁ [1]డీతం డలంతిపని వచ్చునటే. 175

వ. అనుటయు హంసుండు సాత్యకితో నిట్లనియె. 176

గీ. కంసవైరికిఁ గుశలమే కామపాలు
నకుఁ బ్రమోదంబె యాదవులకు సుఖంబె
యుగ్రసేనుండు మొదలుగా నున్న సాత్వ
తులకు నెల్లను సేమమే దురితదూర. 177

క. అనవుడు సాత్యకి మోమునఁ
గొనసాగని తెలివి దోఁపఁ గుశలము నీచె
ప్పినవారి కెల్ల ననుటయు
ననియె జనార్దనునితోడ హంసుఁడు పిదపన్. 178

శా. కంటే శౌరి నతండు నీపలుకు లాకర్ణించనే క్రమ్మఱన్
వింటే తద్వచనంబు చెప్పుమనుడు న్విప్రోత్తముం డిట్లనున్
గంటిన్ గంటి దయానిధిన్ గుణనిధిన్ గారుణ్యపాథోనిధిం
గంటిన్నమ్మికఁ దమ్మికంటిఁ గొలుసంగంటం గృతార్థుండనై.

1 డకలంకి రాచపని నచ్చునటే.

చ. అవిరళరత్నసూత్నకనకాసనపూర్వమహీధరంబుపై
సునవికచారవిందరుచి నవ్వెడుకన్నులచాయ చుక్కలన్
దివియలమాయఁ జేయునలుదిక్కుల మ్రొక్కుల పేరమోపు
య్యాదవనకరోత్కైరసంబులకతంబునఁగంటిమి రారిభాస్కరున్.

సీ. ఉరముకౌస్తుభరత్న ముదయాద్రితటమునఁ
బొడతెంచుకలువల[1]బోటుబోటు
శిరముకిరీటంబు సురగిరినెత్తాన
రాజిల్లునగలింటి రాజు రాజు
కటిపచ్చఁబట్టు దిగ్దంతికుంభస్థలిఁ
జూపట్టురేగుండ జోడుజోడు
చేతిశంఖంబు గర్జితగజేంద్రముకేలఁ
బరగువెన్నెలపూవుబంతిబంతి
తే. గ్రమ్మ కాలువులలోనఁ దేజోమయంబు సేయ
మౌక్తికవితానమునుసభామండపమున
సత్యభామాసఖీకటాక్షములగములఁ
జూఱగొనుచున్న దేవకీసుతునిఁ గంటి. 181

మ. కని యద్దేవునితోడ వేడబమునం గప్పంబు గార్యంబుగా
నను బుత్తెంచుటఁ జెప్ప నోడితి జగన్నాథుండు నీ వింపు న
చ్చిన కావ్యం బెఱిఁగింపు మన్న పిదపం జెప్పంగ నోరాడె న
వ్వనిరా రెవ్వరు లేరు నాయకులకా వాక్రువ్వ నింకేటికిన్.

వ. ఏ నప్పురుషోత్తము నుప్పు గప్పం బడిగిన నుప్పు దత్తం బెప్పు
డెప్పు డప్పార్థివపుంభవ్యయంబుం జూతునో యుచటం బెగు

1 బోఁటిబోఁటి.

జ్ఞాతునో యనుచుండి వెండియుం గొండొక నవ్వి
యవ్విభుండు నారదుతోడ మాట లాడుచు నామాటల
యెడ ననాదరంబు చేసె నవ్వాసుదేవుండు దార్వ్యాసుతో
వినోదంబుగాఁ గొందఱు యతీశ్వరులకు వాదు వేయించి
బ్రహ్మతత్త్వనిర్ణయంబునకు వెఱవక వారిచేత నుత్తరంబు
లిప్పించుచు నుండె నట్టియెడ నాతలంపున. 183

గీ. అకట నేరనివాఁ డైరి హంసడిభకు
లేమిగా నిందుఁ బుత్తెంచి రేనివేల
వచ్చి పీఱేఁడి నైతి నివ్వాసుదేవుఁ
డేఱి చూడ రాదని చాల డిగులు గుడిచి. 184

క. మానితిఁ బని యామాటలు
మాని తిరుగుఁ డింక మీరు మనమాటలకుం
బూని పఱుమాట లాడఁగ
శైనేయుఁడు వచ్చెఁ దాన చాలుం బనికిన్. 185

క. అనుటయు హంసుఁడు గమగమఁ
గనలి మదిం జెలుపు విడిచి కాలువఁ బోగడం
జను నే పీనికి నని యి
ట్లను ననుమానింప కాజనార్దనుతోడన్. 186

శా. ఓరి బ్రాహ్మణధూర్త నాయెదుర నోహోసాహసం బెట్టిదో
వైరింగోరి నుతించుమాట లెటుగా వచ్చెం గృతఘ్నా యిదిన్
నో రే యెవ్వరి కెవ్వరయ్యెదరు నిన్నుం బెంచి మన్నించినన్
గారామై యిటు చేసితే తొలఁగు మింకం జాలునీ కార్యముల్.

మ. నిను రప్పింపక మున్న వేగపడి పూనెన్ శార్ఙ్గకౌమోదకీ
వనమాలాంబుజచక్రభూమికలు దైవారంబు పాయించి నే
లిననాగాయుధలచేత యాదవుల నోలిం గొల్చి తూల్పుండఁగాఁ
బనిచెం గేశవుఁ డైంద్రజాలికగతిం బ్రాంతిన్యసీకంతటన్.

చ. పిఱికివి గాక నీవు నొకప్రగ్గడవై సభ లుంచుభంగి ము
న్నలుఁగనివాఁడవై భ్రమసియుద్వరియుండక నేమిమాటలో
యుఱవితి వారిజం కెనల కచ్చుటఁ ద్రోసడి వచ్చి యిచ్చటం
[1]గఱివఁగ వచ్చునే బలిమి గాడిదకుం బులితోలు గప్పినన్.

శా. నా కీత్రమ్ముఁడు ఖడ్గముం గలుగఁగాఁ నాకేశుఁడేకా సాటియే
లోకంబుల్ పదునాలుగుల్ గెలుతుఁ గల్లోలానిలాలోలవే
లాకూపారముపారముం గనియుఁ జేయుం జాలినన్ బర్వరకం
గైకొందున్ యదువృష్ణిభోజనృపసంఘధ్వంసనాపాటవ స్ఫూ.

క. మాపట్టణమున నుండక
పో పో నినుఁ జంప రాదు పోతువువాఁ డై
భూపాలకుసిరి మ్రింగితి
పాపాత్మా చుట్టు నుతి వగవారలనున్. 191

వ. అని పలికి సాత్యకిం గనుంగొని. 192

గీ ఓరి యాదవ కష్టాత్మ యొక్కనుండ
విచ్చటికి నీవు వచ్చుట యేమిచంద
మేమునిను నంపనుతుఁడవు సన్నుతించి యుఱికి
కప్ప మిప్పుడు నాకిని కారణంబు. 193

వ. అనుటయు సాత్యకి యిట్లనియె. 194

---

1 గరిమము.

శా. ఆలోకించెదు శార్ఙ్గముక్తపటుబాణౌఘంబుచే నీమొనల్
నేలం గూలఁ గపాలపాలికలలో నిండాసురక్తంబులం
గ్రోలం గేలఁ బిశాచబాలికలు గైకొన్న స్మరచిత్రేచితోఁ
గ్రాలం బట్టినపెండికోరలగతిం గప్పంబు [1]లొప్పంబుగాన్.
ఉ. తెచ్చెద రెల్లి నేఁడు మముఁ దెండసినంచినగుప్పడాకినుల్
మచ్చరికంబునం జప్పు లమర్చ్పుట్కై డిభకుండు నీప్సునుం
జొచ్చినచోటునొచ్చి రణశూరుఁడు శౌరి కరాసిధారచేఁ
బచ్చడి చేయఁగా జమునిబాసనముం బురుడింపుచోటికిన్.
శా. ఆకంసాసురభంజనుం గినియఁ జేయంజాలునీజిహ్వ హం
సా! కోయంగలవాఁడ నిత్తు నది హస్తప్రాప్తిగా భూవరా
నీకంబెల్లఁ గనుంగొనంగ నిచట న్నీసొమ్ము నీకిచ్చెదం
గా కేనంతటివాఁడనే తలఁచినం గప్పంబుఁ దెప్పింపఁగాన్.
ఉ. మేద్పడి రాజ్యగర్వమున మీఁదు దలంపఁగరాక చిప్పునుం
గాడ్పును గూడినట్లు మునఘుష్మను చేతులశంఖశార్ఙ్గముల్
వీడ్పడి మ్రోయ డాయఁబడి పేర్చిన బోడలసింహనాదముల్
దోడ్పడ వేరసాలలము [2]దూటిసమిస్సులమీఁదఁ బాటినన్.
వ. వా రెవ్వ రంటేని వినుము. 199
సీ. హాలపాణి ప్రథముఁ డాహవశాలి సాత్యకి
నేను రెండవవాఁడ నిట్టివాఁడ
మొగజోదు కృతవర్మ మూఁడవవాఁడు నా
లవవాఁడు నిశఠుఁ డుల్లఅవుబిరుదు
కంసారిఁ దేనసవాఁడు ఘనవిక్రమాఢ్యుండు
వివిధుఁ డాఱవవాఁడు విజయధనుఁడు

1 దె; లె, ర. 2 దూటియు...బాటియున్.

వివిధాస్త్రనిపుణుఁ డేడవవాఁడు ప్రఘునుఁ డ
ష్టముఁడు సారంగుఁ డుత్సాహశీలి
తే. నవముఁడు విదూరదుండు సన్నాహమహితుఁ
డుద్ధవుండు దశముఁ డింక నున్నవారి
నెన్నఁ గొలఁదిగా దిట్లొట యేటికెగి కృష్ణు
వెదకి తి[1]ప్పుడు పులిఁ గోల వ్రేసినట్లు. 200

క. హారితనయు లిరువురును మీ
యిరువురకును ముందుకప్ప మెవ్వని కెవ్వం
డరునఁ గలవాఁడు వెట్టి
సురపతిపతిఁ బొసి రాజసూయము గలదే. 201

వ. ఇంకం గార్యంబు పరుసంబు దప్పె సంగరంబ పరిపక్వం
బైనయది వినుము. 202

క. దురమునకు న్మధురయుఁ బు
ష్కరముఁ బ్రయాగంబుఁ దగినకలఁకులు మీ కే
[2]దుర వగు నది గొను మనె హరి
యిర పగుగోష్ఠసంబు నేన యొసఁగితిన్. 203

వ. అనుటయుం గనుంగవం గినుక నిక్క నక్కుమారయుగ
ళంబు గిటగిటాయమానదంతంబును జటులభ్రుకుటివికటనిట
లంబును నిబిడదీర్ఘతరనిశ్వాసంబును నిష్ఫ్రపణాభీషణకర
తలంబును నిర్గళితఘర్మజలకణకలుషితకపోలంబును నగుచు
నపుడుగఁ బటి యిట్టున్నభంగిన పగఱం బరిమార్తు నను
చుండె నప్పుడు హంసుండు సాత్యకితో నిట్లనియె. 204

1 పరున్నపులిఁ. 2 దొర పగు.

ఉ. ఓరిదురాత్మ నీకుఁ బెగ సొల్లక యుండుట సీరివిక్రమం
బారసి కాదు రా వెఱవకొంటిమి దూతుఁడ వవధ్యుఁడౌదు నీ
వీరల నిన్నుఁ జమ్మెటనె వ్రేయుదు డాయుదుఁ బోరశౌరికిన్
సీరికి బాహుసార మెడ సేయుదుఁ జేయుదు రాజసూయమున్.

మ. వినురా సాత్యకి మాట లేమిటికి రా విసంగడటో పండ్రకే
తనసంకేతనరేంద్రను తనబలోదగ్రంబుగా మాహారిం
ప నవశ్యంబును బత్తుఁ బుష్కరసగాపాస్వ్యంబుసం వెళ్లగా
శైనలెత్తెంతు విరోధు లంబునిధి వ్రేల్మిం [1]డొ ల్లఁ జల్లింపఁగన్.

వ. అనుటయు డిభకుండు. 207

చ. విడు విడుమంపు నా ముసలసీరులు పోయెఁ గోపుచున్న వా
రెడపడకుండ మిమ్మిచట నిన్నిటి [2]కొంగవలె సగ్గు గాచె టీ
గొడగులు పట్టఁ బట్టినను గోటగ నేనిక [3]పట్టుపట్టినన్
బడుగులు మీరు చూడ హరిపాదపట్టము నడిపింపఁబట్టుదున్.

వ. అనుటయు సాత్యకి కోపించి. 209

చ. కడఁగితి [4]దౌత్యమున్న యటఁ గాన సహింపక పోయెఁ గాకనా
కడిదము చేత నుండఁగ మురారినిరోధముఁ బట్టి పూపుసుం
[5]వాడిమయుం జూపనున్న నటద్రోహముమొనను వసించుడు ము
ల్లడఁబడకుండ మిమ్ముఁ బెడ ధారన వ్రేయుదు నేను పడుచున్.

వ. అనుటయుం గోపంబులు రూపంబులు గైకొన్న తెఱంగున
నాహంసడిభకులు సాత్యకితో నీ వింక సంగరసన్నాహం
బున సకలసైన్యంబుల సమకూర్చుకొని పుష్కరసరోవరం
బునకు రమ్ము చావునకుం దప్పితివి పొమ్మనుటయుం గనలి

1 డొల్లి. 2 కన్నఁగ; నీవును. 3 కట్ట. 4 ధార్త్య. 5 దోడమయుఁ.

కలకల నవ్వి కలనికి నడచి కడు మాటలు సకలలోకైకనా
థుండు సమయింపఁ గన్న నిమ్ముం జంపఁ దగ దనుటయును
వాఁడు మూఁడున్నం గయ్యంబునకుం దోడ్కొని వచ్చిన
నీమంతం బెఱుంగ వచ్చుం బ్రహ్మసుతుఁడు నాశ్రైనేయుండు
నడిపంబు జళిపించుచు నీయకొని వెడలి హాయని ప్రాణం
బు చేసి నిజపురంబునకు నయ్యంబునం జనుదెంచి జనార్దను
దర్శించి తనపోయివచ్చిన తెఱం గెఱింగించిన నారాయ
ణుండు మెఱునాఁడు. 211

శ్రీకృష్ణుఁడు దండయాత్ర వెడలి పుష్కర సరస్తీరమున విడియుట.

మ. కడఁకం బన్నఁగ నానతిచ్చెఁ జతురంగంబుల్ గ్రీడను
స్వాడలకీ డిండిమదుందుభుల్గుభులనన్ ప్రేయించి సైన్యంబు సం
దడిఁ బైపై నడియాలపుంబడఁగ నెత్తింబంచ నా సర్వజ్ఞుఁడిం
బడవాళ్ళం బిలిపించి చిత్తమున దర్పం బొప్పఁగాఁ జేకొనెన్.

వ. తదనంతరంబ సంరంభ సంభావితసన్నాహు లగుసారథులు
రథులకు తూహాలంబునకు యోగ్యంబు లగుయుగ్యంబు
లమర సమరసమయంబున కనుయుం బగుకలాయకంపణా ము
సలముద్గరపరిఘపరశ్వథకరవాల భిండివాల ప్రముఖ ప్రహర
ణంబులు నిండ నొండొండ నమర్చిన నిడి సిడంబులు ముడి
వడ వెడలించి జడనిధులో నడయాడు నుండినయోడలతో
పోడుఁ జోడాడురథంబులును [1]గుఱ్ఱంబులలోఁ బెట్టిన మెఱుఁ
గుటమ్ముల నిమ్ముల నిడి తెఱవుల నొఱపుగా నున్న

1 వగంబుతోఁ జేసిన.

జోదులచేతిటంకారముఖరంబు లగుచాపంబులరూపంబులం
జూపట్టుపసిండికట్లు చుట్టంబులై భుజంబులం బొలుచుకటక
కేయూరంబులం గలసి కలసి బలసినప్రభలు మించికొని
ఖచించినపలువోడవ్రులతోడం గూడం జూడ నలవడి వికచ
వివిధకర్ణికారపరికీర్ణవర్ణంబు లగునంగంబులం దెగడునాగం
బులును వేరు వేర వైభవమతంబు భూరంగి లంగిణి కలి
య విలోలనంబు మొద లగుఖలీనంబుల విలీనంబులైన
ఫేనంబులు దొరుగ నిరుగడలం గడలుకొనుకర్ణచామరంబు
లినుమడింపం గంభీరింపక లోఁతు చేయక పయివోసక కో
క్కరింపక తొడుకక త్రొట్రింపక చెల్లక నడచి కింకిణీగణ
ఝుణఝుణఝుంకారాలంకారహేషారవకోలాహలంబులు
సెలంగ బంగరువు పల్లనంబుల్పసం బెల్లుఖచించిననానావిధ
నూత్నరత్నప్రభాపటలంబులతోడం జకళింపుచు నింద్రా
యుధంబులతోడం దోడు చూపుచు గంగాతరంగంబుల
తెఱంగు దాల్చువాహనంబులును విశంకటసంకటవివిధవర్ణం
బు లుదీర్ణంబులుగా వీరరససముచితసంభాషణాంబులు చలం
గఁ గలంగక తొలంగక తెరలక మసలక నసలతు మనుపం
తంబులు మున్నుగా నేసలుఁ గాసెలుం జిందెలు సందెలుఁ
బూఁతలుఁ జేఁతలుం జెలువుగ నురియు నుప్పిడిపిడియమ్ము
గఠారమ్ము దరువలి కొంగవా లడిదమ్ము గండగొడ్డలి కత్తి
గొంతంబు సబళం బిటు యినుపకోల సెలకట్టె పట్టంబు సిరా
ణంబు చక్రంబు మొదలగునైదువులు మెఱుంగులుగుఱుం
గలించిన రవిమండలంబు తెఱంగునవజ్రపైడు గ్యమణిమరీచి

మధ్యంబునం బోలుచుసింగంబులసంగడివా రగువీరభటులు
నుం గలిగి బహువిధచాతుర్యంబులు శౌర్యంబులకుఁ జేవ
యొసంగ బిరుదులతోడియాతపత్రంబులు చిత్రపాత్రంబు
లుగా నడియాలపుంబడగలు మొగుళ్లతోడం దడంబడ
వెల్లివిరిసిన జలరాశిపోలుపునం దివ్యబలంబు నడిచె నప్పుడు.

సీ. శార్ఙ్గనందకసుదర్శనపాంచజన్యకౌ
మోదకీకౌస్తుభములు వెలుంగఁ
బీతాంబరము గట్టి పెండెంబు డాకాలఁ
బెట్టి సన్నద్ధుఁడై పేరురమునఁ
బద్మమాలిక గ్రాల బద్ధగోధాంగుళీ
త్రాణుఁడై వందిబృందస్తవములు
భూసురాశీర్వాదములు మింట నంటంగ
బలభద్రసాత్యకిప్రభృతు లెల్లఁ

తే. జేరి నడతేర నరదంబు దారుకుండు
గడప యాదవసైన్యసాగరము వొంగఁ
[1]వోలుత నడతెంచె [2]నిండుచందురుఁడు వోలె
రుచిరమూర్తియై నీలవర్ణుండు వెడలె. 214

క. ఈవిధమున సేనలతో
నావిశ్వంభరుఁడు వెడలునప్పుడు దృఢసం
రావంబు చెలఁగ సకల
స్థావరములుఁ గదలఁ బాంచజన్యం బొత్తెన్. 215

సీ. వడఁకుచున్న గం[illegible]గలమించు స
ర్వాంగసహితకాంతి వెరణము సూప

1 గట్టిమ. 2 నల్లఁ జందురుఁడు.

సుట్టూఁ దలూఁగెడునుదయాస్తగిరులతో
నాకాశలక్ష్మి కోలాట మాడఁ
దెరలెత్తి సప్తసాగరములుఁ బొరలంగ
వసుమతీవధు గొండిలి పరిఢవింప
మొకములచాయ వెల్లో కచంద్రగుగ నిల్వ
కమలసంభవుఁడు [1]ప్రేంఖణము మొనర్ప

తే. మంగళములకొని ప్రేంఖణమాడ్కిఁ జిక్కు
లిక్కడక్కడ నడచ చిక్కఁ బెనిమిటి యగుచు
బగులఁ బాతాళతలము [2]గుబ్బటిలఁ జెలఁగె
శౌరి పూరింప పాంచజన్యరవము. 216

మ. రథవేదండతురంగసైనికగణారావంబు దుర్దాంతశ్రుతి
వ్యథనిస్సాణఘణంఘణంఘణఘణధ్వానంబుతో నగ్గలి
త్పృథివీమండల మెల్ల నిండుటకునై దిక్కుల్ ఘటిల్లన్ వెసం
బ్రథనారంభవిజృంభమాణహరిశౌర్యస్ఫూర్తిఁ గల్పించుచున్.

వ. ఇట్లు చతురంగసైన్యసమేతంబుగా సమస్తసన్నాహంబు
మెఱసి హృషీకేశుండు పుష్కరసన్నిధానంబునకు నిడిసి తదీయ
జలంబుల నుపస్పర్శంబు సేసి మొదల తీర్థసేవ యొనర్చియున్న యవ
సరంబున. 218

హంసడిభకులు యుద్ధసన్నద్ధులయి వచ్చుట.

మ. భసితాలిప్తసమస్తగాత్రనిటలప్రత్యగ్రరుద్రాక్షదా
మసముజ్జృంభితవేషులై సమధికస్ఫూర్తి హేమోజ్జ్వలద్వస్త్రులై

1 వెక్కణ. 2 గుబ్బతులు వోవ.

స్త్రసమృద్ధిఁ రథములఁ దెలుంగముసుభూతప్వాంప్వమే తేరరా
జసహస్రంబులతోడ హంసడిభకుల్ సంగ్రామసన్నద్ధులై.

సీ. [1]ఉద్ధతి నిజదశాక్షౌహిణీబలముతోఁ
బడగలు గ్రాలంగ బెడలుసప్పు
డవసరం బెఱిఁగి దానవు లనేకసహస్ర
సంఖ్య లేతేర విచ్చ్రుఁ దనఁగ
దైత్యేంద్రుఁ డట మున్న శత్రుమారద్వయ
సఖుఁ డైనవాఁడు వాసవునితోడఁ
బోరొడ్డి గెలిపించెఁ బూర్వగీర్వాణుల
నారాయణునితోడఁ బోరి పోరి
తే. ద్వారవతియందు నొంచె యాదవులనెల్ల
నట్టి వీరుండు దోడు రా యాతుధాన
ముఖ్యుఁ డగునాహిడింబుండు మొనకు నడచె
దైత్యులెల్లను జెదర యాదవులు పెలఁగ. 220

వ. ఇవ్విధంబున. 221

క. ఎనుఁబదియొనిమిది [2]లక్షల
దనుజులు రాక్షసులు నడవఁ దమసైన్యంబుల్
మొనలై పదియక్షౌహిణు
లనూనగతి నడవ నడచె రాన్నృపతనయుల్. 222

సీ. కరటిఘటాకోటికటనిర్గళన్మదా
సారంబు దోలుకాఁడుఁ జేరఁ బిలువ

1 సన్నద్ధ. 2 నవుర.

రథనేమినిర్భిన్నపృథివీపరాగంబు
నీహారసమయంబు నేర్పఁ బెగడ
సుభటభుజోద్భటస్ఫురితకాంతప్రభాభంగి
మంచు వేసవితోడ మాటలాడఁ
దురగఘట్టఖలీనధుత ఫేనతారకా
వళి శరత్కాలంబు నపసుఁ జూపఁ
తే. బవనచంచలధ్వజపటపల్లవములు
వనవసంతంబుఁ దెలుప సన్నాహభరిత
ఖడ్గలతికలు శిశిరంపుఁగడఁక నెఱప
హంసడిభకులసేన యోఁ దనఁగ నడిచె. 223

వ. ఆసమయంబున. 224

క. బాంధవము చూడక జరా
సంధుఁడు దిగ విడిచె వారి సైరణ చెడి క్రో
ధాంధుఁడు దుర్వారుం డను
సంధించుం దనదుఁ దగనిశాపం బనుచున్. 225

క. ఇటు నడచి రెండుబలములుఁ
బటుగతిఁ బుష్కరతటాకపార్శ్వంబునఁ జే
రుట పూర్వ[1]జన్మసుకృతము
ఘటియించుట గాక యిట్టికలనుం గలదే. 226

తే. పొసఁగఁ బుండరీకాక్షునిఁ బుష్కరంబుఁ
దలఁచినంతన పాపంబు తొలఁగుఁ జెంత

1 జన్మకృతసం, ఘటనమహిమ గాక యిట్టి.

సుభయమును గూడె నచ్చోట నున్నవారుఁ
జన్నవారును గైవల్యసారథనులు. 227

క. ఆకలన నుభయబలములుఁ
గైకొన కొం డొంటిఁ దాఁకి ఘటితపటహా ఘే
రీకాహళకోలాహల
సాకారసైన్యరవిహారణాహంకృతులై. 228

వ. ఇట్లు తలపడి సాయకనికరంబులఁ గరంబుల మనికట్లుపట్లునుఁ దునిమిన మునుకొని కరవాలంబులు వదనంబులం గఱచి కొని కదనంబునకుం బఱచువారలునుం గణఁగి గద ద్రెసినం గినిసినట్లు దునిసినచరణంబులతో మరగాళ్లం దిరుగు వీరవరులకై వడిం దిరిగి యడిదంబులం బొడిపొడిగా నడుచునడబో దుభటులును చండతుండంబు లగు వేదండంబులతొండంబులు దండెలం దగిలిసంగడల నేరని తురంగంబులపై మలంగి దంతంబులకొలందికిం దరునలికత్తులం దుత్తుమురుగా మొత్తి విడిపించురవుతులు వేరులగముల చేరువల సాదులు గట్టు వారువంబులపక్కెరలపై నెక్కడఁ జూచినం గ్రిక్కిఱిసియు నాటిన నెఱనారసంబులు వెఱికి పిఱుందు మున్నుఱగా నేసిన విలుకాఱుచేతం జీకాకుపడినరథికులును గదువులు గాఁడం బొడిచి గుత్తునగడలకడలం బ్రేవులు చుట్టి పట్టి దిగం బడక నెఱబొమ్మలం గట్టినట్లు ప్రేలుగుదు ప్రేల్చుడి మొలలకఠారమ్ములు వెఱికి గడలు తెగ నఱికి తెగ నుఱికి పగఱం జిట్టుముట్టాడుసమాజసాహసులును డొంకెనలం బొడిచినఁ [1]గళ్యాలు గదచి తాళులు విఱిచి సంఘులు గాఁడి ప్రక్కలు

1 గళాలు గఱచి తాళాలు విఱిచి.

ప్రక్కలు చేసినం జలింపక బంకింపక జంకించి లస్రుపి నేచిన
బొమిడికంబులతోడన గొమ్ములు పఱిగుఱి గ్రుడ్నఁ బలలు
నుసిం దెలం బొదివి కట్టి పెట్టికొని నిల్చిన యసిధారులును
గసిమసంగినమారి పిసికి పిండలినంపు వేసిన చందంబున
గొండ లైనకండలలోఁ గలసి పేరినసుగిరంబునఁ దిరంబు నవి
మెట్టి యిట్టటు గదల నేరక యూరక యున్న గజంబుల పై
గజిబిజింపక భుజబలంబు సూపుజోదులును సురసమించిన
యరదంబులకడనొగలు వాఁకి తలలు పగిలి హయంబులు
గూలకమున్న లవణిగలిగి లంఘించి కరవాలంబులు విసరిన
మ్రొగ్గతిలినయుగ్యంబులును పలలు దునిసిన సారథులును
గడిఖండంబు లైనకోదండంబులునుం గలిగి రథులతోఁ బ
లుగాఁడిపై జిరాణంబుల బారి సమరి సరిం బడినయాశ్విక
లును బలకలవారిపై బయిలోడక పురికొల్పిన పరిఘటల
కడ్డంబు చొచ్చి మచ్చరికంబునం బచ్చడికి నంగిననట్లు గొమ్ము
లు విఱిచియు నెమ్ములు త్రుమ్ములు చేసియును తుండాదండంబు
లు చిదిమియుం గుంభంబులు పగుల నేసియుం బ్రక్కలు
సెక్కలు వాపియుం బక్కవిధంబులం జిక్కువఱచు పంత
గాఱును మఱియును గిరిగొన రాలినమణిభూషణంబులుంజి
ద్రుప లైనమకుటంబులునుం జిందఱవందఱ లైనజోళ్లునుం
జిక్కువడినచామరంబులును నొఱగినపడగలును దఱిగినమ
స్తకంబులునుం బొరలెడియట్టలును దొరలెడితిట్టలును గట్టి
లుకొన్న కైదువులును బోడి గైనరథాంగంబులును సలిసిన
యంగంబులునుం దెలిసినమొగంబులునుం గ్రాలం గీలాలజ

లప్రవాహంబులం దేలియాడు వెలిగొడుగులును బుట్టుల
మీఁదం గా లూఁది యున్న బేతాళబాలికలు పుండరీకంబుల
మూఁగినయళికులంబు విడంబింప నిశితభల్లంబులం బెల్ల
గిల్లి డొల్లినసమౌక్తికగజకుంభపాలికలు గగంబులం బూనిన
డాకినులు సురనారీవీరస్వయంవరసమయంబున సకుంకుమా
క్షతవ్రాతపాత్రహస్తలై [1]సువ్రతంబు చెప్ప నచ్చిన సతులం
దలఁపింపఁ బ్రహారగమూర్ఛాపరవశు లగుపీనుల బొండుగలు
ద్రచ్చి పెఱికి తిగిచినం ద్రెగులు రాకున్న ముక్కుల నూఁది
పట్టి పెనుకకు నిక్కి ఱెక్కలు విద్రుచు కంకగృధ్రంబులచేతం
జలిగాలి వొడమినం దెలిసి సచేతనంబు లగుకళేబరంబులు
నుం గలిగి మఱియు నొండొరుల మెచ్చక నీసున వ్రేసిన
యసిధారలు మండ గండుమిగిలి మెదడునం బ్రుంగి మజ్జం
బులు దలమునుకలుగ సందడిం దడఁబడ కుండ ముందల
పట్లు పట్టికొని పోట్లాడువారును మొనకయిదువుల పయిఁ
దఱియ నుఱికి నపసు సేయక పీఁపునం జెంగలువరేకులు
వడలినయట్లు పెడలఁ గెడయువారును పీరు వారనక
వీరావేశంబునం జేతులకసివోసం జలరేఁగిసింహనాదంబులు
సేయుచు మోఁదువారునుం డిరుగుడు వడక తివియక
ధీరంబు సెడక బీఱువోక యొడ్డగిల యొదుఁగక వెసఱక
విఱుగక విబుధలోకంబునకు వెక్కసంబును వేడుకయునుం
గదుర ననమ సమరంబు సేయ మధ్యాహ్నసమయం
బయ్యె నయ్యవసరంబున. 229

---

1. చవుతంబు.

తే. దనుజవైరి విచక్రుతోఁ దలపడుటయును
హాలధరుఁడు హంసుఁ దాఁక సాత్యకి యుదగ్రు
డిభకు మార్కొని తల్లడింపించె నుగ్ర
సేనసుసేనానృపతు లుత్సేక మెసఁగ. 230

మ. మఱియుం బక్కనవాఁడు దక్కనరిపుల మార్కొన్న దైశౌరిద
గ్గఱి బాణంబులు మూఁగు దబ్బదులు ప్రాఁగప్పన్ సవప్రాంతున
త్తఱి నేసెం దెగనిండ నారసముల న్దైత్యారివక్షంబునం
గఱి దోఁపన్ హరియున్ భుగుల్భుగులుగాఁ గ్రక్కెన్ వెసన్
నెత్తురుల్. 231

క. పదునాలుగుజగములుఁ దన
యుదరంబునఁ దాల్చు విష్ణుఁ[1]డుత్పాతదసుఁ దత్
తుది సుమియునాఁటిచందము
మదిఁ దలఁచె మహేంద్రుఁ డప్పుడు మాఘవునిదెసన్. 232

చ. హరి నిశితక్షురప్రమున నాతని కేతువు గూల్చి సారథిం
బొరిగొని మూఁడుతూపుల నపూర్వగతిన్ హయముల న్వధించి భీ
కరతరపాంచజన్యరవగర్వము చూపినఁ దేసు డగ్గి యొఁ
డరిదిగదం గడల్చె దనుజారికిరీటముఁ దల్లలాడుచున్. 233

తే. చేరి యటు వ్రేసి దనుజుండు సింహనాద
చటులవదనుఁడై దొడ్డపాషాణ మొకటి
శతగుణము ద్రిప్పి శౌరివక్షంబు చూచి
వైచె నది పట్టుకొని వాని వైచె విభుఁడు. 234

క. వాటునన మూర్ఛ వోయుం
బోటరిదైత్యుండు దెలిసి భౌముఁడు గినుకం

---

1 డుత్పాతకుఁడై.

జాటఁ గరఘటితపటుపరి
ఘాటోపము చూపి శౌరి కతఁ డి ట్లనియెన్. 235

ఉ. ఈపరిఘంబుతోఁ దునుక నెంతటివాఁడవు నీవు పోరిలోఁ
బ్రాపయి వచ్చి దేవతలపాల మదీయభుజాబలంబు నే
మీఁ బొడగానవే కొలుక మెత్త నొకో చెడిపోయె దేల నీ
పాపము నాఁటిసీస కిది బాప వలచేసియు నాఁటిదే కదా.

క. అను డుం బరిఘము వైచిన
దనుజాంతకుఁ డొడిసి పట్టె తనఘన హేతిం
దునుకలుగ నతికి నీపాం
గినపుడి సేడుఁ బోయి దనుజు గెలి యొనర్చెన్. 237

వ. ఆదనుజుండును వెండియు. 238

శ్రీకృష్ణుఁ డాగ్నేయాస్త్రమున విచక్రుని సంహరించుట.

మ. ఘనశాఖం బగువృక్షముం బెఱికి యాకంసారిపై వైచినన్
వనజాక్షుండును గాంసిధార నది ద్రెవ్వన్ వైచి చేపట్టె త
త్క్షణశస్త్రంబులు నించి కొంచెపడి యాగ్నేయాస్త్రముం బూన్చి
తద్దనుజుం గాల్చె మరల్చె నంతఁ గదిసెం దద్బాణముం
దారుణమున్. 239

తే. ఉష్ణవైతేయు లంబఱుఁ గష్ణవాయు
గష్ణదిక్కులఁ బోయి సాగరములోన
నడఁగి రటు నీళ్లలోనిము ష్ణ రి గాని
నేఁడు మాటగా ధరిత్రికి నగయ లేదు. 240

వ. అంత నిక్కడ. 241

చ. హలధరుఁ డేసె హంసుఁ బదియమ్ములనైదిట నేసిహంసుఁ డా
హలధరు నాతఁ డాశరము లైదిటనైదిట నాఁగి రేఁగి యొ

క్కలమున నారసంబొకటిగాఁడఁగ వానిలలాటమేయుచున్
సొలసి యతండు తేరిపయిఁ జొమ్మలు వోయి నచేతనస్థితిన్.

చ. తడవుగ నుండి తేఱి బలితంపుశరం బరిఁబోసి యేసి బె
ట్టిడరెడుసింహనాదమున హంసుఁడు గ్రాలఁగ నేఁటుగంటి[1]ను
గ్గడువగునెత్తుటన్ సుడిసి క్రక్కుడునెత్తుటఁగుంకుమచ్ఛవిం
బడిసి హలాయుధుండు కనుపట్టెడు కింక నహంకరించుచున్.

ఉ. పూచినకింశుకం బనఁగ బుత్తడిలత్తుకబొమ్మ వోలె నా
రాచము లేడువే లొకపరంపరగాఁ బరఁగించి స్రైపయుం
ద్రోచినఁ జేసుఁ గార్ముకముఁ దూణముఁ గేతనముల్ మునింగి
దుః, ఖాచితదేహుఁడై కడఁగి హంసుఁడు గన్నులు నిప్పు
లొల్కఁగన్. 244

తే. ఒకశరంబున బలభద్రు నుచ్చి పోవ
నొకటఁ బడగ ద్రెళ్ళంగ వే టొకట సూతు
నాస డిగఁగా రయంబున నేసి యేసె
నోలి నాలుగుగుఱ్ఱాలు నేలఁ గూల. 245

క. ఒదవినకినుకం గొదగొని
గద గొని హలధరుఁడు రథముకండ్లును సొగలుం
జదిపి పతాకయు సారథి
విదారణము చేసి మిన్ను ప్రీలఁగ నార్చెన్. 246

ఉ. అంతటఁ బోక సూతు నదరంటఁగ ప్రేయ రథంబు డిగ్గి వాఁ
డంతకదండసన్నిభగదాతిభయంకరబాహుఁడై పరి
భ్రాంతి యొనర్చె నిద్దఱు నపారపరాక్రమకేళిఁ దేలి రం
తంతకు నంతసంగము లహంకరణంబునఁ గొంత వింతగన్.

---

1 యుం, గడుపఁగ.

వ. ఇట్లు గదావిహారంబున హంసహలధరులు రుధిరధారాసారంబునం దడిసి నడినెడక వారింపక యోసరిలక యోలంబు గొనక పంచింపక పాదుకొనక సడలక శంకింపక సందిక సరసుగొనక ఏనుక మెట్టక పెగిరపడక చఱచిపోక చాలింపక చలింపక చాయ దఱుగక గదలు సారించియు సైరించియుం జొట్టియుం దట్టియుం గదల్చియు నదల్చియుం దాఁకించియుం బోఁకించియుం బూఁచియుం జాఁచియు మోపియుం బాపియు జడిసియు నొడిసియు నెత్తియు నొత్తియుం చెంచియుం ద్రోచియు వివిధ విచిత్రవిహారంబులం దిరుగ హలాయుధుండు పక్షిణమండలప్రచారంబునం బరఁగిన హంసుండు సవ్యభ్రమణంబునం గదిసె నప్పుడయ్యిరుపురదట్టనయు ధాకయు లసణియు లావునుం బెగువయుం దెలివియు మత్సరంబును మదంబును బెనుపును వేగంబును సైరణయు సాహసంబునుం గనుంగొని సురముని గణంబులు పక్కసంబున నిత్తెఱంగుసమరం బింతకు మున్నెన్నండును గాన మనిరి తద్దదాధరయుగంబు వృత్రవాసవుల విడంబించె నట్టియెడ హంసుండు బలపలి దెసం జొట్టిగొని వచ్చుటయు నాబలభద్రుండు డాపలిపంకం దిరిగి కదయుటయుం బిసుగుం బిడు గడిచినచందం బయ్యె నయ్యవసరంబున. 248

క. డిభకుండును సాత్యకియుం బర
ప్రభావపరిభవవిహారహారీణులు సా
రభుజాబలవిభవులు లో
కభయంకరమూర్తు లగుచుఁ గలనఁ గదిసినన్. 249

సీ. సాత్యకి డిభకుపై సాయకదశకంబు
నిగిడింప నవి వానిమొగమునందుఁ
[1]జనుమొనమీఁద వక్షంబుపై నాటిన
నతఁడు సాత్యకి నేసె నయిదువేలు
నారసంబుల వాని నడుమన తునుమాడి
శైనేయుఁ డార్చినఁ జాల నలిగి
విశిఖసప్తక మేసి పెండియు లక్షబా
ణంబులు వఱపిన నఱకి వైచె
తే. వృష్ణివీరుఁడు డిభకునివిల్లు దునిమె
నర్ధచంద్రబాణంబున నతఁడు వేఱ
వింట నిశితక్షురప్రంబు వెలయఁ దొడిగి
శినివరునినొసల నెత్తురుచింద నేసె. 250

క. ఆమని ములు[2]మోదుగుతో
సోమించి మురాంతకానుజుఁడు నెత్తురున
తోఁచె మఱియు నఱకె డిభకుని
చేముందఱ మెఱయువిల్లు శితభల్లమునన్. 251

చ. డిభకుఁడు వేఱ వింటఁ బ్రకటించిన బాణసహస్రధారా
విభులు గనుంగొనంగ యదువీరుఁడు గాసిలి వానివాహముల్
రభసమెలర్పఁ గాఁబటుశరంబునఁ ద్రుంచి క్రమంబుతోఁ దద
త్ప్రభ చెడఁ ద్రుంచెఁ జాపములుపంచశతంబుశతంబు నేకముల్.

క. ఎత్తెడువేగము విండులు
దత్తఱమున విఱుగ నేయుతమకము నైనన్

1 జనుమఱ. 2 మోఁదుగుతో.

జిత్తములు గృపాణరణా
యత్తములుగ నిలకు నుఱికి రావీరవరుల్. 253

వ. ఇట్లు ఖడ్గహస్తులై కదిసినప్పుడు. 254

ఆ. సోమదత్తినకులసౌభద్రదాశ్వాస
నిప్రసిద్ధఖడ్గనిపుణవిద్య
డిభకసాత్యకులకడిందిశౌర్యమునందుఁ
గానవచ్చె నట్లు గదిసి వారు. 255

వ. భ్రాంతంబు [1]విభ్రాంతంబు విద్ధం బావిద్ధంబు విప్లుతంబు విసృతం బాకరంబు వికరంబు భిన్నంబు నిర్మర్యాదం బమానుషంబు సంకుచితంబు వికుచితంబు సవ్యజానువు వామజానువు చిత్రకం బాహితకంబు క్షిప్తంబు గుడుంబంబు లంబనంబు వృతంబు సవ్యబాహువు వినిర్బాహువు సవ్యేతరంబు నృత్తంబు త్రిబాహువు తుంగబాహువు సవ్యోన్నతంబు పాసి పృష్ఠతః ప్రసారణంబు యోధికంబు పృథితంబు నన ముప్పదిరెండు ప్రచారంబులం బరిభ్రమించి నన సేనకులునుం బోలెఁ జొరవ లేచికొని ప్రతిగ్రహీతలుం బోలె ధార యేమఱక జూదరులునుంబోలె దండ మఱవక జ్యోతిషికులుం బోలె ముష్టి వదలక గొండ్లి పరిఢవించు నట్టువులునుం బోలెఁ [2]జాళలు చూపి [3]గుగ్గు లాడెడువారునుంబోలె నాసపా[4]టున నిక్కి తూర్పెత్తువారునుం బోలె విసరి గ్రాసునం దూఁచువారునుం బోలెఁ దట్టిదారకులునుం బోలె నట్టించి పసిఁ దిరుగు వెరవరులునుంబోలె మసలక వడివసంతమాడెడువారునుం బోలెఁ జిమ్మికొకటన్యవహారు

1 ఉద్భ్రాంతంబు. 2 జాళ్యాలు. 3 సోగు. 4 టుం దక్కి.

లుంబోలె మెట్టుకొని విరక్తవిటులునుంబోలెఁ జేయాక
తనిసిన [1]గవరలునుంబోలె సరకుగొనక నటమటపుఁగోమ
టులునుంబోలె లెక్క సేయక పాంచరసమర్దకులునుం
బోలెఁ జంపం దలంచి యడిదంబులు జళిపించిన ఝణఝణ
ఝంకారంబులుం దదీయపరస్పరఘర్షణ క్రేంకారంబులుం
దమహుంకారంబులును ముప్పిరిగొనం గొప్పరించియుం గొ
సరియు విచ్చియుం జొచ్చియు నదలించియుం గదలించియు
బోరు నవసరంబున సురవిద్యాధరగంధర్వదివ్యమునులు దివ
మ్మున నిలిచి యవ్విగవ్వాయంబుం గనుంగొని పక్క
సంబున. 256

చ. ఇతని కతండె సాటి యగు నీతని కీతఁడె సాటి నొప్పు ను
ద్ధతిఁ జను పెంట వింట నడిదంబున నింతటివారు లే రమా
పతి కొకరుండు శిష్యుఁడును బాహుఁడు ద్రోణునకొక్కరుండు ను
ధీరతముండు శిష్యుఁడిట్లిటువురఁగ రణాధిరతఁ జెప్ప నేటికిన్.

గీ. అర్జునుండు మురారి సాత్యకియు వీరు
ముగురు జయకాంక్ష లనిమొన మోనసోరు
శక్తిధరచైద్యడిభకులు సములు వీరు
ముగ్గురు మహారథులు శౌర్యమూలధనులు. 258

వ. అనుచుం గొనియాడుచుండి రాసమయంబున. 259

మ. వసుదేవుండట యుగ్రసేనుఁడట సన్నాహింప వారంగ నుగ్రో
ధసముల్లాసముతో హిడింబుఁడు మహాదంష్ట్రాగ్రసంఘన్నసై
న్యసమూహుండయి తాఁకెనాన్పుపులు బోహాసారముం జూ
పినన్, పెసమ్రింగెంగడుపారవీరవరులన్ విస్ఫారబాహాగ్రుఁడై.

1 తలుపరులునుం.

వ. ఇట్లు ముందటం దలపడినయదువృష్ణిబలంబులకు భయంక రుం డై దోడలు గొట్టుకొనుచుం దల విదుర్చుచు మిడిగ్రుడ్లు ద్రిప్పుచు మీసములు దూచుచు బొమలు సాచుచు బొరి సముగుచుం గడు పక్కలించుచుం గాలం జరుముచు మేను పెంచుచు మెడ నిక్కించుచు సరదంబుల సరదంబులతో నంటసిల నడుచుచుం దురగంబులం దురగంబులతోం దుత్తు మురుగా దూటుచు దంతావళంబుల దంతావళంబులతోం దలలు నగులం దాటించుచు వీరుల వీరులతో విటతాటం బుగా విఱుగ వ్రేయుచుం బ్రళయకాలరుద్రుండు ప్రజల పైం బరగుచందంబునం జటులగతిం జాలు మగలం జట్టలు వాపి చవిగొనురుధిరపయఃపానంబునను మేదఃఖాదనంబు నను మజ్జామజ్జనంబుననుం జేవమిగిలి చేరినవీరు లాహా రంబుగాం గుంభకర్ణుండు వానరబలంబుల మ్రింగుభంగి దోప యదువృష్ణిసైన్యంబు నిరవశేషంబు చేయుచుం గడి సిన నావృద్ధనృపతులు లిద్దఱు సాహసంబునం గంఠీరవంబు తోడం దలపడునతగల్లీకై నడి నారాతునుతోడం దలపడి.

మ. ఖరనారాచపరంపరం బఱపి నీకం దాకి పాతాళగ హ్వారముం బోనినిజాస్యముం దెఱచి రక్షోధీశుం డన్నింటి ని స్తరుండై మ్రింగి తదీయచాపములు రెంటం బట్టి ఖండించినం దెరలం బాఱక యున్నవారిం గని యాదేవద్విషుం డిట్లనున్.

—◎ ఉగ్రసేన వసుదేవులు హిడింబునకు జోడి పాఱుట. ◎—

చ. ముదుకలమాంసము న్నెదడు మోదముతోంగడుపార మ్రింగ నే డొదవెనె మదీయభాగ్యమున నూరకనోరుసొరుండు నందుమీా

రదవద గాక నావుడుఁ దదాననదర్శనముక్తశస్త్రులై
మదమఱి పాఱి రానృపులు మానిసిదిండికిఁగాక భీతితోన్.

వ. అట్టియెడ హలధరుండు. 264

మ. కని కంసాంతకుతోడ హంసునికి సంగ్రామంబు హత్తించి త
ద్దనుజుం జేరఁగా నియిక్కడిక్కడ భవద్దర్పంబు గ్రక్కింతున
మ్మనుజాధీశులఁ దోలనే లనుచుఁ బల్కుచుఁ భుజాస్ఫాలనం
బనిరుద్ధక్రియఁ జెల్వ నీతశరచాపాక్షేపుఁడై తాఁకినన్.

చ. కనుఁగొని వీనిమేనుబలుగండల నాఁగలి ద్రుత్తుఁ గాక నే
డని దనుజాధముండు వికృతాననుఁడై బలభద్రుఁ దాఁకినె
ట్టిన నెఱలావునం బిడికిటం బొడిచెన్ హలపాణి యొక్కము
ష్టిన తనముష్టిఘాతముపిండింబునసుంజవిచూపి పెండియున్.

క. వారింప రానిమదమున
వారిపురుఁ జటచటారవంబులు నెగయం
బోరాడిరి వీరలు చే
యారఁగఁ బిడిగ్రుద్దులాట నాసమయమునన్. 267

క. పిడికిటఁ బొడిచె హింసుఁడు
వడితో హలధరునియురము హానియురంబుం
బిడికిటఁ బొడిచెను రాముఁడు
విడువక యఱచేత వ్రేసెం బెలుచన్. 268

ఉ. పోటున వ్రేటునం దిరిగి బోరగిలం బడియున్న దానవుం
గాటుకకొండ నెత్తురులు గారఁగ తెఱంగున నెత్తి త్రిప్పి చ
క్కాటముచూపి పీడన [1]మొదలామనకంపుబలుండుసంగరం
ఘాటము దాఁటనై చిదడిగంబడి క్రోశయుగంబు చక్కఁటిన్.

1 ముదలా.

క. వికలగతి నున్న రాక్షసు
లొకనొకని మొగంబు గాన కూరక చని రం
తకు నరుణకిరణకిరణము
లకుఁ బడుమటికొండపంచలం బడ నలసెన్. 270

సీ. కడపంగ నొప్పున్న కాలఖడ్గముచేతఁ
 బగలింటితల నేలఁ బడినయట్లు
సాయంతనం బనుజాలరి జలధిలోఁ
 బచరింప వల డిగ్గఁ బాఱినట్లు
పొడ వైన యామకాళీభూరుహంబున సంధ్య
 గోయంగ గోల [1]ద్రెవ్వి కూలినట్లు
చరమదిగ్బాలికాకరమున వరుణుండు
 గడిపెట్టుఁ బోల పొట్ట నడఁగినట్లు
తే. క్రుంకుగుబ్బలిపాఱక కొప్పరించి
పట్టుఁ జాలక వ్రైచిన బ్రద్దపరికెఁ
బోటియగుచు ముగుపపొత్తుపళ్లెరంబు
భానుమండల మంతఁ జూపట్ట దయ్యె. 271

క. కాలుములుచీఁకటితో సం
వలరాజాలు సమర ముడిగి తగ నెల్లిటికిం
గొఱ గలకలసగు సడపుఁడు
నెఱి నగుగోష్ఠనాత్రి నేలను నసుచున్. 272

క. రెండుబలంబుల వారలు
నొండొరులను చెప్పు నప్పు డుద్ధతమతు వై

1 వ్రేలఁగూలి.

రండనఁగ హంసడిభకుల
దండాగోవర్ధనాద్రితటమున విడిసెన్. 273

మ. హరియారాత్రిబలంబుఁబుష్కరతటాకారణ్యమధ్యంబునన్
వెరవారన్ విడియించి తేపకడఁ బృథ్వీనాథు లెల్లం దనున్
గురుసన్నాహబలంబుతోఁ గొలువఁ బెద్గోవర్ధనోద్యన్నగాం
తరభూమిన్ యమునాతటంబునసమూథానంబుగాఁ బన్నినన్.

గీ. హంసడిభకులబల మెల్ల నాయితముగ
మోహరము చేసి నడచిన మొనలు రెండుఁ
దలపడి భయంకరంబుగ దారుణాస్త్ర
శస్త్రపాతంబుచేత సుత్రాసహ నడఁగ. 275

గీ. చెలఁగుబలములతో సుగ్రసేనుఁ డేకి
బాణముల హంసుఁ డిస్సూటపడిట నేసె
డిభకుఁడును వసుదేవు నేడింట నేసె
నిరువురఁ బోదివి యాదవు లేసి రంత. 276

క. అప్పుడు పదిపదియమ్ములఁ
దప్పక యాదవుల బ్రహ్మదత్తకుమారుల్
నొప్పింప రుధిరధారలు
చిప్పిల్లనివారు లేరు సేనలలోనన్. 277

చ. తమబల మింక నీఁగు నని తత్సమయంబునఁ గృష్ణరేవతీ
రమణులు దాఁకి రయ్యురుపురన్ సుప్రసిద్ధముసీంద్రబృందముల్
సమరముఁ జూచి మెచ్చ హంసశాసనతత్పరభూతఁ సుగ్రముం
గ్రమమునఁ దోఁచె దోడ్పడ రాజకుమారుల రెండుదిక్కులన్.

మ. హరితో హంసుఁడు సీరితో డిభకుఁడున్ హుంకారహుంకారభీ
కరశంఖధ్వని విక్రమం బెసఁగ నీకం డాఁకినం బ్రాంచజ

న్యరవాడంబరముగ సహింపక డరెక్షమా హేశభూతద్వయం
బరవా యింపుక లేక హస్తధృతశూలాకారఘోరంబుగన్.

గీ. అడరి హరిమేన శూలంబు నదుముటయును
జెలుసగవ్వుతోడ దివిజు లచ్చెరువు నొంద
వారి తేరిపై కులికి చేయూఁత బట్టి
విసరి యుత్తర [1]దిక్కున వీచి వైచె. 280

కృష్ణుఁడు భూతద్వయమును కైలాసాద్రిపైఁ బడవైచుట.

క. వైచిన నిటుపుటఁ గైలా
సాచలశిఖరమునఁ బడి మహోద్భూతమతులై
రాచంద నెల్ల హంసుఁడు
చూచి హరిం గ్రోధపరవశుండై పలికెన్. 281

ఉ. విఘ్నము చేసె దేల పృథివీపతిలోకము గప్ప మిచ్చె శ
త్రుఘ్నత రాజసూయమఖదోహలి మాజనకుండు సత్కృపా
నిఘ్నుఁడు నీకింత దోడ్పడిననిన్ను ముదంబునఁ జూచునీశిరో
దఘ్నము లింకఁ దెమ్ము కపటంబునముగాఁ గనకంపుఁగాలువల్.

ఉ. రాజుల కేను రాజ మఱి రాజశిరోమణి రాజు దేవతా
రాజికి నెల్ల నీవసమె రానెదు నాసరివాఁడుగా [2]విసీ
తేజము మాలి తంచు నతితీక్ష్ణశరం బరిఁ బోసి యేసినన్
భ్రాజిత మయ్యె నప్పు హరిఫాలమునం దిలకంబుపోలికన్. 284

వ. ఇట్లేటు పడి విచారించి.

మ. ప్రకటస్యందనకేళికిం దగినసారథ్యంబు చేయంగ సా
త్యకిఁ జాలించి తదాత్తచిత్రగతిరథ్యాడంబరం బొప్ప దా

1 దిక్కునై. 2 నిసీ.

రుకుఁ డేగం గడకాఁడిపై హలుతపహాక్రూరాస్త్రసంధానకా
ర్మకహాస్తుండు ముకుందుతనుండు పలుపుం గ్రోధాంధుఁడై
హంసుతోన్. 285

ఉ. ఏమిర హంస కంసనరకేంధనబంధుపమచ్ఛరానలం
బామిషముం గొనం గలదు నీ విటిపింపఁగ నిప్డు నేఁడు సం
గ్రామము చేసి సన్నడంగు కప్పము పెప్పము సీసు నేల నా
నాముని బోధలం గమరినాఁడవు కాలిసగ్రోటచంపు నైమ.

క. నినుఁ బోరిగొనియుద నిదెపో
జనులు మునులు విని ప్రమోదసంపదఁ దేలన్
మనుజాధమ యని తొడిగిన
యనలాస్త్రం బేసె సదయ లంటఁగ వాఁడున్. 287

క. వారుణబాణంబున నది
వారించె ముందరి యేసె వాయవ్యాస్త్రం
బారాజసుమాయం దది
బోరన మాహేంద్రబాణమున నడఁగించెన్. 288

తే. హరి ప్రయోగించె మాహేశ్వరాస్త్ర మస్స
డతఁడు రౌద్రాస్త్రమునఁ దోన యడ్డగిచ్చె
నిట్లు ప్రతిబాణముల హంసుఁ డప్డుఁ గుందు
లేక పోరాడె శౌరి యుద్రేక మెసఁగ. 289

మ. సరిగాంధర్వము రాక్షసంబు మఱి పైశాచంబు బ్రాహ్మంబునన్
హరియేసెన్ వరుసస్త్ర మస్త్రములనాహంసుండుఁ గౌబేరమా
సుమమున్ యామ్యము వారుణంబునను దేవాగ్నేయాస్త్రంబు
ల స్సాళించె సద్దలించినాల్గిట రణోన్మాదోద్భటాహంకారుఁడై.

గీ. అచ్యుతుఁడు బ్రహ్మశిర మనునస్త్రమేయ
హంసుఁ డాయస్త్రమున నది యడఁగఁజేసె
నచ్చెరువు నొంది మురవైరి యమునలోన
వార్చి నచ్చి మహోగ్రభావంబు దాల్చి. 291

చ. తొడిగిన వైష్ణవాస్త్రమునఁ దృంగితి పొమ్మని హంసు నేసినం
బిడుగులపిండు వోలె నతిభీకరతం జను దేర మాఱుగాఁ
బొడుగు శరంబు లేక తఁడుఁ దోఁపు బెగ్గిల మెత్తిప్రేయఁగాఁ
గడుపడిఁ దేరు డిగ్గి పడెఁ గాళియనాగమహాహ్రదంబునన్.

కృష్ణుఁడు హంసుని యమునలోఁ నడుగంటఁ ద్రొక్కుట.

మ. కడువేగంబున హంసుపై నుఱికి యాకంసారి కాళిందిలోఁ
నడఁగాలం దలదన్నె లోకు లెఱుఁగన్వాఁడంతలోఁ జచ్చెనో
చెడెనో యెక్కడవోయెనో యొకఁడునుం జెప్పంగ లేఁడప్పుడే
పడెఁ బాతాళభుజంగవక్త్రములనప్పాపాత్ముఁడంద్రెప్పుడున్.

ఉ. ఈతెఱఁ గాచరించి రథ మెక్కె మురారి ధరాధినాథ నీ
తాతపితామహాం డయినధర్మతనూజుఁడు రాజసూయవి
ఖ్యాతి నపూర్ణుఁడయ్యెడల హంసుఁడు ప్రాణముతోడ నున్న నే
లా తుద చేరు నధ్వరము లావున వాఁడు రేగు నేలకై కొనున్.

క. వరములు శరములు హరుచేఁ
దిరముగ హంసుండు నడయుదినమునఁ గాదే
ధర నవతరించె లక్ష్మీ
శ్వరుఁడు జగన్నాథుఁ డవుడు వార్ష్ణేయుం డై. 295

వ. అద్దేవుండు గలుగుటం జేసి కౌంతేయు రాజసూయంబు నిర్వ
హించె నట్లు యమునమడుగునం బడినహంసుండు పోడను

డంగుట సకలగంధర్వులు హరినామకీర్తనంబున గీతంబు
లొనర్చిరి తత్సమయంబున. 296

క. హలధరునితోడ డిభకుఁడు
దలపడి పెనఁగునెడ సూర్యతనయాసలిలం
బుల మునిఁగి హంసుఁ డిలిఁగెం
దలఁకున ననిపలుకు వినియెఁ దత్రత్యులచేన్. 297

మ. విని వేగంబునఁ బాఱుదెంచి యమునావేగంబునం బాకశా
సనశస్త్రప్రహతిం బయోధిఁ బడునాశైలంబుచందంబునన్
మునిఁగెన్ వెంట హలాయుధుండు దలఁకన్ మోహాంధ
కారంబులోఁ, మునిఁగం దజ్జల మెల్లఁ దల్లడపడ స్రుక్కి ప్రెట్టు
వెల్లెన్ వడిన్. 298

వ. ఇట్లు డిభకుండు యమునాజలంబుల మునింగినహంసుం
గానక యిట్లని విలాపించు. 299

సీ. నాయెల్లిసీడన నరలోక మేలుదు
నసులాపు నటితిపాలయ్యె నన్న
దేవేంద్రునకు నైనఁ జేఱి చూడఁగ రాని
గౌరవోన్నతి నీటఁ గలసె నన్న
పార్వతీపతి చేతఁ బడసినదివ్యాస్త్ర
భూరిసంపద వెళ్లిఁ బోయె నన్న
వలరాజునకు నైన వర్ణింపఁగాఁ దగు
తనువిలాసం బేఱు గొనియె నన్న
తే. యన్న నీయట్టియన్న న న్ననుదినంబు
గారవింపఁగ నుండ నేఁకరుదు నింక

నింకఁ జాల నెవ్వగలచే నిచట నిలువ
నాకు నేల నీ[1]తోడిదే లోక మన్న. 300

చ. అనుచు విలాపనాలసత నాయమునానదితీరభూమికిం
జని హరిఁ గాంచి యోరి పురశాసనశిష్యుని హంసుఁ గానవే
యనుటయు వాఁడెపో యమునయందు మునింగెననంగ
నెండియుఁ, మునుఁగుచుఁ దేలుచుఁ డిభకమూఢుఁడు
హంసునిఁ గానఁ డెయ్యెడన్. 301

క. ప్రేలెడుపెండ్రుక లిసుగడఁ
దూలఁగఁ దలయూఁచుఁ దొప్పదొప్పన నోరుం
గేల నడిచికొను సెలవుల
లాలలు దొటఁగంగ నన్నలా యని యొఱలున్. 302

క. తాలం దల యడిచికొనుఁ
నేలం బడి పొరలు లేచు నెత్తురు లుమియుం
గేలిఁ బడి రిపులు చూడఁగ
నాలుక వెలికికొనుఁ జావునకుఁ దన్నికొనున్. 303

వ. ఇట్లు దుర్మరణంబున హంసడిభకులు వాలిసిరి తదనంత
రంబ గోవిందుండును గోవర్ధనాచలంబున బలభద్రసాత్యకి
ప్రభృతి యాదవలోకంబుతోఁ గొంతవడి వినోదించు నవ
సరంబున. 304

—యశోదయు నందుఁడునుఁ గృష్ణునిఁ జూడ వచ్చుట.—

శా. గోపాలాగ్రణి రేవతీరమణుతో గోవర్ధనాధిత్యకా
వ్యాపారుం డయినాఁ డనంగ విని భావం బెతదాలోకచిం
తాపూర్ణంబుగ నందగోపుఁడు యశోదాదేవియున్వచ్చిభ

---

1 లోకమగుదు నన్న.

తోయపానీతము లైనకానుకలుచాఱొప్పించి రేఁపల్లెటుతోన.

క. ఇతరేతరసందర్శన
కృతాభివాదనుల రామకృష్ణులఁ బ్రీతిన్
సతియును బతియుం జూచిరి
సుతులుం బితృభక్తి నెఱయఁ జూచిరి వారిన్. 306

వ. అప్పు డాముురాంతకుండు నందగోపునితో నిట్లనియె. 307

సీ. పసి గ్రేపుఁ బెనుచునే? పాఁడి మొల్లం బెట్టు?
మేకము దాఁటదు గదా? మేపు గలదె?
తోడకాలితలుపుల విడుతురా తోడితోడి?
జన్నెలఁ బరివట్టుజాడ గలదె?
పలికల్ల పైతురా వేల్పులకుడుపుచోఁ
గడుపులో నే[1]పోతు గడవఁ బాఱు
[2]సలగ[3]పన్నులు గొన్ని జట్టి చూపదు గదా
బెదరిన నిలు సూఁతఁ బెట్టఁ గలదె

తే. వల్లె వైచువా రెవ్వరు మల్లరాల
లంపు గలతోట్టులను గూయ లాపు గలదె
యేప్పుదాఁటులలోఁ దోఁజఁ గెలుఁగఁబడిన
[4]పరికరము కోడె లమ్మెడుపాటి గలదె. 30[8]

వ. అనుటయు నతండు. 30[9]

క. నినుఁ గన్నులార నెప్పుడుఁ
గనుఁగొనఁగా లేనివగపు గల దొక్కటియున్
వనజోదర నీయాదర
మునఁ దక్కినపసుల మాను మోదము గొఱఁతే. 31[0]

1 తొట్టు. 2 సలిగ; సలిగె. 3 పన్నులఁ. 4 పదుదరము.

వ. అనుటయు నచ్యుతుండు యశోదం జూచి యిట్లనియె.

శా. తల్లీ నిన్నుఁ గనుంగొనంబడయుటం ధన్యుండనై తిం జగం
బెల్లన్నిన్ను నుతించి మ్రొక్కిన ధనాధీశోన్నతిం నిత్యమై
చెల్లున్నాకుఁ బ్రియంబు చేయునదిగ్గాని చెన్నొందునావారుని
న్నుల్లంబారఁదలంచువారుపరమాయుఃప్రాపితారోగ్యులున్.

వ. అనుచు నయ్యిరువురకు యథోచితోపచారంబు లాచరించి నిజనివాసంబులకు నీడ్కొల్పి యనంతరంబ మురాంతకుం డు పుష్కరసరోవరంబునకు వచ్చి యందలి మునీంద్రులం గాంచి వారిచేత నర్ఘ్యపాద్యంబులు మొదలగునుపచారంబులం బరితోషంబు నొందినపిదప వా రిట్లనిరి. 313

క. ఓహో! విచక్రుఁ జంపుట
సాహస; మెట్టు లైన వానిఁ జంపం గలరే?
యాహవసడిభకు లెవ్వరి
చే హాతు లయ్యెదరు నీవు చెలుపక యున్నన్. 314

వ. అని కొనియాడి యద్దేవునితో వెండియు. 135

సీ. చక్రంబు మేదినీచక్రంబు నేదేవు
దక్షిణబాహుసౌందర్య మొసఁగు
జలజంబు నొకపాణిజలజంబు నేదేవు
సవ్యభుజంబుతో సరస మాడు
రత్నంబుఁ గామినీరత్నంబు నేదేవు
వక్షస్థలంబున వన్నె మిగులు
నోఘుంబు దాసవారోఘుంబు నేదేవు
చరణపల్లవసమాశ్రయము నొందు

తే. భానుమండలమును సుధాభానుమండ
లంబు నేదేవుకన్నుల లాగు వడయు
దేవదేవు నద్దేవునిఁ దెలియువాఁడు
దేవదేవునిరూపంబుఁ దెలియువాఁడు. 316

మ. అనితన్నుం గొనియాడుసంయములనత్యానందవృష్టింగనుం
గొని తీపారెడుమాటలం జవులు పెక్కుల్ చూపి వారందఱం
బున వీడ్కొన్న యనంతరంబ మిగులం బొంగారుసైన్యంబుతో
జనియెన్ ద్వారవతీపురంబునకుఁ గంసధ్వంసి నిశ్చింతుఁడై.

వ. ఇట్లు విచక్రవిదారణంబు చేసి హంసడిభకవధం బొపాదించి
మునియతీంద్రనివహంబునకు మోదం బొనరించి నిజనగరం
బున నీలవర్ణుండు నిత్యోత్సవపరిపూర్ణుండై యుండె నద్దే
వునిగుణంబులు గొనియాడుటకు సహస్రచతురాననులకుం
గొలంది గాదని వైశంపాయనుండు జనమేజయునితో
నింక నేమి విన వలతు ననుటయు. 318

ఉ. సారసనీలతామరససన్ముదకారణనేత్ర నిర్మలా
దారవిహారమానసవిధాయితతాపసముఖ్యసంతత
స్ఫారతరార్చనాకరణపాత్ర రమాగిరిజానితంబినీ
చారుమనస్సరోజచరషట్పదరాజమరాళనాయకా. 319

క. చక్రపరశ్వథగాసుతదో
ర్విక్రమజితదానవేంద్ర వివిధవినోదా
పక్రాంతహృదయభవ్యా
శక్రప్రముఖామరౌఘసతతనిషేవ్యా. 320

మాలిని. జలధిగిరినివాసా చంచదుద్యద్వికాసా
విలసితవరహాసా వృత్తసచ్చిద్విలాసా

ప్రళయబహుళయాపా పండితాంతఃప్రదీపా
దళితవిబుధతాపా దైత్యసంహారికోపా. 321

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బైన శ్రీమహాభారత కథాసంతతంబున శ్రీమత్సకలభాషాభూషణ సాహిత్యరసపోషణసంవిధానచక్రవర్తి సంపూర్ణకీర్తి నవీన గుణసనాథ నాచనసోమనాథ ప్రణీతం బైన యుత్తరహరివంశంబునందుఁ జతుర్థాశ్వాసము.

పంచమాశ్వాసము.

క. శ్రీనిశ్శ్రేయసకాంతా
నూనవ్రతభాసి దక్షిణోదార సప
ర్యానందిత చిత్తా[1]ని
ధ్యానతనుద్యుతినవీన హరిహరనాథా. 1

క. జనమేజయుఁ డిట్లను న
మ్మునితో హరివర్ణనంబు మును పలుమాఱున్
విని తనియదు మది గ్రమ్మఱ
వినఁ గోరెద ననుడు నతఁడు వేడుకతోడన్. 2

వ. మున్ను మురాంతకుండు చేసినలావు లెన్నియెన్ని. 3

క. ఏణాంకధరుఁడు దోడుగ
బాణుఁడు మొగరింప బాహుపంక్తి [2]శతంబున్
క్షీణముగ నఱకి వానిం
ప్రాణముతోఁ బట్టినిడిచె బలిమథనుఁ డనిన్. 4

---

1 విద్యానంతఘ్యానరూప. 2. శతం బ, క్షీణగతి.

వ. అని మఱియుం గుమారుండు సహాయుం డగుటయుం బర
మేశ్వరుండు నిత్యసాన్నిధ్యంబు చేయుటయుం గాత్యా
యని జననీత్వంబు నొందుటయును నతనికి గాణాపత్యంబు
గలుగుటయు నెఱింగించి యింతవట్టునుం గలుగునతండు
హరిచేత హతుం డయ్యె ననుటయు జనమేజయుండు తత్క
థాశ్రవణకుతూహలి యైన వైశంపాయనుం డిట్లనియె.

సీ. బలితనూజుం డైన బాణాసురుండు వాల్గి
కార్తికేయుని శూలి గారవించి
ముద్దాడు నెడ చూచి మోదంబు ఖేదంబుఁ
బొడమ నెమ్మనములోఁ గొడుకు నిట్లు
పాటింపఁడే తండ్రి పని యేమి కటకటా
నాతండ్రి యుండిన నన్ను నిట్లు
పాటించు నిటమీఁదఁ బరమేశ్వరుఁడు తండ్రి
గాకున్న జన్మంబు కసటు వోదు
తే.[1]తపము మెచ్చ కద్దేవుండు తండ్రి గాఁడు
గాన మెచ్చింతుఁ దపముచేఁ గానలోన
నతనిఁ బంచేంద్రియంబుల కప్పగింతు
మానసంబున [2]కట తెత్తు మదనహరుని.
6

మ. అని బాణాసురుఁడీసు రోసము మనఃకార్యాహంకృతుల్ మానసం
బునకుం దవ్వులవై చినిశ్చలగతిం ముగ్ధేందుచూడామణిన్
మునిసంఘాతశిరోభిషిక్తచరణాంభోజాతసంభూతనూ
తనరాగద్యుతిభాసురుం బురహరుం దత్త్వస్థితిం జూచుచున్,

1 తగవు. 2 కడఁజేర్తు.

వ. ఇట్లని స్తుతియించు. 8

బాణాసురుఁడు శివుని సేవించి వరములఁ బడయుట.

ఉ. కొలువఁగ నేర నిన్ను శతకోటివిభాకరతేజు డగ్గఱం
బిలువఁగ నేర నిన్ను మునిబృందవివేకవిమర్శదూరునిన్
విలువఁగ నేర నిన్నుఁ బృథివీవియదంతరభిన్ను నేమిటన్
నిలువఁ గదయ్య నాహృదయనీరజకర్ణికపై మహేశ్వరా.

[1]చ. కలఁగనివారునిన్ను మదిఁగౌఁగిటనొత్తెడువారు ముక్తికిం
దొలఁగనివారుగాఁ దెలియుదుందలపోయుదులోననాసలున్
నలఁగవుహృత్పయోజసదనంబునకున్నినుఁ దెచ్చునంతకున్
మలఁగఁగదేత్రికోణమణిమంటపదీపికపై మహేశ్వరా. 10

చ. ఒరసిరి నిన్నుఁ దర్కనికషోపలధా[2]రల నన్నిఁ గాన రె
త్తరసిరి విశ్వముం గపిల గ్రామనను నీదెస ముల్లు సూపఁగా
బెరసిరి బ్రహ్మముఖ్యులగు పెద్దలు [3]బచ్చులు పోలెనెల్లచో
నెరసిరిగాని నిన్నెఱుఁగ నేరరు నావశమే మహేశ్వరా.11

గీ. అనుచు వినుతించుచున్న బాణాసురునకు
నంత కంతకు సంతోష మావహిల్ల
నంధకారాతి పొడసూపి యతనితోడ
నడుగు మిచ్చెద నర మన్న నతఁడు పొంగి. 12

క. కడువేడ్కతోడ నీకుం
గొడుకగు స్కందునంతకంటెఁ గోర్కెయుఁ గలదే
జడుఁడనక నన్నుఁ గయికొని
కొడుకూర్పుము నన్నుఁ గార్తికేయునితోడన్. 13

1 ఇది కం. వీ. ప్రతిలో లేదు. 2 రులు. 3 పిచ్చులు.

ఉ. నాఁ పుడుఁ జంద్రశేఖరుఁడు నవ్వుచుఁ బార్వతిఁ జూచి పిఁడుగ
కోవనితా కుమారుఁడు గుహుం డితనిం దనతమ్ముఁ డంచు సం
భావన చేయుఁగాక యొకపట్టణ మిమ్ము విశాఖుఁ గన్నయ
ప్పావకుఁ డేలుత ద్రుధిరపట్టణపార్శ్వ్యమునం బలోపవి. 14
చ. పడగయు వాహనంబు నయి బర్హిణవల్లభుఁ డిచ్చె మూఁడు నె
ర్పడఁగ దియుం గుమారుఁడును బాయని నెచ్చెలిగా సుచరించు నా
వృడు నచలేంద్రకన్యయు భవుం గొనియాడ సరంబు చేత న
క్కొడుకుమహాంధుఁడై వినిజకోటికి గీడ్పరించు చుండెనుసు
మ. గెలిచెం బూర్వనరేంద్రులం బటుపనాగ్నేయాంబసీనాథులన్
నలఁచెన్ దక్షిణరాజపంక్తిఁ బెఱిచెన్ నైరృత్యులం బట్టి కూటినా
నలనై చెన్ జరమాధిపాళి నడఁచెన్ వాయవ్యభూపాలురన్
వోలఁగం బెట్టెసుదీచ్యపార్థివులఁ బోఁ దోలెన్ మహాంశేశులన్
క. గాణాపత్యము నడనెను
బాణుం డిలఁ గార్తికేయపర్వతకన్యా
స్థాణులు పొత్తున మనఁగా
శోణితనగరమున దనుజశోభనకరుఁ డై. 17
వ. ఇట్లు త్రిభువనభవనభారభరణపారీణభుజాస్తంభవిజృంభ
ణంబున సరిలేక కనిమిరిగొనుకరతలంబులతో నక్కనాఁడు
కాలకంధరుం జేరి యద్దేవునకుం బ్రణామంబు సవరించి యి
ట్లనియె. 18
సీ. ఖురఖలీనాఘాతకోలాహలంబుతో
నేమినిర్ఘోషంబు నెఱప లేదు
నఖపుంఖరోచులు నారితో సంధించి
కర్ణావతంసంబు గడప లేదు

మణికిరీటకరోటిమంజీరములు రాయ
వీరమధ్యంబులు వ్రేయ లేదు
పంతిదంతావళదంతంబు లొరయ డా
కినుల వాచవులఁ జొక్కింప లేదు
తే. లేదు ప్రతిభటబాహానలేపమహిమ
లేదు సంగ్రామభీమకేళీరసంబు
లేదు విక్రమక్రీడయును లేదొ యైన
లేదు రాజ్యంబు గలిగియు లేదు ఫలము. 19

[1]సీ. నిండారు తెగఁగొని నిగిడించుతూపుల
వైరిమర్మంబులు వ్రచ్చి వ్రచ్చి
బిగితంపుముష్టికంపితమైనయసిధార
విమతకంఠాస్థులు విఱిచి విఱిచి
అనువొంద నల్గార్చి యుండంద పెసుగద
శత్రుదేహంబులు చదిపి చదిపి
చపల నమ్ముగఁ బర్వశక్తిశూలాదులఁ
బగఱ పేసుఁగు లుర్వఁ బఱపి పఱపి
తే. పదినంబును వృథపోవసీనికడిమి
యొపవఁ బోరాడునాట చెన్నొందె నేని
కూడు చని యగుఁగాక నిష్క్రియ యైన
దర్ప మూరక యూరింపఁ దర మె దేవ. 20

1 ఇది యెఱ్ఱాప్రెగ్గడ హరివంశములోనిది. ఎఱ్ఱనహరివంశము వ్రాఁత ప్రతులన్నింటఁ గానవచ్చుచున్నది. ప్రాచ్యలిఖితపుస్తకశాలలోని సోముని హరివంశప్రతిలోమాత్ర మిది గానవచ్చుచున్నది. తక్కిన సోమునిహరివంశ ప్రతులలో లేదు.

శా. దేవా కయ్యముతోడి వేడుక మదిం [1]దీండ్రింపమత్స్యాండజు న్
త్రోవం జేతులతీఁట వృత్తు ననికోరఁగా దానవుం డైన నా
కీవే చేతులు చేసి తీకసిమి రిం గెట్టోస్తు నోర్తుఁగా రిపు
గ్రీవాఖండనమండనస్ఫురదసిక్రీడాకారములఁ గల్గినన్. 2

[2]క. చేతులకసి వోఁ గయ్యము
చేతవిలిసయట్టివిధము చింతించి నసుగా
ప్రీతుంగాఁ గరుణింపుమ
యాతఁడె నెన వోల్ప రాఁమి యోగి మహేశా. 2

ఉ. నావుడు దేవదేవుఁడు మనంబున నింపుగ నవ్వి వానితో
నీవు మయూరకేతనము నేలఁ బడం బోడగన్న యప్పుడు
శీవిష రాజసారభుజ సిద్ధము యుద్ధమునకు ల్ముదంబని కేఁ
గావలియున్న చోటనయ కాంక్షితరంగ మనంగఁ బోంగు మున్

వ. నిజగృహాంబునకు వచ్చి. 2

ఉ. పండినసంతసంబు సుఖపద్మవికాసవిలాస మొంద బా
ణుండు సభాస్థలంబున మనోరథసిద్ధి యెటులుగాఁ జేయఁ గు
భాండుఁడుమంత్రి నమ్యుఁడను రాధిపునత్రెవితి జూచి నేఁడు
వాంఛ కచంప మ్ము మిగులను బ్బదియు వచ్చిన మేలు చెప్పుమా

సీ. సహజవిగ్రహుఁ డైనహార్ద్ధి చే యెటులుఁగాన్న
చక్రంబు మద్దగాఁ జఱచి యోన్న
పాతాళగత మైనబంధు దానవకోటిఁ
బాటించి తలచూపఁ బంచి యోన్న

---

1 దట్టాడు. 2 ఈపద్యమును ఎల్లినహరివంశములోనిదే. ప్రాచ్యలిఖిత పుస్తకశాలలోని సోమనహరివంశప్రతిలోను గ్ర మిదియున్నది.

నీయింటివాకిట నీలలోహితుకంటె
గుహునికంటె[1] ఘనుండు గొలిచె నొక్కొ
మీతండ్రిచే గుజ్జుమెణకరి గొన్న భూ
గగనంబు లేలంగఁ గలిగె నొక్కొ
తే. లవణసాగరమధ్యంబు లావుతోడ
నేలునప్పుడు మన కెల్ల నింతబంటి
నన్నెఱుఁగ నీక నీకు నేఁ డున్నయునికి
నబ్బె నెబ్బంగి నిబ్బవ మయినఁగుబ్బ. 26

వ. అనుటయు సద్దనుజాం డమాత్యున కిట్లనియె. 27

[2]చ. ఇనసమతేజ వింటివె యతీసభుజక్రమవిక్రమక్రియా
ఘను లగుపోటుబంటులను గాఢతరప్రతిపక్షపక్షభం
జనహృదగ్రైకరంజన విశాల మహాహవమూల మైనయ
య్యని మొనఁగాక కల్గునె సమంచితకీర్తియు ధైర్యమూర్తియున్.

ఉ. లావున నైరిసర్పము వెలార్పక [3]యేఁకరి యున్న చేతులన్
భావభవారిపాదములు పట్టి పరాక్రమకేళిఁ గోరితిన్
[4]తావునసుండి యున్నమిటెట క్కఱము గాలిసయున్న సంగరం
బేసల నైనఁ గల్గునని యోమహాసుఁడ యెందొక మోద మేటికిన్.

వ. అని మఱియును. 30

ఉ. నెయ్యము లేనిసంగతియు నిక్కము లేనివచోవిలాసముల్
వియ్యము లేనివైభవము విందులసందడి లేనిముంగిలిం
డియ్యము లేనిచాగమును ధీరత లేనియమాత్యకృత్యముం
గయ్యము లేనిశూరతయుఁ గైకొనియుండక మెచ్చవచ్చునే.

1 సుఘనుఁగొలిచినొక్కొ. 2 ఈపద్యము ప్రాచ్యలిఖితపుస్తకశాల లోని ప్రతిలోమాత్రమున్నది. 3 యేకరి గొన్న. 4 దేవునపుండి... టెక్కము.

క. అని మాటలాడుచుండఁగ
దనుజకులాధీశు రాజ్యదర్పము త్రెఁగెన్
తునిసినగతి హరు చెప్పిన
పని తప్పక నెమిలిపడగ బల్లున విఱిగెన్. 32

చ. విఱిగినఁ బొంగె సద్దనుజవీరవరుండును మనంబులోఁ బలు
వెలిఁబుసు ఖేదమున్వొలిఁగువిస్మయమానుండఁగా డనుంగమంత్రియు
ల్లెలిఁగి యొఱంగి మారిఁదినయింటిపసన్ముసుచానికేమిఁయని
గలిపిన సొప్పునే విధివికారము దప్పునె యుట్లు ప్రొప్పునే.

వ. అనియె నట్టియెడ. 34

శోణితపురమున దుర్నిమిత్తములు పొడచూపుట.

క. బాణుండు సెలఁగ దనుజ
ప్రాణంబులు వల్లడిల్లఁ బ్రతిభయతర మై
శోణితపురమున నెల్లను
శోణితవర్షంబు గురిసె సురపతి యలిసి. 35

క. మార్జాలంబులు చెలఁగుచు
గర్జించును గోబల నుండి కంపించు బసవు
స్ఫూర్జితనినదముతో ధర
వర్జితపట్వోఁ డయి రంపాలు నడిఁ బట్టె నవిసె. 36

గీ. విసుర కెప్పుడు వెనుగాలి వీవఁ దోఁడఁగెఁ
దోఁచె దక్షిణదిక్కున ధూమకేతు
వసురకన్యలు పూజింప నదుఁగుతోఁడ
నున్నతం బైన రచ్చమ్రా నొఱగి కడన. 37

గీ. కృత్తికలయందు వక్రించి కీడు [1]సూపె
మంగళుండు దివాకరమండలంబు
చ్రచ్చికొని చుక్క నడె నెల్లవారిఁ గలఁచెఁ
గ్రాసనిర్ఘాతపాతంబు గుండె వగుల. 38

గీ. రచ్చమ్రాఁకుల నెల్లను రక్తధార
లుద్భవించెఁ బ్రభాకరుం డుక్కు మడుపఁ
గడఁగి భానునిజన్మనక్షత్ర మైన
భరణి వీక్షించె నది దనపక్షమైన. 39

గీ. తెలుపుఁ గెంపును బ్రక్కల వెలయ నలుపు
మెడ బెడంగుగఁ గొంతంపు మెఱుఁగువోలె
మూఁడువన్నెలతో నొకమొండె మెగసి
సాంధ్యసమయంబునందు భాస్కరునిఁ గప్పె. 40

వ. అయ్యవసరంబునం గుంభాండుం డిట్లని విచారించు. 41

ఆ. వేయిచేతు లిచ్చి వెట్టిఁ జేసినశూలి
బాణుఁ జెఱుపఁ దలఁచి భండనంబు
గలుగఁ జేసె నింక గెలుగు చేన్నేసినఁ
గాచువార లెందుఁ గలరె జగతి. 42

చ. త్రిదశపతిన్ జయించి జగతీతల మంతయు నేలుబాణుఁడే
మదిమది నుండి దానవసమాజము చేటునకై త్రిలోచనుం
గదనము వేఁడె మున్ను బలి గట్టువడెన్ దనకంటెఁ దక్కువే
యిది విధిపో నిమిత్తములు నేమియు నొప్పవు గీడువచ్చునే.

వ. అట్లుం గాక యుద్ధను జేంద్రుం బొడగన్న యప్పుడు. 44

1 సెవర.

చ. హరుఁడు కుమారుకంటెఁ గొనియాడుఁ గుమారుఁడు చా
లఁ గూర్చునా, హరుఁడుఁ గుమారుఁడుఁ బ్రాణసహాయులుగా
నడతేర వీనిపై, నొరులు పరాక్రమించుటకు నోపుదురే
చెడుకాలమైన నె, వ్వరిదెస నేవికారములు వచ్చునో
యింత విచార మేటికిన్. 45

క. తమ చేసినదుష్కృతములు
తముఁ జెఱుపం గాక వేఱ తడసంగలవే
తమ చేసినసుకృతంబులు
తముఁ గాచును రెండు నేల దైన్యంబునకున్. 46

గీ. అనుచుఁ గుంభాండుఁ డరిగె బాణాసురుండు
దనుజసుందరీసహితుఁడై మనసులోనఁ
గెరలియాడుచు మధుపానకేళిఁ జేల
యాహవముఁ గోరుచుండె నయ్యవసరమున. 47

ఇందుధరోపాఖ్యానము.

మ. ఒకనాఁ డిందుధరుండుఁ బార్వతియుఁ గైలాసోద్యానకేళీసరి
న్నికటానేకవిహారదేశముల దైతేయేంద్రకన్యాప్సరో
నికురుంబంబులు పారిజాతకుసుమానీకంబు పైఁ జల్లఁ గ
ల్పకబాణంబుల కెల్లనెల్ల యగుసౌభాగ్యంబుతో నాడఁగన్.

వ. అట్టియెడ. 49

సీ. కిసలయంబులతోడఁ గెంగేలు దడఁ బెట్టి
విరులపై నఖకాంతి [1]విజ్జలొల్చి
లేఁదీగలకుఁ దనూలీలఁ గానుక యిచ్చి
గుత్తులుఁ బాలిండ్లు గొలిచి చూచి

1 విజ్జు.

చలిగాలి నిశ్వాససౌరభంబుల నాఁగి
యళిపఙ్క్తిఁ గురులతో సలుక దీర్చి
పుష్పాళి ¹నెలగండపములు వియ్య మందించి
పూఁదేనెఁ జెమటల బుజ్జగించి
తే. తొడలు ననఁటికంబంబులు మెడలుఁ బోఁక
బోదెలు నెలుంగులును బరపుష్టరుతులు
మాటలును గీరభాషలు మక్కళించి
చిగురుఁబోఁడులు వనకేళి చేయఁ జేయ. 50

వ. వారిలో నొక్కర్తు. 51

మ. సహకారాంఘ్రిపుఁ గౌఁగిలించుకొని వాసంతీలతాకాంత సా
రహరిద్రారసగౌరకేసరములన్ రంజిల్లు మాధ్వీకవా, ర్లహ
రీస్వేదము చూపఁ బట్టపగ లేలా ²యింతటన్ సిగ్గులే, ద
హహాయంచుఁ దొలంగినవ్వెఁ జెలిమాటైముద్దరాలయ్యెడన్.
మ. ఒకరామాతిలకంబు రత్నరుచితో నొప్పారుమందారకో
రకముం గర్ణనతంసత న్నిలుపుచున్ రాఁగాలతాసక్తచూ
చుకచేలాంచలగ్నమైమలంగివిడుమంచుం గేలు³సాఁచెన్ సహా
యకమార్విద్వైగగొన్నమన్మథుని ప్రత్యాలీఢపాదంబు⁴నాన్.
చ. ఒకచపలాక్షి లేఁజిగురుటూయెలఁ గోయిలరాచవారి ని
క్కకు నెలయింప నచ్చుకలకంఠికటాక్షము ⁵తెక్కుతారుస్రు
క్కకపలుమాఱుఁజూపఁజెలికత్తెలు ⁶ముద్దనబావపొమ్మనన్
మొకముసగంబువాంచెమణిముద్రికలంజిఱునవ్వుగప్పుచున్.

1 నొసలిగంబురు. 2 యింతలో. 3 సారించెసా. 4 లన్; గాన్.
5 తెక్కుడాగి. 6 ముద్దులపాప.

చ. లలన లతావితానముల లత్తుకరేనులఛాయ చల్లుచే
తుల [1]సెలగొమ్ములందికొనఁ దోరపునవ్వులు పిక్కటిల్ల నె
చ్చెలులు చెలంగిమావిరులు చెందొవలగుత్తి సనంపదంబడం
బలిరులుగోయుఁ రాచిలుక బోటులఁ బేటులునాసచేయఁగన్.

సీ. సుడిగొన్న చిగురాకుజొంపంబు . గెంపాగు
తలమీఁద మల్లికాదామ ముడఁచి
నిడుదతామరతూఁడు నెట్టెంబు సుట్టి పైఁ
బటికంపుఁగడియంపుభాగ మమరి
తోన యాఁక్రేవఁ జెందొవతేనె హత్తించి
మెడచక్కఁ గస్తూరి [2]మెదిచి పూసి
పాయ గొమ్ముల సల్లఁబట్టు దగిల్చి యమ
క్కొనయాకుపై పెండికోర పెట్టి
తే. ధవళకేతకీధూళిగాత్రమునఁ [3]జరిపి
మోకమామిడి కొనకొంత త్రొక్కి నిలిచి
యొడలిలోఁ జక్కసగము నా కొసఁగు మనుచు
నద్రికన్యక తలవాంచి హరుఁడు నవ్వ. 56

వ. తదనంతరంబ. 57

చ. నడపు తెలుంగు మాటజతనంబునపాంగవిలాసముల్ ముసుం
గిడిన బెడంగు ముద్దుమొగ మింపుక వంచిన సిగ్గుఁ బార్వతిం
దడఁబడుపంగ నొప్పెసఁగ పర్వకవైరికి నాసపాటుగా
నడరుచుఁ జిత్రరేఖ యనునచ్చరనెచ్చెలులిచ్చ మెచ్చఁగన్.
క. అద్దేవుండుం బైపడ
గద్దింపుగ శైలకన్య కసు గీఁటంగా

1 సెలగొమ్మ. 2 మెది. 3 జఱచి.

బెద్దవడి నటించుచు న
మ్మద్దియ చిఱునగవుతోడ మ్రొక్కుచు నిలిచెన్. 59

చ. నిలిచినచిత్రరేఖఁ గని నీలగళుండు మొగంబు వాంచినం
గలకల నవ్వ నంబిక వికాసముతోఁ జెలికత్తె లింక సి
గ్గులుడుగ మానుమంచుఁబయికొంగెడలింపనపాంగరోచులం
గలఁపెఁబు రారి శైలసుతకన్నులవెన్నెలగాయుమించులన్.

వ. ఇవ్విధంబున. 61

క. సర్వర్తుక మగువనమున
సర్వజ్ఞుఁడు కేళి సలిపె సలిలక్రీడా
గర్వము మనమునఁ బొడమ న
పూర్వగతిం దటిసె నేఱు వొలఁతులుఁ దానున్. 62

వ. అప్పుడు. 63

చ. తరుణులనీరమద్దియలతాఁకునఁ జిందఱవంద లైనక్రొ
న్నురుగులతోడ శైవలము నూలుకొనంగ నితంబపంక్తిపై
బొరలుఁ దరంగరాజి విరిపూవులనీడినకుంతలంబులం
బరగుపదంబులం దెఱఁగి పైపడ నేర్చువిటాళికైవడిన్. 64

చ. తలిరులఁబోఁకెనో దొనలఁదాఁకెనొ తొండపుఁబిండుఁబ్రాఁ
కెనో, పులినము లెక్కెనో కనకపుంగలశంబులు ద్రొక్కెనో
మెఱుం, గులగమిఁ జిక్కెనో యనఁదగుం దలఁపంగఁ దరం
గమాలికల్, మెలఁతలయంగసంగతులమీఁదికి మీఁదికి నా
సచేయుచున్. 65

సీ. అరుణారవిందంబు లని మ్రొక్కెనో కాని
చిగురుటాకుల నింత సేర రావు

పులినంబు లని చాల బుజ్జగించెనో కాని
    మరుచక్రముల నింత మరిగి రావు
చక్రవాకము లని సవరించెనో కాని
    కరికుంభముల నింత గదియ రావు
గండుమీఁ లని చాల గారవించెనో కాని
    పూవుఁదూఁపుల నింత వొంది రావు
తే. తరఁగ లాత్మీయధనములదాయలైన
చరణములు నితంబములును జన్నుఁగవలుఁ
గన్నుఁగవలుఁ దోతేర శృంగారజలధి
తరఁగ లింతులు పైకొన్నఁ బలఁకినట్లు. 66

చ. అలఁతితరంగలుం దఱులునంబురుహంబుమొగంబుపట్టవం
బులు సలకంబులుక్క సుడియుఁ బొక్కిలి నెక్కుఁడుసు వేడ్కనే
యఁగా, నెలఁతుకసంగడిం [1]గమలి నింగిని జుట్టెడుమిన్ను నీ
రిపైఁ, గొలిచి భవాని చేర్చెఁ జనుగుబ్బలజోడుగ జోడు
జక్కవల్. 67

చ. కరఁగినపూఁతచేఁ గనకకందుకకాంతి వెలుంగుచున్న లం
బిగొను వొడ్డము త్తియపుఁబేరులు వాయఁగ మన్మథాంక
ముల్, దరుణుల నంబికావిభుఁడు దార్కొనుచోఁగనుచా
టు మాటుగాఁ, దరఁగలు చల్లుశీకరవితానము మానము
గావ కుండునే. 68

చ. తరళతరంగమాలికలతాఁకున కొగ్గికొనంగఁ గామినీ
కరములు దాఁకి శీకరనికాయము దక్కుచకుంభరాజిపైఁ

1 కమలినిం గని చుట్టెడు నీరుమిన్నుపైఁ.

బరగినఁ దోఁచె భావభవుఁ బట్టముగట్టునెడం బ్రవాళభా
సురముఖపూర్ణకుంభశుభసూచకనిర్మలమౌక్తికాకృతల్.

క. కరసరసిరుహంబున నొక
సరసిరుహంబమర వదనసరసీరుహముల్
బరిమళవశమునఁ మోపుచు
ధరణీధరతనయ దొంతితామరఁ జూపెన్. 70

ఉ. చెందొవరేకు ఫాలమునఁ జేర్చి ప్రఫుల్లపయోరుహంబుచే
నందముగా బిసావళి భుజాంతరముం గదియించి యుత్పలా
మందమరీచి మేచకచమత్కృతిచారుగళోపచార యై, సుం
దరి యొనర్చెనచ్చిహరుచూపులకుల్ హరుఁడయ్యెనయ్యెడన్.

వ. మఱియునుం గొందఱు దెఱవలు పలుదెఱంగులం గఱకం
ఠుఁకై నడి విడంబించునెడ మృడాని ముఖవికాసంబువిలాసం
బునకు విలాసం బొసంగ నెసంగినయాసపాటుచే నాసన్నస
మాసీన లై బాణాసురకన్య యగునుషాకాంత యి ట్లని
వితర్కించు. 72

సీ. సల్లాపనవసుధాసారంబు చెవిఁ గ్రోల్వఁ
జెలికత్తెఁ బుచ్చి మెచ్చించువాఁడు
నానందమకరంద [1]మందంద పైఁ జిందఁ
గడకంటిచూపులఁ గప్పువాఁడు
ఘర్మాంబుబిందుముక్తా[2]విభూషణము లు
ప్పతిలంగఁ జేసేతఁ బట్టువాఁడు

1 మదని పైఁ జిమ్మంగ. 2 భూషణము లుప్పతిల్లంగఁ జేసేతఁజల్లువాఁడు.

మఱపుమున్నీటిలో [1]మానంబు లూటాడ
బిగియారుకౌఁగిట బెరయువారుఁ
తే. బోలయలుకఁ బాసి తెలచినఁ బొందువారుఁ
జతురతరవిహారంబులు సలుపువారుఁ
బ్రథమజన్మంబునం దెంతభాగ్యవతులొ
మగలు మన్నింపఁ బెంపారుమానవతులు. 73

వ. అని విచారించి చెలికత్తెలతోఁ దనతలంపు విడల నాడుచుట
యును. 74

చ. విని చలిగొండకూలు గడు వేడుకచూపుల గారవించి య
ద్దనుజతనూజతో నభిమతం బొడగూడెడు నింత సంతసం
బని గలదే మనోభవునిపట్టము గట్టికొనంగఁ జాలుబా
ణుని మగనిం గవుంగిట ననారతముం గొనియాడదోచెలీ.

ఉ. నావుడు నాసరోజముఖి నవ్వికతోడ భవాని కిట్లనుః
దేవి మదీయవాంఛితము తెల్లముగా నొడఁగూడుసంటి నా
కావిధ మెన్నఁ డబ్బునొ దయామతి నానతి యిమ్మసంగనో
రా! వలరాచవేగిరము రామకునంచుఁ జెలంగి నవ్వుచున్. 77

వ. అద్దేవి యిట్లనియె.

గీ. కడఁగి వైశాఖశుక్లపక్షంబునందు
ద్వాదశి దినాంతవేళ సౌధంబుమీఁద
మదనకేళికిఁ గలలోనఁ గదియు నిన్ను
నెవ్వఁ డాతండ మగఁడు నీ కిందువదన. 78

క. అన విని మనమునఁ బెనఁగొను
మనోరథము చేరినట్ల మానిని దొలఁగం

1 మానసంబులు దేల.

జని సంతసిల్లె దేవియుఁ
బినాకియును జెలులు నిష్టభృత్యులుఁ గొలువన్. 79

క. వనకేళిని జలకేళిని
వినోదములఁ దేలి తనిసి వీణావేణు
ధ్వనులును గాయకపాఠక
నినాదములు వినుచుఁ దూర్యనిస్వనములతోన్. 80

వ. పురంబునకు మరల నానతి యిచ్చి నిర్గమించున. 81

క. దినసావసానమున భవ
భవానులుం జెలులుఁ దురగభద్రేభరథా
దివివిధయానము లమరం
దివిఁ గొండలు నడుగ నడుగు దెంచిరి పురికిన్. 82

వ. వచ్చిన కతిపయదినాంతరంబున. 83

ఉషాకన్య స్వప్నముం గని పరితపించుట.

శా. ఆదైతేయతనూజ నింగి న[1]డునావార్ష్యంబుపై నొక్కనాఁ
డేటన్కుం జలిపండు మందుకొనఁగా నేకాంతనిద్రారతిక
మోదింపంగలలోఁగుమారుఁడొకఁడేమోచేసినం దాల్మి పెం
పేదిన్ దిగ్గన మేలుకాంచి నయనోద్వీక్షాశ్రుసిక్తాస్య యై. 84

క. ఎలుఁ గెత్తి యేడ్చుఁ దనదుం
దొలుసమ[2]రత నిక్కమైన [3]దురపిల్లుఁ గటా
కల మిటు దూపితి మగునే
చెలులు నగం దనగుణంబు చే సని వగచున్. 85

వ. అట్టియెడం జిత్రరేఖ యను చెలికత్తె పొడచూపి యుషా

1 డఁగా. 2 రతి. 3 దురుపిల్లు.

కన్యకచేత నద్భుతికారణం బెఱింగి యుల్లస బుజ్జగించి
యక్కాంతతో నిట్లనియె. 86

చ. నలినదళాక్షి నీవు బలినందనుసూనుఁడు బట్టినిప్పు డొ
క్కలమున నొక్కరుండు దనకౌఁగిటఁ జేర్చెనటంచు విన్ననీ
రొలుకఁగఁ జెప్పితివె? యిది [1]కోడక నొంపఁగ వానిఁ గాదలల్
గలవు విచారహీనవయి కంపము నొందెదవే తలోదరీ. 87

వ. అట్లుంగాక. 88

చ. గెలిచినవాఁడు నేఁడు రణకేళిఁ బురందరుఁ బద్మజేంద్రముఖ్
వెలిచినవాఁడు దేవతల వెట్టికిఁ బట్టినవాఁడు ఘూర్జటిన్
విలిచినవాఁడు భక్తిమయుఁడై త్రిపురఘ్ను నేకవీరుఁడై
నిలిచినవాఁడు శౌర్యమున నీజనకుండు భయంబు దేనికిన్.

క. ఏయెడ భయము మెఱుఁగఁడు దై
తేయాధిపరక్షితులు సతి జగతిజనుల్
మీయింట నీవు నమ్మతి
చేయుదు రే యొరులు నిప్పుఁ జెద లంటు నటే. 90

వ. అనుటయు నమ్ముగ్ధకాంత యిట్లనియె. 91

సీ. మాతండ్రి కొలువులో మానినీతిలకంబ
రమ్మునాపేరు నమ్ము మోము
నాతోడినీడ వై నను బిన్న పెద్దగా
సవరించుమీనాపు జాలువారెఁ
[2]బ్రతిదేవతలు నన్ను బయల నెత్తినదెవ్వ
యలఱచెదిమానిని మనుట దప్పు

---

1 కోడకు చెప్పఁగ దేల మెచ్చితిం, గలవు; ...నొంపఁగ నేటికీ తలల్, గలవె. 2 పతిదేవతలు; పరిజనంబులు.

నల్లపో ల్లెలుఁగనినాకులం బనుమంచి
మఱుఁగుజీరకుఁ జాల మైల సోఁకె
తే. నింక మెచ్చనివారు మో మెత్తి చూడఁ
గూడదు చవిగాఁగఁ గుడుచుట గూడదు నమ్మ
నమ్మ కిటమీఁద నేను బ్రాణానఁ గలిమి
చెలిమి మఱచక తలఁపుమీ చిగురుఁబోఁడి. 92

క. అని వెక్కి వెక్కి యేడ్వఁగ
వనజాననఁ జేరి సఖులు వల దుడుగవకా
నిను నెవ్వతెఁగాఁ దలఁచితి
వనదయునుంబోలె నేల యలమట గుడువన్. 93

ఉ. ఇంతకు మున్న యిచ్చెలువ లెవ్వరుఁ జూడరు నిన్ను నేఁడ కా
వింతగ వచ్చితే కతలు వేయును నేటికి నన్యసక్త మై
చింతయు భాషణంబులును చేఁతలు నీత్రివిధంబు నీడు గా
కింత దలంక నేల కల నెవ్వఁడు దగ్గఱె నేని సెగ్గమే. 94

క. మనమున నొరుఁ దలఁపవు మా
నిని నియతమ బ్రహ్మచారిణివి నీచరితం
బునఁ గీడు గలుగఁ జేసెదు
కనుఁగొన నెవ్వరికి వశము కాలము గడపన్. 95

క. అని చెలులు పలుక నేమియు
నన నేరక యూర కున్న యసురేశ్వరనం
దనఁ గనుఁగొని కుంభాండుని
తనూజ యగుచిత్రరేఖ తా నిట్లనియెన్. 96

చ. ఎఱిఁగితి నీతెఱంగువిను మిందుముఖి యొకనాఁడు ముగ్ధలం
దఱమును గూడియాడఁగ సుధాకరశేఖరుకాంత నీమదిఁ

నెఱసినకోర్కి దీర్ప నొక నేర్పరి నీకల వచ్చు నంటనుం
దఱియిదివో దినంబునుసుధాభవనంబునుఁబ్రొద్దుఁ జూడఁగన్.

క. మఱచితిగాక లతాంగి
కఱకంఠునితోడ నాఁడు కాత్యాయని నీ
[1]నెఱ నెఱిఁగి నాఁడు సెప్పిన
తెఱఁ గిది సమకూడె నింక దిగు లేమిటికిన్. 98

వ. అనుటయు నబ్బోటి చిత్తంబున నాటం బఱిగిన పరిభవాభి
మానంబు విరిసినఁ గన్నీరు దుడిచికొని కొసలు సాగుకో
ర్కులు గులుకుతలంపులఁ దమకంపు మొలకలు పొడమం
గడమ వడసలజ్జ కడకన్నులం బెరయ నుండె నప్పుడు 99

మ. పరపయ్యెం బరిభోగవాంఛ బడవం బాలయ్యె నిద్రాగతుల్
పొరపయ్యెం బలుదాల్మి వింతవగఁ బ్రంబోవయ్యె నాలాపముల్
నెరపయ్యె న్మదనానలంబు పరుస న్నీరయ్యె నాలేపముల్
[2]పొరపయ్యె న్ననువల్లి బాణసుతకున్ బోలింతలం దూలుటన్.

క. లోఁగిటికి రానిరూపముఁ
గౌఁగిటికిన్ రానిపొందుఁ గాఱింపంగా
మూఁగినకుసుమశరంబుల
చేఁ గలఁకలఁ గందె నతివచిత్తం బంతన్. 101

వ. ఇట్లు హృదయంబునం గదిరినమదనానలంబుచే సుడిలఁగొని
యాసుదతి చిత్రరేఖ కిట్లనియె. 102

చ. ఉడిగి మడింగి మైమఱచి యున్నతఱిం గలలోనఁ జేరి నె
క్కడిమగవాఁడొకో! యనుచుఁ గందఁగ మేల్కొను టొ
నతండ యి,ప్పుడు మగఁ డంచుఁ గోరుటకుఁ బొందుగఁ జె

---

1 నెఱి యె. 2 పొరుపయ్యెన్.

ప్పితి ముల్లు పుచ్చి కొఱ్ఱడఁచినచంద మయ్యెఁ గమలానన
యీవిరహానలంబునన్. 103

క. నీముడిచినముడి విడువఁగ
నేమెవ్వఁట నేర మింక నీసౌభాగ్య
శ్రీమహితునిఁ బతిఁ గూర్పం
గామిని నీకంటెఁ జెలులు గలరే చెపుమా. 104

చ. అనుటయుఁ జిత్రరేఖ దనుజాధిపనందనతోడ నిట్లనున్
నినుఁ గలలోనఁ బైఁ బడిననేర్పరిమ్రుచ్చు నెఱుంగుదేని న
య్యనుసరిరూపుఁ గైవడియు నన్వయముం జరితంబుఁ జెప్పుమా
విని ప్రియుఁ జేర్చెదన్ మనము వేడుకఁ దీర్చెదఁ గామునోర్చె
దన్. 105

వ. అనుటయు నక్కన్యకారత్నం బిట్లనియె. 106

క. కలలోనఁ గన్నరూపముఁ
గలలోనన కౌఁగిలింపఁ గంటిఁ బిదప నో
లలనా నీపలుకుల నో
లల నాడితిఁ గాని పతిఁ దలంప నెఱుంగన్. 107

క. ఏసంపతులకుఁ బోడమెనో
యేదేశముసందుఁ గీర్తి కెక్కినవాఁడో
యేదెసవాఁడో యెఱుంగను
మేదిని నిత్తెఱఁగు కూరిమియుఁ గలదె చెలీ. 108

వ. అనుటయుఁ జిత్రరేఖ విచారించి. 109

గీ. [1]ఆలజాలంబు సిరిలో నాడుజాడ
గాలిపడఁగ యాకసమునఁ గ్రాలుత్రోవ

1 అలలజాలంబు సిరిపై?

నిదురలోపలఁ గలఁ దోఁచునీడ[1]విధము
గాన వచ్చునె యప్పుడ కన్నుఁ గాక. 110

వ. అనుటయు. 111

చ. వెలిచినకన్ను నీరుజడి వెచ్చనిచన్నులమీఁది వేఁడియుం
దొలకరిఘర్మతోయములతోఁ గలసెన్మెయి మ్రానుపాటుతో
నెలుఁగున రాలుపాటొదవె నెక్కు విసర్జతతోన లోపలం
గలగొనె నారటంపుఁబులకంబులతోఁ బొడతెంచెఁ గంపమున్.

వ. ఇవ్విధంబున మన్వంబు గండినప్పుడ్వసుం బోఁడి నవ్వనిత నివ్వటిల్లినయాయుల్లకంబు మల్లడిఁ గొలుప నిలుపోప కున్న విన్న నగు నచ్చెలులు మెచ్చ నచ్చిత్రరేఖ చిత్రలేఖననైపుణ్యంబు మెఱయ నిదియ తఱి యని విచారించి యచ్చపు నెయ్యంబున నచ్చపలలోచన కిట్లనియె. 113

మ. వనితా యెల్లజగంబులుం బటమునన్ వ్రాయంగ నేర్తున్ సుప
ర్వనరాహిప్రముఖస్వరూపములు చిత్రప్రౌఢిమైఁ జూపెదం
గని నిన్నుం గలలోనఁ బైపడినయాకళ్యాణరత్నాకరున్
మనవాఁ డంచు నెఱింగి పట్టి మనసీమన్నించినన్ మెచ్చవే.

క. ఏడుదినంబులలో నీ
రేడుజగంబులును వ్రాసి యిత్తుఁ బటము నీ
వేడుకకుఁ దగినవానిం
జూడు మతనిఁ దెత్తు నన్నుఁ జూడు లతాంగీ. 115

వ. అని బుజ్జగించి యజ్జోటి నొడంబఱిచి నిజమందిరంబునకుం జనియె ననంతరంబ విరహానలంబు ముప్పిరిగొన్న నప్పువ్వుఁబోఁడి తనలోన. 116

---

1 పిదప.

సీ. చెలులు బొమ్మలపెండ్లి చేయుచో లజ్జింతు
మగనికై యే నేల మరులుకొంటిఁ
గలలోన నొకనిఁ జక్కనివానిఁ బొడగని
పలిఁ జూడ కే నేల వెఱ్ఱి నైతిఁ
దగువరుం డని తార తడవి కూర్పకమున్న
బంధుల కే నేల పలుచ నైతి
గతి మాలి బిగియారఁ గౌఁగిలి లేనియా
యడికూర్మి కే నేల యట్టు వడితిఁ
తే. గదిసి పాసినచవి చూడఁ గలిగెఁ గాని
పాసి కదిసినచవి చూడ బాగు గాదు
తలఁపునకు జక్క నుండెడితలఁపు లేదు
లజ్జఁ బోఁద్రోచ లజ్జకు లజ్జ లేదు. 117

వ. కలఁ గన్న తెఱంగు విచారించి. 118

చ. అకటకటా కటాక్షముల కందిరు నందకపోయెఁ గాక నం
దనుఁడయి వాఁడు నేఁడు దనచక్కఁదనంబు మనంబులోననిం
కొకపరి చూపనే నచట సుప్పరవీధి రథంబుఁ దోలుచుం
మనసిజతాపుఁడుగ్ర కుసుమప్రదరంబులపాలు చేయఁడే. 119

వ. అనుచు నచ్చపలలోచన వెచ్చ నూర్పుటయును. 120

చ. కడలఁ దొలంగెఁ దుస్తుదలు కట్టెదురం బొడసూపనోడి పు
ష్పొడిఁ బొగలుప్పతిల్లె మొగముంగమలంబును మోచియున్న య
య్యెడ తేటులొగ్గె నొచిగురులొ గ్వాపకం దెన వేలొన్నెలక్
వడ నవుమం... ము వామవిలోచన వేఁడియూర్పులన్.

వ. మఱియును నప్పలంత మేనిసంతాపం బంత కంతకు మిగుల
నప్పుడు. 122

ఉ. తూలి విలోకనానలము సోఁకు రతీశుఁ డెఱుంగుఁ గాన య
బ్బాలమనంబులో విరహపావకదాహము నోర్చి సన్నన
శ్లీల పొసంగు దేహము దహించినయంతటితో మనోజుఁ డ్దై
గాలియుఁ జిక్కఁగాన చెడఁగాలఁడు పాపపుటుమ్మవంటిపుంటలన్.

వ. అత్తెఱంగు దత్తాపంబు సయిరింపక యత్తలోదరి యుల్లంబు
డిల్లంబు గాఁ దోఁచంగినం గీడ్పడం దలంచి తనలోన 124

చ. కనలయుపత్త్రికా మకరకేతన నూతన వాస్తు లన్నిఁటిం
బొనఁగ లిఖించి సుందరదలపుష్పలుఁ దిన్నగసునాన చేఁదునా
కొనను తెలుంగు రేకులఁగి సుచసంభవ ములంబడ దాల్పు సన్న సం
తనమున వ్రాసియిచ్చినఁగదా చెలికత్తెల కేను మ్రొక్కుదున్.

వ. అను నంత బరభాగ వాంఛానిరత యయ్యు నయ్యవసరంబున.

క. సీహారము పేర సఖి
వ్యాహారము విన్న నలుగువాఁడు ననుప్రాగా
నేహార మటుతఁ బెట్టిన
నాహారము వోనుగుఁ బోనుగు నాహారంబున్. 127

వ. ఆసమయంబునం బతిం దడవం దలంచి పొడముడ మనో
న్మాదంబు వొడమిన నప్పుడంతయు నిట్లనియె. 128

ఉ. నా దెసఁగాముసమ్ములను నాఁటుట నైశితమ సిగ్గుఁ జిత్తముల్
వాదులు పెట్టుకొన్న[1]యవి వాడిన నవ్వరికిన్ నముంగదు రా
రో దయితుం గనుంగొన సరోరుహలోచనలార యింపుమల్
జాదులయిల్లు చొచ్చి సెకఁ జల్లెడి పన్నుల నెట్టిరొండునే.

వ. అను నెడఁ బిరిగొన్న యారటంబు పొరలంబొరిఁ గారింపఁ దో
డంగిన. 130

1 నవి వాడిన నెవ్వరికేను ?

తే. ఎసఁగుసంతాపభరమున నిట్టునట్టుఁ
బొరలు శయ్యాతలంబునఁ బువ్వుఁబోఁడి
తివురువిరహానలంబున దివ్వె లెత్తఁ
జిత్తజాతుండు వత్తిఁ దాల్చినవిధమున. 131

వ. తదనంతరంబ యంతరంగంబు సంతాపంబుచేతఁ జేతనారహితం బగుచు వచ్చిన. 132

ఉ. కెందమిఁ జెందొవను దెప్పర మేమియు లేదు చన్నులం
జెందదు ఘర్మవారి చెవిఁ జేర్చిన లేఁజిగురించుకంతయుం
గందదు నాసికాగ్రమునఁ గన్నుల బాష్పము లూరవింక నీ
సుందరిఁ గావ నేఁడు ప్రసూనశరుండని యార్తమూర్తులై.

వ. చెలికత్తె లున్నంత. 134

శా. ముల్లోకంబులమూర్ఛలంబటమునన్ ముద్రించి నేర్పెల్ల రా
జిల్లన్ మెల్లన చిత్రరేఖ చను దెంచె న్నిండుప్రాణంబు సం
ధిల్లన్ బాణతనూజకుం జెలులకున్ దిక్కెవ్వరున్ లేరు నా
తల్లి వచ్చితె యంచు నెచ్చెలులు మోదంబంద డెందంబునన్.

వ. ఇట్లు వచ్చి యక్కాంత యంతకు మున్న యంతంత వింతగా సంతరించిన శశికాంతజలశీకరశిశిరతరశయనాంతరంబున నప్పటికప్పటికి వెలయ పుప్పొడితిప్పలును గప్పురంపుఁగుప్పలు నుప్పతిల్లినశీతకరమణిశిలాతలంబుల నెడనెడ జాలకంబుల జడిగొన్నఁ బొడకట్టువెన్నెలచేత నట్టువడిమణికుట్టిమంబులు దుడిచి తుడిచి కడగానక చిడిముడి పడి యొండొండ బొండుమల్లెలు నిండ నత్తెఱపుల నొఱపుగాఁ బఱపుకొంద ఱు దెఱవలముద్దరాలితనంబునకు మెఱుఁగిడిన తెఱంగున మెఱయుచు తురవనితాకలితవితతధాతుపటయవనికావితానం

బులం గులుచకులుచకుచ వేదునం బదునం బగుమదునంబు
నం గసుగంధనిబిసంబుల నుప్పతిగలో శారికాశుకపికంబులు
చదివినప్పుడు చెప్పరమ్ము చేయకుండం జలిచప్పరం బిడి మల
యానిలంబుమలయుఁ బలుచనితావులను నలగొను చెనుసులు
చెరివి మివులం బొమవుస నురిలిసకుసుమములయ కేసరనిసరం
బుల సంపంద యుపవింపకర్ణికాపీఠంబులఁ గప్పుప్రోజ
చేసినం జెలువొందు నిండినసంబులఁ జందొవలఁ గండునల
సంపడించు నింపింపిపంబులను విండులఁగా సమంచితోసుంచి
తాలకంబు లగుసలికంబులు నంచి సంచబిశారదంబు లని
ప్రమాణంబు విచారించు విరహాపరితాపపరిహారణానిపుణ
పుంస్త్రీగణంబులఁ గన్నకన్న చోటఁ జిన్నమరినకన్నియలు
విన్ననై యున్నయన్నాతికన్నియ డుడిచి గుడిచి గన్నె చునఁ
జేఁ దడుపికొన నలసి రజతసీటకాసాటులంబు డేలం గిగిడి
నులికి కులికి చుట్టం దొలంగ స్థాపితచిందంబులతో డంబుడు
డించుచుందనలిఖిత చంద్రమండలసమస్తనాసమంచసముచిత
పరివారదేవతాయమానశారికానికరంబుల మరియుం గద
ళీదళవీజనంబులఁ గస్తూరికాకర్దమంబులఁ గసకసరండభరిత
మకరందంబులమణికలశపూర్ణములఁ సుజతోయంబులవిన్యస్త
వివిధకుసుమస్తబకవిశాలశాలాంగణంబుల విగతసిణావినో
దాదివిహారదేశంబులవిచ్ఛిన్నవిభ్రమాపహాసవిచారవిచ్ఛ
దకాదిమందిరంబుల మూర్తిభూతశుకశారికానికాయంబులఁ
గల కన్యాంతఃపురంబు గలయం గనుంగొని. 13

క. ఏ నొకటి చేయఁ దలఁచినఁ
దా నొకటి దలంచు విధి లతాతన్వికి నా

పూనినపని తుదిముట్టం
గానిక యీనైతి [1]నైతిఁ గపటంపుఁజెలిన్. 137

వ. అనుచు వచ్చి యచ్చిత్రరేఖ యమ్మచ్చెకంటి పచ్చవిలుతు రచ్చపట్టయినపాన్పునం బవడించి యున్న నచ్చోటికిం బో యి తప్పక కనుంగొని. 138

ఉ. నవ్వక నవ్వునెమ్మొగమునన్ని గుడారెడువింతకాంతియుఁ
మవ్వపుఁగ్రొమ్మెఱుంగులకుమాఱటలైనకటాక్షరోచులుం
జిప్పిలు చేసి చేసి యిటు చిక్కనె పెన్నెలవెల్లి వేఁడికిం
బువ్వులవాఁడికిం జిగురుఁబోఁడికి నేమనవచ్చునీయెడన్.

వ. అని పలుకుచు నప్పాలంతి కలికి కన్నులకొలుకులం గీలుకొన్న కజ్జలజలకణంబులు దనపై దుకూలాంచలంబున మెత్తమెత్తన యొత్తియ త్తరళలోచనకుచంబులపై ముత్తెపుసరంబులు నులి చక్కం ద్రోచి యాచంద్రముఖియళికదేశంబునం గలయఁ బడిన యలకంబులు నూలుకొలిపి తెప్పిఱినచందం బెఱింగి చిత్రపటంబు దెచ్చితి నిదె చూడుమని యిట్లనియె.

సీ. సుదతి నీమదిలోనిసార దోఁకి మదనుండు
తన కొండుచో టింకఁ దడవుఁ గాక
కాంత నీపలుకులు గరజాణచిలుకల
వెదకి నాలుక ముల్లు విఱుచుఁ గాక
పడఁతి నీచూపు లుప్పసఁబట్టి లాడించి
చెలులవక్త్రములఁ బూజించుఁ గాక
మెలుత నీయడుగులు మెలఁగ నేర్చుట చూచి
యంచెలతో మాట లాడ్తుఁ గాక

---

1 ఁబటమఁ గపటపుఁజెల్మిక్.

గీ. నాకతంబున వచ్చిననవ్వుఁబాటు
మాటు పడఁ జేసి నీకూర్మిమగనిఁ దెత్తు
నిత్తు నీచిత్రపటమునం దెవ్వఁ డైన
మెత్తు గాక నీ చెలికత్తెమేటినేర్పు. 141

మ. అనుచుం జిత్రపటంబు దెచ్చి హృదయానందంబు గాఁ జూపినం
గనియక్కాంత జగత్త్రయంబు సుమనోగంధర్వయక్షాప్సరో
దనుజాదిత్యుల సిద్ధసాధ్యవసురుద్రబ్రహ్మముఖ్యామరా
శనసంకీర్ణరసాతలాశ్రితుల నాశాపాన్యస్థు దాఁటుచున్.

వ. ఉత్తరంగునం ద్రిదివపాతాళంబులయందు మహానుభావులుం
గలరని మునుముట్టం బడసి నిజమనోరథసిద్ధి వడయనేరక
భూమండలం బవలోకించి భరతఖండంబున. 143

సీ. పాంచాల పాండ్య బర్బర కిరాతాభీర
కురు విదేహ విదర్భ కుకుర గౌళ
గాంధార మగధ కొంకణ కళింద పుళింద
సింధు సౌవీ రాంధ్ర చేర చోళ
సాముద్ర సాల్వ కోసల కళింగ కుళింగ
వత్స సౌరాష్ట్రాంగ వంగ మత్స్య
శూరసేన సుధేష్ణ సుహ్మ కాశి కరూశ
లాట కర్ణాట మాళవ వరాట

తే. కుంతలావంతి [1]ఘూర్జర కుహ్మక త్రి
గర్త బహుధాన యవన కొంకణ దశార్ణ
పుండ్ర బాహ్లిక ద్రవిడ కాంభోజ హూణ
కేకయ వసాతి కాశ్మీర కేరళములు. 144

1 కానూపఘూర్జరత్రి.

క. మొద లగుననేకములు జన
పదములు గనుఁగొనెఁ దదీయపతులను మఱియున్
హృదయం బేమూర్తులఁ జే
రద గమణి మనంబులో నిరమణుఁడు లేమిన్. 145

క. తదనంతరంబ చూపుల
కొసఁగె మహారాష్ట్రపశ్చిమోత్తరభూమిన్
యదుకులనాయకునగరము
సుదతికి నచ్చిత్రరేఖ చూపెడుచోటన్. 146

వ. అందుఁ గొందఱ యాదవులం గడచి చని. 147

గీ. కనిగొ నక్కాంత యంతటఁ గమలనాభు
సీరిఁ బ్రద్యుమ్ను సాత్యకిఁ జేరి వారి
సరస ననిరుద్ధుఁ జూడ మై జాడుకొన్న
పులకములతోడ జల్లనఁ బొడమెఁ జెమట. 148

గీ. మనసు ప్రచ్చిటి చొచ్చినమత్తికాఁడు
వీఁడు గొమ్మని చేసాఁచె నెలఁది యపుడు
కాముఁ డటమీఁద ననిరుద్ధగాత్రమునకుఁ
జిగురుఁబట్టింబుఁ జెప్పుట చెప్పినట్లు. 149

వ. ఇట్లు చిత్రరేఖాదర్శితం బయినచిత్రపటంబునం దసమనో
రమణుం గనుంగొని యుషారమణి రమణీయం బైనతదా
కారంబునం దవిలి తదన్వయనామధేయంబు లెఱింగింపు
మనుటయు నచ్చిత్రరేఖ యిట్లనియె. 150

మ. వనితా వాసవవైరిమర్దనుఁ డనన్ వర్ణింప నొప్పున్ జనా
ర్దనుఁడ ద్దేవునిముద్దు వింటిమిక దాతత్పుత్త్రుఁ బ్రద్యుమ్నుఁ గం

తునికిం బెంగొనియాడఁగాఁ బొసఁగుతమ్మున్ముంపు నీకొడుకు వాఁ
డనిరుద్ధుం డిటు చిక్కెనే సమత నీయన్యోన్యయోగ్యాకృతుల్.

క. ఇక్కన్యకు మగఁడే యితఁ
డక్కట యీమగని కేటి యాలి యనుచుం
జెక్కొట్టు నలదు చెలులకుఁ
బెక్కొటికి నూరు మెచ్చఁ బెండిలి గలిగెన్. 152

క. వెఱవకు కలలోఁ జేసిన
కొఱగామికి వగచుచోట గుణరత్నము చే
కుఱె నీకు నలిగి తన్నినఁ
బఱపుపయిం బడినయట్లు పద్మదళాక్షీ. 153

వ. అనుటయు నవ్వనజానన యిట్లనియె. 154

శా. ఈరూపే కలలోపలం గలసె న, న్నీరూపునం జేసె నా
కీరూపే, యింతటి మేటిరూపునకుఁ దా నిల్లాలుఁగా నోఁచుట
గ్గారా మేలిలతాంగికిం గలుగు, నింకం జాలు నవ్వారికిం
జేరంగానిమహానిధానము ననుం జే సొచ్చెటం దొ మ్మయ్యెనో.

వ. అట్లుం గాక. 156

ఉ. ముద్దియ ముద్దరాల్వైనను ముంగల నొండొక టేదు లేదనం
బెద్దలకెల్లఁ బోటి నయి పెట్టినపేటున నుండ నైతి నా
బుద్ధులు దప్పె నేమిటికిఁ బోయిననీళ్లను గట్ట పెట్ట నీ
యద్దములోనినీడ కెటు లాస పడం బొసఁగుం దలోదరీ.

ఉ. ధీరుల నింద్రముఖ్యు లగుదిక్పతులం గుతి[1]లాలఁ బెట్టు న
వ్వీరుఁడు బాణుఁ డేమిటికి నియ్యవు[2]టిచ్చునుఁ దెచ్చు మత్తులన్

1 లంగలంచు. 2 టంచుడు.

దూరపువారిఁ దన్విఁ గన నువ్వులఁ గండ్లను నోరఁబోసికొ
న్నారము కాఁ దలంపు లలనా కెలనాడెడుప్రాణ మేటికిన్.

గీ. దనుజకులవైరి శౌరి నందనులు నల్గ
రక్కసులు మనవారు వారలకు మనకుఁ
బొసఁగునె నెయ్యమఁ బెట్టినపూరి గాలు
నేల చిత్రరేఖా తుది నింతసేఁయుగు. 159

వ. అట్లు గాక నామీఁది నెయ్యంబున నీవు విచారించిన తెఱంగు.

మ. వనితా నీపతితోడఁ గూడ నలతేఁ వా రేల నీ వేల నీ, కని
సన్మాయనినిష్ఠుఁడున్న యెడ కెట్టైనన్ హేలార్తైనిఁ బో,యిన
నాత్రందనుకులాభిమానఘనుఁడై యేయూరికేత్రోవయం, చను
మానించినద్రోవనన్ గోఱవిఁ జేయం జూచెదే క్రమ్మఱన్.

వ. మఱియును నొక్కతెఱంగు విను మక్కుమారు నిక్కడకుం
గొని వచ్చి తన్నుం గలుపుసామర్థ్యంబు గలదేని. 162

క. కలసెదఁ బతి నతఁ డిచ్చుట
మెలఁగుట మాతండ్రి విన్న మే లగునే ప్రే
వులలోన సురియఁ ద్రిప్పిన
కలపనఁ [1]బిం డైనఁ జెలిమికత్తెలు నగరే. 163

ఉ. నావుడుఁ జిత్రరేఖ వదనంబున బింకము మీఱఁ బల్కు నా
లావున నిప్డు దెత్తు నబలా విభు నింపెసలారఁ గూడి సం
భావన చేయువే చెలులు ప్రాణమునం బరికించునట్లు ర
త్యావిధ మాచరింపు మనసౌధములందు నిగూఢభంగులన్.

వ. అనుచుం దద్దనుజేంద్రకన్యకం దనసవనచాతుర్యంబునం
గార్యంబునకు నొడంబఱచి చిత్రరేఖ యుదయపురనగరంబున

---

1 బిం డైనఁ.

కుం బోయినయనంతరంబ యాంబింబాధరపరితాపంబు
గొంత డిందుపడినయనంతరంబు. 165

క. [1]వల్లి యగునగలత్రొక్కన
నిల్లిగ్గులు గానవచ్చుహృదయములోనన్
మల్లామడి యగుమదనుఁడు
మెల్లన కూర్చుండెఁ బాల్మి మినుమినుకనఁగన్. 166

ఆ. అట్లు చిత్రరేఖ యుపనిసనగపంబు
చేర నరిగి యక్కుమారవరునిఁ
బట్టి తెచ్చుతెఱఁగు భావించి మాయాబ
లంబు దప్ప నొండులాగు లేమి. 167

వ. చింతించి. 168

చ. ఒకకమలాకరంబునను నొయ్యనఁ జేరిన నందు నారదుం
డకలుషయోగనిశ్చలత నమ్యుతుఁ జిత్తమునం దలంచు బా
లిక రచితప్రణామముకుళీకృతపాణిపయోరుహాళిమా
లిక కుటిలాలకాలిక పరిభవదాకృతి యయ్యె నయ్యెడన్.

వ. ఇట్లు మ్రొక్కుచు వినమ్రవదన యయి యున్న యున్నతిన
లోచనతో నారదుండు. 170

క. సురమణి నీవు వచ్చిన
కారణ మెఱిఁగింపు మనుడుఁ గడువేడుక నిం
డారినమదితో నిట్లను
నారమణీతిలక మమ్మహామునితోడన్. 171

మ. బలిదైత్యేంద్రతనూజుఁడొప్పుజగతిన్ బాణుండు తత్పుత్రికా
కులదీపం బనఁగా నుషారమణి మాకుం బ్రాణమై యుండు నా

---

1 లొల్లి.

లలనారత్నముఁ బార్వతీవరవచోలబ్ధాత్మకుండై యొకం
డలయించం గలలోనమానసగ్రాహైకాకారుండై వేడుకన్.

క. పూఁ జెప్పఁడో యెఱుంగదు
పోఁడిమి చెడ లజ్జ గోలు పుచ్చ ననుచుఁ బూఁ
బోఁడి నగచునెడఁ జెప్పితి
వేఁడి¹కొనక మగఁడు నీకు వీఁడని పిదపన్. 173

క. పయనిపొడ ²పొట్టెఱుంగక
విరహానలశిఖలచేత వేఁగెడు చెలికి
స్వైరవారఁ జిత్రపటమున
సురనర పన్నగుల వ్రాసి చూపితి నంతన్. 174

వ. అందులోన. 175

క. అనిరుద్ధునిఁ జేపట్టెను
ముసు గలలోఁ గన్నరూపమునకుం జోడై
నగునిక్కఁ దెలిసి యాతనిపయి
మనోజరాగంబు మిగుల మదగించుటయున్. 176

మ. పరితాపంబునఁ బొందు నవ్వాలఁతికిం బంతంబు నే నిచ్చితిం
బొనఁటీ తెచ్చెద నీ మనోరమణుఁ జింతాభార మింతేల యం
చురహాస్యంబుగ నిక్కమారవసఁగొంచుం బోవనాత్రోవఁగా
నను తక్కన్వెసు శౌరికిం బిదపఁగానం జేసుమీసంయమీ.

వ. అత్తెఱంగెల యను తలంపు గలదేని సనధరింపుము. 178

ఉ. బాలుఁడితండు మారొక్కనిన బాణుఁడు గెల్చును రౌరిగ్గెనవా
భీలభుజాండు దద్దనుజా భీమబలుం బరిమార్చు నంతలో, నా

---

1 కొనిన. 2 మట్టె.

లలితాంగినిశ్చయవిహారములం జరియించు వానిహృచ్ఛా
లముగాక యున్నె మనుజుండు దనూజుఁ గెలువ్వంగన్.

వ. కావున నవశ్యంబు యుద్ధంబు సిద్ధంబు. 180

ఉ. నావుడు వామలోచనకు నారదుఁ డిట్లను గయ్యమున్న సం
భావనఁ గన్న చందమునఁ బోలుదుఁ [1]బయ్యెదమాఁదినై ప్రసూ
దాసహాస్త్మైనయీపని నయంబునఁ జేసినఁ జాలుఁ దెప్పదం
బో ననుదేవదాను ననుబోఁటికిఁ గన్నులపండువు వాస్పదే.

వ. అనిన విని చిత్రరేఖ పెండియును సోక్కలీలాంగునిస్నపింపద
నాకర్ణింపు మని యిట్లనియె. 182

క. తనమనుమనిఁ గొనిపోయిన
మనమునఁ గోపించె నేని మధుసూదనుఁ డే
మని శాప మిచ్చునో నా
కనుతలఁచున నీకుఁ జెప్ప కట పో వెఱతున్. 183

గీ. కెలనివారికి నెంతటిదేను వ్రక్క
నేని తొలఁగింపు హరి దన కెగ్గు సేయు
పెడఁగుఁ జెలువండ యుదిర కన్న డఁటువాఁడు
దనకుఁ బగసంబు చెల్లు సంతోషభరంబు. 184

క. మునినాథ నీవు మును మొ
ట్టనె చెప్పినఁ జాలు మఱి కడంగను నాస్వెఁ
గినియు విని యతఁడు దర్పిత
దనుజకృతం బని రణంబు దడవుం బిదపన్. 185

వ. అనుటయు నారదుండు గలహాసంపాదనవిశారదుండు గావున

---

1 బయ్యెద దూల నై.

సమ్ముదితతో నిట్లను నిది నీకుం బని గాదు నాచేసిన
సంవిధానంబున నీవు నిశ్చింతంబుగా ననిరుద్ధుం గొనిపొమ్ము.

మ. అనినం బొంగి లతాంగి యాదవనగర్యంతఃప్రవేశంబు చే
సి నభోమండలహారిసౌధమయితం జెన్నారుప్రాద్యుమ్నిహ
ర్మ్యనితాంతాంతికభూమి జేరి కనకప్రాసాదమధ్యంబునం
దనిరుద్ధు న్విభవప్రసిద్ధుఁ గనియెన్ హాలామదాలంకృతున్.

సీ. లలితనూతనలతాలంకారముల మెచ్చి
మొగమిచ్చు లేమావిమోక వోలెఁ
బరివారతారకాపటలంబుతో నవ్వ
దొరకొన్న పిన్నచందురుఁడు వోలెఁ
గమలినీకలికావికాసంబు లెడఁగి పై
[1]వ్రాలెడు తేఁటిరాచూలి వోలెఁ
సరళసౌదామనీస్గ్లాపముల మేను
గరుపాఱుమిండమేఘంబు వోలెఁ

తే. నంతకంతకుఁ జిట్టంటు లంటి యంటి
చెలువలకు యౌవనము విందు చేయ నున్న
మానగుణబద్ధు మన్మథమంత్రసిద్ధు
రుచిరరసవిద్ధు నాయనిరుద్ధుఁ జూచి. 188

క. మును విద్యాధరసంతతి
యనఁగా వివిధంబు లగునుపాయంబుల మీ
ఱినతనమాయాబలమున
ననిరుద్ధుం బొదివె విస్మయాపాదిని యై. 189

1 జూతాడు; జూటాడు.

చిత్రరేఖ యుషాంతఃపురంబున కనిరుద్ధుం దెచ్చుట.

ఉ. పొదివి నభోవిహారమునఁ బుష్పకము బొలుపారఁ గనుండెద న
మ్మదనసమానుఁ బట్టికొని మానసవేగమునన్ వెసన్ దెచ్చి
గడు లెఱుఁగంగనీక చని కాంచనసౌధమునఁ జిత్రరేఖ యా
ముదితకు నిచ్చెఁ బాణసుత [1]లోకమునాంగనామణిసుందర స్వయంవ్యక్తిన [గ్యూదెన.

క. ఇది నీకోరినఫల మని
సుదతికి ననిరుద్ధుఁ జెలువ చూపి యిటు లనున్
మది నొచ్చి నీవుఁ గొంటివి
యదికినవల రాచపుట్టు మన్ననఁ గాంతా. 191

చ. అనుటయుఁ బూర్ణచంద్రముఖు నాదటఁ జూడఁగఁ జిత్రనేత్రముం
గనుఁగొన నెమ్మనంబు కళకాంతులఁ దేలఁగ నుబ్బు సందిలోఁ
దనియక యున్న కన్నుఁగవ తామరసాక్షికి దేలఁగుల్కి పుష్పముం
చినపరితాప మంగజుఁడు జేసెటిపోటుఁ బుసుడించు నత్తఱిన్.

గీ. చిత్తమున బాణకన్యక చిత్రరేఖ
చేతలన్నియు నత్యంతచిత్ర మనుచు
సంతసము నొంది యనిరుద్ధు నంతిపురము
నందుఁ బెట్టించె నేకాంతమందిరమున. 193

వ. అక్కుమారుండు. 194

క. ఏమగువ పట్టికొనెనో
యేమిటికిం దెచ్చెనో యి దెక్కడిపాటో
యేమీ యెఱుఁగఁడు మది మఱి
తామసి యనువిద్య తొలుతఁ దనుఁ బొందుటఁగనసి. 195

1 మొద. 2 జూడఁగఁ.

వ. ఇట్లు మాయామోహితుండైన ప్రద్యుమ్నతనయుండు పా
న్పుపైఁ బవ్వళించి యున్నతఱి నత్తెఱఁగు చిత్రరేఖ కిట్లనియె.

క. ఇరుసెవి యెఱుఁగక యుండం
దరుణీ సుఖ మనుభవింపఁ దలఁచినఁ బదివే
ల్పురుసులు లేదుటఁ బడితిని
సరిహా రెల్లిదము చేయు జాణత నయితిన్. 197

క. జలవైలబిందు వయినా
మెలఁకువ పెల్లివిరి గ్గొన మేలగునే ని
ర్మలచరితుఁ డయిన బాణుం
డలుగఁడె ప్రాణముల కంతయపరాధమునన్. 198

వ. అనినం జిత్రరేఖ యిట్లనియె. 199

క. ఏ మనఁగ లాంతివారమె
నీమన సెట్లట్ల కాక నీరజవదనా
యేమిటికిఁ [1]దలఁకె దల్లిం
దామరయును బోలె నుండి తగవు విడుతురే. 200

వ. అను నను సఖీజనంబులమనంబులను రహస్యంబు పెలిపుచ్చం
దగమి దోషం బలికి వారిం దమతమవినోదంబుల నెప్పటి
యట్ల నిలువం బంచినయనంతరంబ. 201

చ. పడఁతి కుమారచంద్రుకరపల్లవముం దనచన్నుదోయిపై
నిడి పులకించికన్నుఁగవయుంచుకయించుక మోడ్చి పెండియుం
జిడిముడిపాటుతో నతని చెక్కులు గ్రుక్కుచు మోవి ప్రేమలం
బుడుకుచు నుండె డాల్మిగడివోయిననించుక లజ్జలావునన్.

వ. ఇట్లున్న యక్కన్నియకన్నులెంగి చిత్రరేఖ మధుసథనుమ

[1] తలఁకె దల్లి, తామర.

నుమనిం బొదివినమాయామోహంబు నెడలించి పరిబోధ
పరచిత్తుం జేసి యుత్తరుణితో రాత్రి కడచన్నకొలంది చెప్ప
ప్రొద్దువోయెం బోయి వచ్చెద నని వీడుకొని వెడలె నా
సమయంబున. 203

చ. [1]ఒదికిలి పాన్పుపైఁ బతికి నొయ్యన కేలు దలాఁపు చేసి క
ట్టెదుఱఁగఁ గౌఁగిలించికొని గుత్తపుఁజన్గవ మోము మోము
తోఁ, గదియ నమర్చి పేర్చి వయిఁగా లిడి నేరిమి తేనెనేస్తులం
బొదలెడియాత్మలం గరఁగు సుప్తవిలాసినిభంగి లతాంగి యుండఁగన్.

వ. ప్రద్యుమ్ను తనయుండును. 205

క. బిగువుఁజనుంగవ నాఁడును
జిగురుం గెమ్మోవి మోవి చేసటయును సూ
డిగములచేతలగడయును
మగువ కవుంగిట నొకర్తు మఱగుటఁ దెలుపన్. 206

వ. కనువిచ్చు నప్పుడు. 207

ఆ. మెఱుఁగుఁదీవవోలె మొలఁతుక కౌఁగిట
మేలుకట్టుక్రింద మేడమీఁద
రత్నదీపమధ్యరాజితం బగుతల్ప
తలమునందుఁ బొందుతన్నుఁ జూచి. 208

క. కలగన్న చందమో మది
కలఁగుటయో యైంద్రజాలికవినోదంబో
తెలియఁగ నేర నటంచును
పలఁచును నిజ మైన నేన ధన్యుఁడ ననుచున్. 209

[1] ఒదకిలి.

క. నాకనకప్రాసాదము
నాకోలుప్రవిలాసినులును నాచుట్టములుక్
లేకున్న నేమి కౌఁగిట
నీకామిని యున్నఁ జాలు నెల్లచవులకున్. 210

వ. అనుచు నయ్యనిరుద్ధుండు నిద్దుర లేమి నక్కామినిపొందు నిక్కంబుగాఁ దెలిసి. 211

సీ. తెమలించి కుసుమలోయ్యఁ దివియ [1]లే కటమున్న
కదిసినకెమ్మోవి గమిచి కమిచి
[2]పెడపెడ సోఁకి పై నడప లే కటమున్న
యలవడ్డకౌఁగిట నదిమి యదిమి
వలువ పెడలింపఁ [3]జే వాటు లే కటమున్న
పైకొన్న జఘనంబుఁ బ్రాఁకి ప్రాఁకి
తమకించి కొసరుపంతంబు లే కటమున్న
[4]కదిసినచిత్తంబు గరఁచి కరఁచి

తే. తుది మొదలికంటెఁ దుదికంటె మొదలు చాలఁ
జవులగను తైనరతులకుఁ జవు లిచ్చి
పూవిలుతుచేతిజంత్రంపుబొమ్మఁ జేసె
మానినీతిలకంబుఁ గుమారవరుఁడు. 212

వ. ఇవ్విధంబున మదనకేళిం చెలి యక్కులపాలికాతిలకంబు చేతం గలలోపలం గన్నది మొదలుగాఁ గౌఁగిటిలోనున్న ది తుదిగాఁ దనవృత్తాంతం బంతయు విని యనిరుద్ధుం డుమాపోభాగ్యానిరుద్ధుండయి కొన్నిదినంబులొదవలేఉంగ నుండ వర్తింపునెడ నొక్కనాఁడు. 213

---

1 క యటమున్న. 2 పెడ సోఁకినంత పై. 3 జై వాటు. 4 కరఁగిన.

క. ఆవసథశోధనమునకు
సాహసులు వచ్చి కనిరి ప్రౌఢమ్ముగ సం
భావితుఁడై దనుజసుతా
సేవితుఁడై యున్న మనుజసింహకుమారున్. 214

మ. కని యక్రోధమతిం గుమారునకు సంగం బంగజాయత్తము
గనినిక్కో బాణునితోడఁ జెప్పఁ జని వారిం బంచె నాతం డతం డే
క సహస్రంబుగ నుగ్రకింకరులతోఁ గన్యాజనాంతఃపురం
బునకున్ వచ్చి మహోగ్రవిక్రమవిభుతనిబద్ధాంగరక్షోన్నతిన్.

ఉ. నాపురమందు రక్షకులు నిల్వఁగ బాగ లేఁగినభంగి మోమునం
గావిరి పర్వ నంగమునఁ గంపము నివ్వటిలంగ బాణుఁ డ
త్యావిలచిత్తుఁడై మనుజుఁ డక్కట మదీయపురంబు చొచ్చెన
చ్చో నయ కాక నానగరు చొచ్చె నిసీ మగవాఁడు లేఁడొకో.

క. [1]ఏ నటె నాథుఁడురి నటె
మానవుఁ డటె నగరు చొచ్చి మానినులమునుకోఁ
హాని యొనరించెఁ గన్యలఁ
గానఁడె పలుకుత్తరోక్తి గాండీ నాపున్. 217

క. మనుజాంగనలం బట్టుట
దనుజులకుం జెల్లుఁ గాక దనుజాంగనలన్
మనుజులు పట్టుటకును వో
కొనిరే బెంపలు మునింగి కుంటులు పేఁగెన్. 218

అనిరుద్ధుం బట్ట బాణుఁడు కింకరులఁ బనుచుట.

క. అని తనకింకరసైన్యము
ననిరుద్ధునిమీఁదఁ బనిచె నదియును భయదా

1 ఏ నీ నటె నాథుఁడును.

దసగతిఁ బట్టుఁడు కట్టుఁడు
తుసుముఁ డను నెలుంగు లడరఁ దో తెంచె వడిన్. 219

క. అప్పలుసుల కలుకలు మది
నుప్పర మెగయంగ నేసఁగె నుల్లాసము మై
నొప్పారఁగ బరిగోలల
నొప్పించిన భద్రగజము నూలొ్క్కన్న గతిన్. 220

వ. అన్క్కుమారకంఠీరవుండు. 221

క. ఆతరుణి వలదు వలదని
భీతిం బనుఁ బట్టఁ బట్ట భీకరతరని
ర్ఘాతరవసింహనాదుం
డై తత్సాధంబు డిగ్గె నవుడు గఱచుచున్. 222

వ. ఇట్లు డిగ్గి పదంతఃపురద్వారంబున నిలిచి దారుణాతరం బగు
పరిఘుంబు పుచ్చికొని. 223

మ. తనఘోరధ్వనికిం గలంగఁబడుత త్సైన్యంబు దైన్యంబునం
దునుకొందంబరిఘుంబుపై విసరుచుండుర్వారుఁడై పైపయి
న్మనుఁగం బౌలునొరాసిముద్ధరగదాముఖ్యాయుధశ్రేణిచేఁ
గినియం జేసిన వేసవిఁ రవి దివిఁ గ్రీడించుచందంబునన్.

క. మండి పదాతులఁ గొంటఱఁ
జెండాడిన నున్న వారు చెడి పాఱిరి బా
ణుండున్న యెడకు నొడళుల
నిండను నెత్తురులు గ్రమ్మ నిట్టూర్పులతోన్. 225

వ. అప్పు డద్దను జేంద్రుండు. 226

క. తెఱపకుండు పాఱకుండు చిం
దఱవందఱ గాకుఁ డేల స్థైర్యముఁ దూలన్
మఱచితిరె కులముఁ గీర్తియు
వెఱుకులగతి నింత నలదు వీరము చెడఁగన్. 227

ఉ. పాఱెడువఁ డ్రోన మీఁద నలవాటుగఁ జేసినఁ దప్పఁడే
మీఱి యనేకయుద్ధముల మీఁద జయంబులు వెట్టవెల్లనింతతోఁ
దీఱె ననుం గనుంగొనుఁడు ధీరతఁ దోడ్పడఁ డింక నాకునుం
బోఱుదు పాఱుఁ డంచుఁ బరిపంథుల నోర్వఁడు చాలు
మీఁదనుల్. 228

వ. అని వారి నదలించియు ననలించియుఁ బోదువు చేసి పోరికిఁ
బురికొల్పి మఱియును మహాశక్తివలంబు బగిచేస్పులం బనిచేస్పుడు
గాఁ బలువెఱుంగుల మూఁకలు చేసి ప్రమథగణంబులం
గలపి పంచిన. 229

శా. నేలం గొండలు మింటఁ గొండలు గజానీకంబుఁ గీలాలము
ల్జాలంబుం బుటుడించు నంచితమదోద్యత్స్వేదాంబు ఫేనాంబుఁ
జాలం గ్రాల నిశాతహేతిలతికాసాంద్రాసమాంసమభీ
మాలంకారము వీరముం దెలుప నుద్యద్విక్రమక్రీడతోన్.

వ. వచ్చి నిలు నిలు మని యదల్చి తాఁకిన. 231

క. ఒక్కనికిఁ బెక్కు మొనలనుఁ
దక్కక పోరగుట యరిది దానవబలమ్ము
క్రిక్కిఱిసినతిమిరమునకు
స్రుక్కక యాదవసమరసూర్యుఁడు నిలుచున్. 232

వ. ఇట్లు నిలిచి తనచేతిపరిఘంబు కంధరంబునం జేర్చి. 233

తే. పరిఘుతోమరాదులఁ దన్నుఁ బరులు వైవ
వారివారికై దునుములన వారి వైచె
మఱియుఁ దనతోంటిపరిఘుం బమర్చి చేత
నాసురారాతిసేనపై నడరె నపుడు. 234

వ. ఇట్లు. 235

క. ఇరుపదినాలుగువేవురు
సురభటులం గింకరుల నవారణఁ బోరం
బరిమార్చి విక్రమక్రమ
ధురంధరుం డయినవిజయదోహలి మఱియున్. 236

క. పలకయుఁ గరవాలముఁ గొని
పాలికలనం గెలనఁ జదలఁ బొదల మెఱుంగుల్
వల నొప్పారఁ బ్రచారం
బులు ముప్పదిరెండు నిండు మొనలకుఁ జూపెన్. 237

వ. ఇట్లు వివిధవిక్రమవిహారంబులకు సారంబు లగుకరవాలధా
రాప్రహారంబులఁ బరబలంబులం బొరిగొడిగి యదుకుమార
కుంజరంబు పంజరంబు విడివడినసింగంబునంగంబులపణి నను
కరించుచుఁ గరటిఘటాఘాటవిఘటనంబునం జటులవలాహ
కపటలవిపాటనంబునఁ దురగపరంపరాపరాఙ్ముఖకరణనైపు
ణంబునం దరళతరంగపాళీపలాయనప్రతిపాదనంబున నిబిడ
స్యందనసందోహవిదారణంబున విచిత్రయానపాత్రవిధ్వంస
నంబున సముద్భటభటసముదాయఖండనంబునం బటువిటపి
వాటిమోటనంబునఁ బ్రచండపవమానప్రతిమానుండగుట
యుఁ దత్సైన్యంబు చాఁపకట్టుపడిన నందుఁగొందఱువిఱిగి
పాఱుచోసంపడి ప్రుంచియుసంగడివారిం బ్రుంగియు నెత్తురులు

గ్రక్కఁదయు నిగుడ లేక చిక్కఁయుఁ దూఁకి పడిపోవుచు దల్లడ పడియును వ్రేళులు గఱచియును పెనుగి వారికి వెఱచియుఁ గ్రై దువ్వులు ప్రైచియుఁ గ్రంతలు దూఁటియుఁ బడిపోటులలం ద్రెళ్లియుఁ బలునగు మని గిల్లియు నిండ్లు దూఱియు నెడవప్వ వాఱియుఁ దీసుంగులలోఁ దూఁగియుఁ బేసులొన్న రేఁగియుఁ బోరాక మరలియుఁ బోటు లేక పొంపిరియు నంతంత విచ్చియు నతినలమయుఁగు చొచ్చియు విరిగి ప్రైకొలు కొనలేక పఱచి రప్పుడు గొందఱు నేలఁగుడి చాలక నింగికిం దొలంగిరి. 238

క. చెడి విఱిగిన సైన్యంబుఁ
బొడగని బాణుండు లోన భుగభుగ మండెన్
విడువక సమిదాజ్యాహుతు
లడరింపఁగఁ బరఁగునధ్వరానలముగతిన్. 239

వ. అప్పుడు. 240

శా. కుంభిస్యందనవాజిసైనికపరిక్షోభంబు వారించుచుం
గుంభాంశుంగసహస్రబాహానుతోముంగోదండముఖ్యాయు
ధా,సంభోదగ్రము ఖడ్గచర్మస్రుగముఖోదగ్రాస్త్రశస్త్రముం గొనసం
రంభుండై దశనధ్వజోగ్రరథముం బ్రాంతంబునన్ నిల్పినన్.

ఉ. దానవనాథుఁ డారథ ముదగ్రత నెక్కి సహస్రబాహులం
బూనినశస్త్రజాలము నభోజలదంబున కింద్రచాపసం
ధానము చేయ ధీరపటుదల్పులతోఁ గనచాంగుళిత్రగో
ధానికరంబుతో శరవితానముతో నెదిరించి నిల్చినన్. 242

క. కనుఁగొని చిఱునవ్వొలయఁగ
ననిరుద్ధుఁడు పూర్ణశశినిభాననుఁ డై మా
ర్కొన నరుణలోచనుం డై
దనుజుఁడు నిలు నిలువు మనుచుఁ దాఁకెం బెలుచన్. 243

వ. అప్పుడు 244

క. ప్రాణము ఝల్లన నుష క
ల్యాణనిధిం బ్రియునిఁ జూడ నతఁడు గుఱియునా
బాణకరనికరఖరతర
బాణంబులకుం గటాక్షబాణంబులకున్. 245

తే. తండ్రిఁ గనుఁగొన వెఱచి సౌధంబులోన
మఱుఁగుపడు నింతి పతిఁ జూడ మఱియు వెడలుఁ
జిన్నఁ బోయినమోముతోఁ జిత్రరేఖ
తనకు వచ్చినచేటని తల్లడిల్లు. 246

వ. అట్టియెడ బాణాసురుండు. 247

క. దనుజసుతాసురతోత్థిత
మనోజచిహ్నాభిరామమండన మగునా
యనిరుద్ధుమేను గనుఁగొని
తనుత్రరహితంబు సుకరదారణ మనుచున్. 248

క. అడిదము గొని నాతోఁ దల
పడియెడునీపడుచుఁ జంప భరమే యని పై
నడరించె వేయిచేతుల
జడిగొనఁ గైదువులు మఱియు శరనికరములున్. 249

వ. తదవసరంబున. 250

మ. పలకల్ బాణపరంపరల్ జడిగొనుచుం బ్రద్యుమ్న సూనుండు
మొక్కలుఁడై యేసుఁగుఁ జంప నాదిగొను సింగంబు న్వి
డంబించి మం, డలవిభ్రాంతి సహస్పృతిం జనఁగుచుఁ దా
సెం దదంగంబు న, ఖ్ములచే ర క్తమయంబు చేసి విశల్
మూసెన్ సురారాతియున్. 251

క. శరములు దాఁకిన నెత్తురు
దొరిగిన సంగరవిహారదోహలి గ్రుమ్ము ని
ర్భరరోష మడర బాణుని
యురమునను జిత్రగతుల నతఁడు గవిసినన్. 252

వ. అక్కుమారసింహంబుమీఁద నసురేశ్వరుండు పరిఘపట్టిస
ముసలముద్గరప్రాస ప్రముఖంబు లగువివిధాయుధంబు లొ
క్కుమ్మడి నడరించిన నతండు చలింపక సంటి ప్రతిఘుండై.

క. గగనమున కెగసి యురమున
నాగ దెగి పడవ్రేసి ఖడ్గమునఁ దనగతు లొ
ప్పుగఁ దిరిగి తురగములఁ దన
మగతన మమరంగ యదుకుమారుఁడు వ్రేసెన్. 254

ఉ. వ్రేసిన నింద్రవైరి యదుసింహునిపై ముసలాసిముద్గర
ప్రాసగదాదిహేతినికరంబు మునుంగుగ వైచె నప్పు డా
యాసురసైన్య మార్గ్బు నతఁ డంతటఁ బోక విచిత్రఖడ్గవి
న్యాసముతో రథంబు కెలనన్ మెఱుఁగై మెఱిచెంద ఖొక్కనన్.

వ. అట్టియెడ నద్దనుజేంద్రుండు సముద్ధతక్రోధుండై శక్తి వైచిన.

శా. ఘంటాటంకృతితోఁ గృతాంతలగుడా కారంబుతో దిక్కు
లన్, మింట న్మంటలు గ్రమ్ముక్రమ్మఁగుతో నెక్కన్న

యాశక్తినై, కొంట న్నేను మలంచి పట్టికొని కోకొమ్మం
చు ప్రేసెఁ బెనఁ, వెంటఁ గీటి ధరిత్రి దూఱ నతఁ డ
వ్వీరుండు మూర్ఛిల్లఁగన్. 257

తే. అంతలోనన తేటినయసురనాథుఁ
జూచి కుంభాండుఁ డిట్లను శూరుఁ డైన
యతనితో నింక నీవు గట్టెదుర నిలిచి
పొడిమై నని చేసిన బ్రదుకు కలదె. 258

క. ఆయుధము దాఁకు టెఱుఁగఁడు
పాయము బలియించి తింతవడి మనల నితం
డాయతభుజుండు త్రింగును
మాయాబలమునన కాని మడియఁడు నీచేన్. 259

వ. అనుటయు నతండు రోషదహనదందహ్యమానమానసుం
డై యొండుపాయంబు చేయ నేరక మాయ గైకొనం
దలంచి. 260

క. ఉరగము నెప గొను గరుడని
పెరవున [1]నరు నణఁతు నని దివికి వెసదాఁటెఁ
సరథంబుగ సధ్వజముగ
సరథ్యసాహస్రముగ ససారథికముగన్. 261

వ. ఇవ్విధంబున. 262

క. ధీరుఁడు బాణుఁ డదృశ్యా
కాసుం డయి పోయి కలను గయికొని ఖడ్గ

1. నపు డతఁడు గగనవీథికి దాఁటెన్.

స్ఫారప్రచారపరుఁ డగు
నారాయణపౌత్త్రు నేసె నాగాస్త్రములన్. 263

వ. అయ్యస్త్రంబులచేత. 264

క. సందానదందశూకా
స్పందితసర్వాంగుఁ డయిన ప్రద్యుమ్నసుతుఁ
జందనగంధులు చూచిరి
చందనఫణివేష్టితభూరుహచందంబున ననిన్. 265

వ. ఇట్లు పాములచేతం గట్టువడి నేలఁ గూలినకుమారుం జేరి యరదంబుమీఁదను నెక్కించుకొమ్మని సొలసి బాణుండుఁ గుంభాండున కిట్లనియె. 266

క. కులకన్యాదూషకులం
పలఁ గోయక యున్న నేల తగ నగు నీనిం
బోలికలనికి బలి యిమ్మని
పలికినఁ గుంభాండుఁ డసురపతి కిట్లనియెన్. 267

ఆ. కలనఁ బడినవారిఁ గయికొని [1]కొని పోయి
పుండ్ల నోమి మగుడఁ బుచ్చు టొప్పుఁ
బంత మడిగి మగుడ బసర మిచ్చుట యొప్పు
నించునేని దాన యేలు టొప్పు. 268

వ. వినుము చెప్పెద. 269

క. భుజగర్వ మడఁగఁ జుట్టిన
భుజగాస్త్రము లిట్టు నట్టుఁ బొరలంబడినన్

---

1 పాట్లుపుం, ట్లోమి మగుడఁ బుచ్చుటొప్పుఁ బంత, మడుగ మరల బవరమిచ్చుట యొప్పుఁ గా, కించు.

గజబిజ లేదు మొగంబున
మఱి బాపురె యీనిఁ బోల మగలుం గలరే. 270

గీ. వేయిచేతులవాఁడవు వివిధసమర
విజయశాలివి దైతేయవీరవరుఁడ
నిట్టినీతోడఁ బోరాడ నెవ్వఁ డోపు
విక్రమక్రీడ సరిలేనివీఁడ కాక. 271

చ. ఇతనికులంబుఁ బేరు విని యేలఁ దలంచిన నేలు మేలు నీ
కతిబలుఁ డైనబంటు హృదయంబున రోషము పట్టితేని స
ఖ్యతను విధింప నేల యితఁ డాఁకటఁ బాత్రము నీవెఱుంగవే
ప్రతిసముఁ డౌను నాజ్ఞ గుంచగప్పుఁ బంతము రాజులు దప్ప రెన్నఁడున్.

మ. అనినం బండులు గీటికొంచు హృదయం బల్లాడ బాణాసురుం
డనఘా నీపలు కేసు దాఁటుదునె యీఁడన్యాయకార్యంబు చే
సిన సైరింపక యుంటి వంశమునకుం జేటైనయీకాలచే
టునిఁ గన్యాసులటాసమేతముగఁ జేర్తుం గాక కారాస్థితిన్.

బాణాసురుఁ డనిరుద్ధునిఁ జెఱసాలం బెట్టించుట.

గీ. అనుచుఁ జెఱసాలవారికి నప్పగించి
యాదవకుమారుఁ గూఁతును నసురవిభుఁడు
మనసులోపల సెగ్గించి మరలి పోయె
నాత్మమందిరమునకుఁ గుంభాండుఁ గూడి. 274

క. అంత నిట హరినగరిలో
నంతఃపురకాంత లెల్ల ననిరుద్ధుని సౌ
ధాంతరమునందుఁ దడవుచుఁ
జింతించుచు నింక నేమి చేయుదమనుచున్. 275

సీ. చెందమ్మివిరులలోఁ జెందుతేనెలు వోలెఁ
గన్నుల బాష్పాంబుకణము లడర
వలుదచీఁకట్లలోఁ బ్రాలుచుక్కలు వోలె
వేణీభరమ్ములో విరులు ప్రేలఁ
దూలుతీఁగెల వెంటఁ దూఁగుతేఁటులు వోలె
నసదునెన్నడుముల నారు లోలయ
[1]రాహుజక్కవలఁ జేరనిచంద్రికలు వోలెఁ
జన్నుల ముత్యాలసరులు పెనఁగ
తే. ముద్దుమోము లల్లాడ్చుచోఁ మూఁపులందుఁ
గన్న భూషణజాలంబు గళవళింప
మార్చిమార్చి చేతుల ద్రిగ్గ మడఁచికొనుచు
నింక నెట్లున్న యంచు నయ్యింతు లేడ్వ. 276

వ. అందుఁ గొందఱు. 277

సీ. చక్కనివారిలోఁ జక్కనివాఁడవు దాఁ
[2]గడుఁ బిన్నగాని పెగంబు వీడవు
బంటు నొచ్చినవోరఁ బలుకండవు నెఱవాది
సుఖభోగి చుట్టాలసురభి యంచ
బిడ్డ గ్రామ్ము సముంచి గట్టిదనం బెఱుంగఁడు
గరగర నైనముఁ గలయు నేర్పు
నూఁపరలాఁడు గాఁ డుపకారి సత్వశీ
లము గాని తనవాఁగు లాఁతివా ర

1 కేయిజక్కవలఁ జేరిన. 2 గడుఁ బిన్నగాన పగంబు వీఁడె.

తే. నడుపు గడానిబంగారురత్నంపుబొమ్మ
ముంగిటినిధాన మమ్మలముద్దు దమ్ము
లన్న యీతనిఁ గనదేని కన్నతల్లి
కడుపు మసిగాదె దయ్యమ! కరుణ లేదె. 278

వ. అని మఱియుం గొందఱు. 279

సీ. అఖిలలోకాధీశుఁ డగుచక్రధరునింట
నొకకీడుమాట నేఁ డొదవె నమ్మ
బాల్యంబునంద శంబరుఁ జంపెఁ బ్రద్యుమ్నుఁ
డతనిలా వెల్లిద మయ్యె నమ్మ
[1]కీడు లే దన దేవకీదేవిబలఁగ మొ
ప్పినఁ బాలలోఁ బండ్లు పిసికి రమ్మ
యదువీరులు ప్రమత్తు లని మున్ను మెచ్చని
చుట్టాలు నగ సేగి చూపె నమ్మ
తే. చెడఁ దలంచిరి గా కేమి సిలుగు చింత
లేని యిన్నాటి కొరు లింత పూని రేని
గడచు నింక మారతిదేవికడుపు చల్ల
నగుట [2]విధి యిన్ని గలిగించె నక్కటకట. 280

క. మధుమథనక్రోధానల
మధికముగా మండ నూఁదున వ్వెంగలికిఁ
విధి యలుగక [3]మును మృత్యు
క్షుధార్తివిస్తృతాస్యపదవికోఁబ యలుగదే. 281

1 గడలేదనఁగ. 2 విధి గన్నికలు చేసె నక్కటకట. 3 మృత్యు
వునకు.

సీ. అనిరుద్ధసింహంబు నంటి చూపునసేఁ ద
ప్పిన కరి హరితోడఁ బెనఁగ నున్న
యదుపుంగవుని కంటె యధికారి ముసఁగించి
వేదశాఖివిభుఁ డైన దిగులు చోఁచఁ
మురవైరిసేడన మూఁడులోకంబులు
బ్రమసంగ మనకేల పలవరింప
నద్దేవుమనుమని నట్టిరా గెలుటు నాతు
ననుఁ [1]కేరడ మన్నఁ దలవరించు

తే. వెఱవ కొడక యొకనికి ప్రేలఁ జూప
నెంతవాఁ డక్కుమారుఁడు నోరెంత ప్రోడ
గలసి పాసి పోఁ జాలనికతన మనసు
నేలతలఁ గాల్గి నిలుచుటు నిజము గాక. 282

ఆ. అనుచు నుండ లేక యుగ్రస్వరంబున
నేడ్చి రంతిపురమునింతు లెల్లఁ
బురజనంబు లెల్లఁ గుందిరి నాఁడు హా
యంగనారవంబొ యని తలంప. 283

వ. అట్టియెడ వీరభటులు గవనియందును జనుదెంచి యెక్క
డెక్కడ యనువారును నేమిమి యనువారును నెవ్వ
రెవ్వ రనువారును నిలు నిలు మనువారును బోకు పోక
నువారును నగుచుఁ గళవళించి యక్కుమారునిఁ గానని
ష్టం బూరక యదృశ్యుం డయ్యె నని యెఱింగి విస్మయం
బున. 284

1 గోఱడ మె.

గీ. హలధరుండును హరియు సాత్యకియు మఱియుఁ
జేవ గలవారలందఱు బెరసి సభకు
నరిగిరి పురంబులో వీథు లంతవట్టు
నెఱుఁగ సన్నాహభేరి వ్రేయించి పిదప. 285

క. ఆ త్తెఱఁగున సభలోపల
చి త్తఱమునఁ గూడఁబడినవర్ణితసామం
తో త్తములలోన విపదుఁడు
మ త్తక్ష్మాపాల మనసు మండ నిటు లనున్. 286

చ. ఒకఁ డనిరుద్ధుఁ బోవుటకు నుల్లములో వగ లేదు నాదునై
నికులఁదలంప కిందు రజనీసమయంబునఁ జొచ్చి యెవ్వఁడో
మకుటముపన్ని నాశిరముమానికముం గొనిపోయె నంచు ని
ష్పుకలఁబొరల్చినట్లుమదిపొక్కెడునెక్కుడుభంగపాటునన్.

క. కన్కుండఁ గంటిపాపం
గొన్నట్లు మొఱంగి బాలుఁ గొనిపోవుటకై
యన్నిమ బంధుయుతముగ
మన్నిగొనక యున్న నేటిమాటలు మనకున్. 288

క. నాపుడు సాత్యకి యిట్లను
దేవా కుఱఁగటనె పదకి తెలియఁగ వచ్చుం
జూపే చోరులఁ జారుల
చే పీటికి పవ్వ వారు చిక్కుదు రింతన్. 289

ఆ. అనుడు దనుజవైరి యాహళికుఁ బంచిన
నతఁడు చరులఁ బంచె నాక్షణంబ
గజతురంగరథనికాయము లెక్కి వే
యుఱుగువెంచి సాప లరసి యరసి. 290

గీ. కలయఁ దిరిగిరి హైమవతకం బనంగ
మఱి లతావేష్ట మన వేణుమంత మనఁగ
ఋక్షవంత మనంగ మహీంధరముల
సంతఁ బోక యుద్యానంబులందుఁ జొచ్చి. 291

వ. అరయుచుండి రాసమయంబున సేనాపతి యగునాదృష్టి
వెఱచి పఱచి నారాయణున కిట్లనియె. 292

క. ఏ నొకటి విన్నవించెద
దానవకులమథన పెద్దపడవున నూఁడిం
బూని వినిపింపఁ గలపని
యౌనో కాదో విచారి మని పలుకఁ దగున్. 293

క. [1]వెస చెడి మైందద్వివిదులు
నసిలోమపులోములును హయగ్రీవుండున్
[2]వసి మాలి సాంభసాల్వులు
నిసుంభనరకులును జెడిరి నీఖడ్గమునన్. 294

గీ. మఱియుఁ గొందఱు నీచేత మడిసి రంత
మిడి యడఁగఁ జొచ్చి తనుసూను నడచలేను
పారిజాతంబుఁ దెచ్చుచోఁ బ్రదిమి పోరు
నిర్జరాధీశుఁ డోకయుండును నిన్నుఁ గాంచి. 295

శా. నాకుంజూడ మనంబునంగుతుకమయ్యెడ్డా నాకేశుఁ డిబ్భంగిఁ దా
నేకొంపోయినవాఁడు వాఁడు దగువాఁడే గౌతమస్త్రీరహా
స్వీకారాదులు తచ్చరిత్రములు నాచే క్రొత్తగా నేల క
ర్ణాకర్ణిం గథలందు మున్ను వినమే నానాప్రకారంబులన్.

1 కస. 2 వసి మాలి.

వ. అనుటయు దనుజవైరి విచారించి నిట్టూర్పు నిగిడించి. 297

క. నాతండ్రి సురపతిపై
నేతప్పును లేదు మన మనేకవిధములన్
దైతేయవధము చేయుట
యాతనికార్యంబ మనల నతఁడు విడుచునే. 298

వ. అట్లుంగాక. 299

గీ. ఉత్తముండు హితము చేసి యూరకుండు
మధ్యముండు హితముచేసి మాఱు వెదకు
నధముఁ డోరుచేయుహిత మైన నణఁచి పుచ్చు
హితమునకు నెగ్గు చేయువాఁ డెవ్వఁ డగును. 300

క. చేసినమే లెఱుఁగుదు రొరు
గాసింపరు కుచ్చితంపుఁగఱద లెఱుఁగ ర
త్యాసక్తసౌహృదులు [1]స
త్యాసీనులు సురలు వార లపకారకులే. 301

క. ఇప్పుడు నీపలికినపలు
కొప్పదు ప్రద్యుమ్నతనయు నొక్కతె వలపుం
ద్రిప్పులఁ బడి కొని పోయెను
దప్పిం బుంశ్చలికి నేటితగవుం గిగవున్. 302

వ. అని చింతించుచున్న మురాంతకునకు నక్రూరుం డిట్లనియె.

క. మనపని దనపని దనపని
మనపని గా నడఁచు మతఁడు మనము నొకఁడు మా
చినవా రిందఱు మోచిన
యనువున నీతోడుపడుట యతనికిఁ గీడే. 304

---

1 స, త్యాసితు లగు.

ఉ. ఎట్టికబుద్ధి నైనఁ దనయిష్టసహాయుని కిచ్చు వేడ్కనే
పట్టెడుచోటు గాల్చుకొను బాలిశుఁ డెవ్వఁడు గల్గఁడే సుగర్వమునం
దట్టి యతండె నిన్ను దనుజాంతకుఁ డుగ్రవిరోధ మీఁటినన్
బుట్టెను నిద్దఱుం ద్రిదశభూతలరక్షణ మాచరింపఁగన్.

క. వేసటలఁ గాన మానుష
భావంబున నవతరించి పని పూనినయా
దేహాది దేవుఁడవు నీ
వేవిధమున హాని నీకు నిటు చేయంగన్. 306

వ. అనుటయు నచ్యుతుండను. 307

శా. గంధర్వాసురయక్షరాక్షసుల కీకార్యంబు సాధింపనే
[1]బంధక్రవ్యాహృతుండ నైనవాఁడ నిదలంచిన బ్రత్యర్థివిద్వేషార్థ
ప్రస్కంధావనివిహారులఁ గూలఁగ ద్రుంచెద నట్టి గాసింబెట్టి
[2]బంధుభ్రాంతి శాలింపఁ జెప్పినట్టి మనుమని బ్రోవఁగ వచ్చితిని జెప్ప [దన.

క. అనుటయు నచ్యుతుఁ డనిలపు
మనంబున నిలుకడను బాదిమాగధగణముల్
వినుతించినఁ గైవారము
లనర్గళంబుగఁ జెలంగె నాస్థానములన్. 309

వ. తదనంతరంబ మున్ను వారియునికిపట్టులు. 310

ఆ. కూడి గిరులుఁ దరులుఁ గొల్లంబుఁ బల్లంబు
సరసి మిట్టఁ బుట్ట నడవిఁ బడవి
యోపి తోలలు సెలలు నోలంబుఁ గుంటంబుఁ
జూచి క్రంత గ్రంతఁ జొచ్చి వచ్చి. 311

1 బంధవ్యాహృతుఁ. 2 బంధ.

వ. మధుసూదనుసభామందిరద్వారంబున నిలిచి యిట్లనిరి. 312

క. తిరిగితిమి గాలి కైవడిం
జూపఁ గూడనిచోటు లెల్ల సూర్యమరీచుల్
పరగనిసెలవులు చూచుట
యరుదే యనిరుద్ధుఁ జూడ నలవడ దయ్యెన్. 313

తే. ఇంక నే నిక్కఁ బడవుదు మెఱుఁగఁ జెప్పఁ
డనుచుఁ గన్నీరు దొరుగంగ నవుడు గఱచి
కొనుచు బొమగంటు పెట్టుచుఁ గొంద ఱచట
నొండుపాయంబు నేరక యున్న యంత. 314

మ. చెలఁగెం దూర్యరవంబు శంఖములు మ్రోసెన్ శౌరిచిత్తం
బునం, బళుకొత్తెంగఁ బ్రమోద మట్టియెడ నాదైత్యారి
యేకాగ్ర్యముల్, నిలుప న్నేరని వాఁడ నైయు మనుమనిం జేఁ
బోఁగొదన్ వార్ధిలోఁ, బల సున్నన్ మును గొంత జాడ
గొఱఁగింపం జాలువాఁ డెవ్వఁడో. 315

వ. అనుచుండె నాసమయంబున. 316

శా. సారాపారనగాధిరాజతనయాపాంగేక్షణోదంచిత
శ్రీరాజత్పులకావళీవరతనుప్రీతిప్రకాశాంతరా
కారుణ్యామృతవర్షి భాషణవిధాకల్యాణరత్నాకరా
దూరీభూతతరాంతరాయనివహా దుష్టాత్మశిక్షాపరా. 317

క. దోషాకరజయభూషా
దూషితనిశ్శేషితారి దురితపరాళీ
భీషణఘోషాఢ్య యశః
పోషణనిత్యాభివృద్ధ పుణ్యసమృద్ధా. 318

మాలిని.—

నిగమనివహరంగా నిత్యమానాంతరంగా
విగతజననసంగా వీతభేదప్రసంగా
ఖగహిమకరనేత్రా గౌరనీలాభ్రగాత్రా
జగదధికృతపాత్రా సమ్మదోద్యచ్చరిత్రా. 319

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతంబైన శ్రీమహాభారత కథాసంతతంబున శ్రీమత్సకలభాషాభూషణ సాహిత్యరసపోషణ సంవిధానచక్రవర్తి సంపూర్ణకీర్తి నవీనగుణసనాథ నాచనసోమనాథ ప్రణీతంబైన యుత్తరహరివంశంబునందుఁ బంచమాశ్వాసము.

షష్ఠాశ్వాసము.

క. శ్రీకలితయోగిహృన్నా
ళీకాంతర్నిజనివాస లేఖాధిపసం
ధ్యాకాలమూలజనన
స్వాకారోంకారరూప హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

చ. తెలతెల వేగునంత నరుదెంచు సభోమణివోలె నారదుం
డలరుమొగంబుతో సభ రయంబునఁ జొచ్చినఁ గంసవైరియు
క్కొలువు నమించియు న్ననుగుంపఁగఁ బీఠముడిగ్గియు న్మునిం
బలుకుల గోప్రదానమధుపర్కములం బరితృప్తుఁ జేసినన్. 3

చ. అతఁడు సితాంబరాభరణ మైనమహామణిపీఠ మెక్కి య
చ్యుతు నిజసింహపీఠగతుఁ జూచి మురాంతక యెంతచిన్నవో
యితి మది నెంత వంత గల దీయదువీరులు నేల చాల ధీ
రతఁ దరలించి చిత్తముల రాఁజెదరన్న మురారి యిట్లనున్.

క. మునినాథ చెప్పఁ జిట్టలు
మనయనిరుద్ధుండు నిన్న మగువలు గొలువం
దనయింట రాత్రి నెమ్మది
నునికి గలిగెఁ బిదప నున్నయునికన యడఁగెన్. 5

నారదుఁడు శ్రీకృష్ణున కనిరుద్ధునివృత్తాంతము చెప్పుట.

ఉ. నాపుడు నారదుండు యదునాయకవీరులఁ జూచి యద్భుతా
రావరణంబు చూచితిని రాత్రి నిజం బనిరుద్ధబాణబా
ణావలిచేత నాదితిసుతాత్మజకై చెలి చిత్రరేఖ సం
ఖానస నక్కుమారవరుఁ బట్టుటనయ్యుష వాని ముట్టుటన్.

క. బలివాసప్రులును బోలెం
దలపడి రనిరుద్ధబాణదైత్యులు వేచే
తులవాఁడు రెండుచేతుల
చెలువునిచేఁ జిక్కె మాయ చెకొని భీతిన్. 7

చ. తనచతురంగసేనలు శతంబులు వేలును గోట్లునుక్ ధరం
బెసఁగొనఁగూల్చి వీఁడుగడు బెట్టుచుఁ బెనుఁబాముకట్టునక్
దసువు మునుంగఁ గట్టె వినుదానవసూదనయింతభంగమే
మనుజుఁడునోర్వఁడన్న పరమాపరమాత్మజయాభిలాషికిన్.

చ. అని ముని చెప్పినన్విని మురాంతకుఁ డంతనుభంగి దైత్యుపైఁ
గినిసి ప్రయాణవస్తువులు కింకరకోటికి నప్పగింపఁ బో

యిన నగి నారదుం డనుఁ యుచ్చ్రితకం బదునాల్గువేలయో
జనములనున్న వాఁడవుగఁ జాలు నెమూనసవర్గకోయూనముల్.

క. గరుడని దలఁపుము వగరం
బొరిగొని కీర్తియును విజయముం గొను మనుచున్
హరి నుబ్బుఁ జేసె మునిభూ
సురపుణ్యాహములతోన సుదతులసేసల్. 10

సీ. తలఁచె నాగాంతకుఁ బూనవాహనుఁ డంత
నతఁడును దోఁచెఁ గెంపారు మేనుఁ
[1]గుంతంబు లన నొప్పుగోళ్లును భుజములు
రెండు రెండులు రెండు రెక్కలు మెఱయు
నన్ని వేదంబులు నాఱంగములతోడఁ
జదివి శ్రీవత్సాంకజలజనేత్రు
రుచి మీఱఁగా నూర్ధ్వపుండ్రముఁ డై సమధిక
కరభూషణుఁ డై కెంపు గలుగుసాటి

తే. తలము లమరంగ గొప్పసిద్ధప్రతతులుఁగు
దనర సింహాసనాసనుఁ డై తరుణికోటి
దీప్తిసముఖుఁ డై యోజసుదీర్ఘబాహుఁ
డై తరుణసుకుమారుఁ డై హాస్య మెసఁగ. 11

వ. తదనంతరంబ. 12

క. భూతములు కాత్మ యాత్మకు
భూతంబులు దాన యగువిభుం డితఁ డనఁగా
నీతం డష్టవిభూతి
ఖ్యాతి నడరెఁ బ్రీతుఁ డగు ప్రజాపతి చేతన్. 13

1 గుంతలంబులు నొప్పుగోళ్లను.

గీ. సాధ్యులకు దేవతలకుఁ బ్రజాపతులకు
శాశ్వతుఁ డితండ యని దివ్యసంయమీంద్ర
సూతమాగధవందిసంస్తుతులు చెలఁగ
శ్రీవిభుం డాసుపర్ణునిఁ జేర వచ్చె. 14

క. దేవుఁడు సాత్యకిఁ గనుఁగొని
నావచ్చినయంతదాఁక నగరమునకు నీ
కావలి సుమ్మని సుతబల
దేవసహాయుఁ డయి వైనతేయుని నెక్కెన్. 15

క. గెలుపును బాణుని వానికిఁ
గలవారిని విజయలక్ష్మిఁ గయికొను టరుదే
కలనఁ బడాలు మొగంబుల
మలఁకుదు నీపనుపుఁ జెలఁగె మాగధరవముల్. 16

గరుడని నెక్కి కృష్ణుండు బలభద్రప్రద్యుమ్నులతో దండయాత్ర వెడలుట.

గీ. ఆకసంబున నెంచేగుహారికి సిద్ధ
సాధ్య చారణ గంధర్వ సంయమీంద్ర
వివిధసంస్తుతుల్ పుష్పలవంపువులు చేసె
జయజయారావములతోడ సకలదిశల. 17

తోటకవృత్తములు.—జయజయ మంగళసంగతరూపా
జయజయ పావకసంభృతరూపా,
జయజయ కల్పితసాగరకూపా
జయజయ ఖండితశాంకరచాపా.
జయజయ మస్తకవిస్తకలాపా
జయజయ కౌస్తుభచారుకలాపా,

జయజయ కాళియసారవిదారా
జయజయ కంసనృశంసహకోపా.
జయజయ ఘాతవిశంకటపాపా
జయజయ మోహనిశామణిదీపా,
జయజయ పావలసత్పరిదీపా
జయజయ విక్రమశాసితభూపా. 18

చ. జయజయ శంఖచక్రధర శార్ఙ్గగదాధర శ్రీధరాధరా
జయజయ భక్తిభావితనిశాచరఖేచరచిత్తగోచరా
జయజయ కల్మషాపనుద శాంతిహృదాస్పద చిత్తసన్ముదా
జయజయ భూతభావన ప్రజాకలితానన లోకపావనా. 19

మ. జయ నారాయణ పుండరీకనయనా శార్ఙ్గీ జగన్నాయకా
జయ పీతాంబర భక్తవత్సల విరించస్తోత్రపాత్రక్రియా
జయ జంభారివిరోధివిక్రమకథాశ్లాఘావిఘూర్ణక్రమా
జయ గోవింద ముకుంద మందరధరా శౌరీ మురారీ హరీ.

వ. అని యివ్విధంబున దప్పుదప్పుల నిప్పులొల్కుటప్పుల జయజయా
శీర్వచనంబులు దుర్వారసమరగర్వంబు నిర్వాపణంబు సేయ
నజేయవిక్రమధురంధరుం డయినవిశ్వంభరుండు. 21

క. హరితేజము హరికాంతియు
హరివిభవము హరిభయంకరాకృతి హరివే
గిరము హరివిక్రమంబును
హరి యనుపేరిటికి లక్ష్మి నాపాదింపన్. 22

చ. గరుడనికాంతికిన్ హరి పొగడ్త యొనర్చు నిజప్రభావరం
జన పరగించురూపము గృపానిధి గైకొని యొప్పె నప్పుడో
నరవరచంద్ర నాఁటిజతనంబు మనంబున నాఁటి నేఁటికిన్
బోరిఁ బోరిఁ దృప్తి లేదు ననుబోఁటికి వేఱుతలంపు లేటికిన్.

వ. ఇట్లు దివ్యరూపధరుం డై. 24

క. విలు నమ్ము సంకుఁ జక్రముఁ
బలకయుఁ గౌక్షేయకంబుఁ బాశము గదయుం
గల యెనిమిది చేతుల దాఁ
పల వలపలఁ దాల్చె శౌరి బాణునియనికై. 25

చ. పడగలు వేయి చేసి బలభద్రునికిన్ హరి పాఁపలాగుతో
నొడలును వేయిరూపముల నొప్పఁగ నప్పుడు వైనతేయుపై
విడిసిన వేయిశృంగముల వెండినగంబును నంజనాద్రియుం
దడఁబడఁ జేసి రిద్దఱు నుదంచిత భానుయుగంబు చాడ్పునన్.

శా. ఉద్యద్విక్రమకేళికిం గలన నుద్యోగించువాఁడైన యా
ప్రద్యుమ్నుండు సనత్కుమారతనుఁడై భాసిల్లె నమ్మువ్వురున్
మాద్యల్లీల ధరించి దాఁటెను గరుత్మంతుండు విద్యాధరీ
పద్యావిద్యుదనర్గళానిలదురాపస్వర్గమార్గంబునన్. 27

వ. ఇట్లు వన్నెగారి నగారినగరిపొరువు తెరువునం జనునప్పుడు
చప్పుడుచే ఱెక్కలమొక్కలంబుచే రేకులనీకులచే గగన
గంగాభంగంబుల భంగంబులకు నెలవు లనుపవనంబుల జవం
బుల లసంబులఁగ దెలుప నవ్వినతాతనయుండు తనతమ్ముఁ
డగుటం దెలుప నిలుపరాక పరా కయినయనూరుండు
రెండుకరంబుల నురంబులావునం బగ్గంబు లగ్గలంబులుగాఁ

గుదియింప నది యింపక వ్రేఁపున సనసుగొనక యేణా
కలు వైచిన పచ్చమాఁపులయొప్పు మాఁసల సీసలఁ
గావలి నడపుమహారథంబు నతఁగొనుచునంబు లాఁచునఁ
బింగళుం డంగలార్చినదండుండు పండెం దినంజుక్కంబడమిఁ
దనయొడమిఁ దానడిమిఁదడిమినిజంబుగా నది గాఁగవించి
గోచరు లగుఖేచరుల నడిత్రోనం ద్రోసిని నసుగ్గు వత్తెంప
నిలింపదంపతులనగవులు చలింప నప్పులుఁగులుంతసిగలులుపేలు
లలోఁ జిక్కిన చుక్కలు తెక్కలు గదలం బోఁడవ్రునసుండి
పడి పొడవడంగి నడినడి జడిపడఁ గడిపోటులునసీసల
నుపలించుసురతరువులశాఖలు రేఖ లెలసిలసుం గలసినఁ బేలు
పిసప్పు డప్పుత్తత్రి నతిపత్త్రపత్త్రచిత్రి చూఁచి యెలప్పున వైదు
మలపునఁ బలపానేరక యురుగాకొమస్సు యుస్సు భోగముల
విమానంబులు చిందఱవందఱ లయి ఘంటలు పెంటలు
గొన రాలియుఁ బడగ లడ గలుగఁ బడలు సడలియు
నల్పంబులు శిల్పంబులుం బొసఁగుల గలవులు పలువలం
గడసిడుఁ జెందులయుగంధములుమింగులు మందు లందుల్కను
జెదర మఱిగ్ గాళోదధిదారి యుగళం బ్రాగ్ బ్రాగిల
దిశలు దుర్గశంబులుగ నిగ్గులు జగ్గులుగా మేఘంబులు
మోఘంబులుగాఁ గిన్నరులు గన్నరులుగా భూతంబులు
భీతంబులుగా రయంబుగఁ డెందపు జయంబుబండెపున
నయి యురుగు నట్టియెడ దేవతీరములుండు పట్టణవనము
నితో నిట్టనియె. 28

సీ. బాలార్కబింబంబు పరగించి రేఁగుండ
మనమీఁదఁ జల్లినమాయ లేదు

కోంతంబు మెఱుఁగులు గుప్పించి మెఱుఁగులు
మనమీఁదఁ [1]జిలికినమహిమ లేదు
హరజటామండలం బడరించి క్రొమ్మించు
మనమీఁదఁ జిమ్మినమమత లేదు
కమలభవాండంబు గదలించి సలిలంబు
మనమీఁద ముంచినమహిమ లేదు

ఆ. పసుపునిగ్గు పోలఁ బ్రద్యుమ్ననకు నాకు
నీసుఁ జాయ మేన నివ్వటిల్లఁ
గనకభూధరంబుఁ గదిసినవారమో
కాక వేఱలేఁగొ కమలనాభ. 29

చ. అనుడుఁ బ్రలంబవైరికి మురాంతకుఁ డిట్లను నిగ్గిరిప్రజం
బనునగరంబు గాచికొని యాహవనీయము మండుచుండు న
య్యనలముచాయఁ జూపె మన మందఱము న్వరవర్ణినీఘన
స్తనవరవర్ణినీద్యుతికిఁ దానల నైతిమి ప్రీతి మీఱఁగన్. 30

క. నాపుడు నీలాంబరుఁ డ
ద్దేవునితో దీని కెయ్యది యుపాయంబో
నీ వెఱుఁగు దేని వేగమ
కావింపుము ప్రతివిధానకరణం బనినన్. 31

మ. వినతానందనుఁ బ్రీతిఁ జూచి పలికె న్విశ్వంభరుం డిప్పు డీ
యనలం బార్పు మనంతరక్రియ నిరాయాసంబునం జేతనా
నని యన్నాగ గరుడండు రెండెఱకలన్ భాగీరథీవారిఁ గై
కొని యయ్యాహవనీయమార్పగురిసెంగోలాహలోత్పాదియై.

---

[1] బాలసిన.

క. నరనాథ యప్పుడు నీలాం
బరుఁడును బీతాంబరుండుఁ బ్రద్యుమ్నుఁడు ను
ర్వ్యాగు మూఁడుజగంబులుఁ జూ
లరె సాధింప నని నాతలంపునఁ దోఁచున్. 33

వ. తదనంతరంబ. 34

మ. విహాసం బొలుచుఁ బలినాథుండును మహాగోత్రాన్మహాగోపురం
హాస్తగుహాస్తములఁ బ్రోది సాగిన నాగిరిప్రజనములకు నగ్రజ్ఞ
దప్రజథా, ని హింతాపాదపు ప్రసారము మ్రానుచ రాగ్ని ప్రస్ఫు
లాం ఉ ాండ దృస్యహా మాన్యతాబిత్తు ప్ర దనివిజాజ్వ
ల్యమానాంగు డై. 35

వ. తమలోన. 36

ఉ. ఎక్కడివారొకో గనుమఁ డెక్కడనొగఁ గలవారు సీరపా
ణెక్కడనుందు లోకుల కనేకవిభూతి శోభిరంగులు
ముక్కటి మూఁపురిక్క డను మొక్కలు దుర్గ దేవులనుఁ జి
క్కుకనదూపనత్రయము సోప్పటు డేట్టనత్రసములో.

వ. పురారియును చరాగ్నులు పరాక్రమింపనగునునుమునీ. 38

క. దానవుఁ డోకఁడు మనోజన్ముఁ
డా నేఁడి విని బాణు చేత నాలేలాను లిలల
గేను విన లెఱుఁగ గనుఁగొను
మా నా కెఱిఁగిం తనుడు సమాలోకించున్. 39

గీ. మంటబోదులు కలసఁ గల్గుపసనుమ
దహనస్పృష్టమహాబలతనుండు లసఁగ
నుద్భటులు స్వధాకారాత్రిసాలు దుమారి
తోడఁ దలపడి యొగుడుఁ బోలఁగి చనిరి. 40

వ. మఱియును. 41

కృష్ణుఁడు గిరివ్రజపురరక్షకు లగునగ్నుల గెలుచుట.

క. పోరిరి మురారితో రణ
పారంగతు లయి పతంగపటహాస్వర్ణాం
గారభ్రాములు స్వాహా
కారాశ్రయు లేవు రనలకాయు లజేయుల్. 42

క. ఆహూతము లయి జ్యోతిష్టో
మహావిర్భాగములు రెండు [1]మంటలు వపుష
స్మహిమ మయి నడవ నడుమను
సహాయుఁ డయి యంగిరుఁ డనుసంయమి నడచెన్. 43

చ. అరసెముగ్ర సుదగ్రుఁ డగునంగిరసుం గని నెమ్మొగంబునన్
దరహసితంబు చెన్నెసఁగ దానవసూదనుఁ డల్లనిట్లనున్
మరలు మునీంద్ర నీకు వసమా యసమాయుధశేళి గెలికిం
దరను మదీయసాయకవితానము మానము గోలు పుచ్చదే.

మ. అనుడుం గోపము రూపముం బడసిన ట్లమ్మానిశూలంబు చే
కొనినారాయణుప్రాణముల్ రణములోఁ గోడాడఁ జూడన్ జ
నార్దనుఁ డాశూలము నర్ధచంద్రవిశిఖవ్రాతాహతిం ద్రుంచి
యు, న్మునివక్షంబు ముహుర్ముహుఃక్షురదసృఙ్ముద్రాతిరౌద్రం
బుగాన్. 45

శా. స్థూణాకల్పనిశాతబాణనిహతిం దూలించి సోలించినం
బ్రాణత్రాణపరాయణుల్ హుతవహుల్ బ్రహ్మాత్మజుల్ నల్వుర

1 మంటల పురుషుల్.

బ్బాణుం డున్న డకుం గళీబసముఁ జూపి దెచ్చి దాలోచిత
త్రోణీభాగపరాగధూసరితవిస్ఫూర్జద్గళశృంగావయవమున్. 46

క. [1]అంగిరసుఁడు పెల్లగిల్లిన
సంగరజయ మమరఁ బాంచజన్యముఁ బూరిం
చెం గంసారి ముందఱ
మ్రింగినవాని నుమియునీలమేఘము పోలెన్. 47

చ. భయరసమగ్నులం బ్రథనభాగ్యము లుబ్బఁగఁ దేవసంఘముల్
నయనవిలగ్నుల న్విపులనాదయుతాన్వితులై బల
జయమతిసగ్నులం బ్రణవసారసలగ్నుల సగ్నులం బలే
శయుఁ డయి యుండు నా విధము సాంగ గిరిప్రజ నాథునిన్.

మ. బలివిధ్వంసనుఁడుం బ్రలంబరిపుఁడుం బ్రద్యుమ్నుఁడున్ శంఖ
ముల్, పలుచం బట్టిరి సప్తకాంతకగతుల్ పోటొత్తి యుద్ధాంగన
ముం, గలసెం దచ్చటుదర్ద్రసింహసహితోద్ధ్వాన మ్మాపొందియల్
పలుగోలాహలదోహలంబుగ ఖగప్రాకంబు నిండెను.

వ. అట్టియెడ మొట్టపడి గిరివ్రజంబు గడబడించినచుండియు గిరి
వ్రజంబు గబిబి భజించె సదసంతకంబున్నె యేమియునప్పటి
వ్రాతం బన్యోన్యసన్నస్యసన్నాహంబులు దేహాంగములు సంఘ
సంబులు రోసంబుల మోసంబుల నోసరించి నిలింపాది బాహువ
దపరంపరాపరిస్ఫురిశంఖనాదంబుల మోదంబులు సంభ్రమ
డింపఁ జలము డింపక యుంపకట్టులు తట్టులు గొనం జేట్లాను
నార్చియు నట్లు పలుగోట్లం గూర్చియు నేర్చియుఁ దానవుల
పెరవరుల కిచ్చియు మెచ్చియుఁ గొంతంబును కుంతంబు
లతోఁ బట్టియుఁ దట్టియు సత్త్వశంబులు కత్తశంబులు చేచే

1 అంగిరసుఁడు పెల్లగిలిన.

బోరించియు సారించియుఁ బరశువులు పరశూరుల కొసం
గియు నెసంగియుఁ జక్రంబులు చక్రంబులు వలుకక సవరిం
చియు విసరించియు బల్లెమ్ములు బల్లెమ్ముల విఱువ నమ
ర్చియుఁ జెమర్చియు సెలకట్టియలు సెలకట్టియల నిలిపియుఁ
వెలిపియు నడిదంబులు బెడిదంబులుగఁ గదలించియు ముద
లించియు శూలంబుల మేలంబులం జూపియు మోపియు
గదలు బోదలు మెచ్చం బోటించియుఁ దాటించియు పరి
ఘలు పరిఘలు గొన షైచియుఁ ద్రోచియు ముప్పిళ్లొ
నప్పిళ్లొ నసలకయుఁ గదలకయుఁ గఠారువులు వఠారుల
కొప్పించియుఁ దెప్పించియుఁ బిడియమ్ముల గడియమ్ములం
బన్నియు నన్నియు భేరీభాంకారంబుల దూరంబుల వారిం
చియు పేరించియుఁ బిందంబు లందంబులుగా మొనయిం
చియు బెరయించియు గజంబులకు ధ్వజంబు లెత్తించియుఁ
జొత్తించియు హయంబులకు జయంబు లాశీర్వదించియు
మటించియు స్యందనంబులకు వందనంబులు జేసియు డాసి
యుఁ గాలుబలంబులకు మేలుబలంబు లెక్కించియు నిక్కిం
చియు సవరణల సవరణ లక్షణంబు లక్షణంబునం బొడమం
గడమ వడనికింకరానీకంబునుం గింకరలోకంబును యక్ష
రాక్షసదానవగణంబులు గణంబులై యొయిది కదిసి నడవ
నారాయణుం డాఁకె నయ్యవసరంబున. 50

క. ద్విరదంబులు రదంబులు
హయములు నయములు నిక్కి సుక్కి నలవు న్నెలవుం
బురుడున గరుడున కలుకలు
చెరయ నెరయ శౌరి సీరిఁ బిలుచుక బెలుచన్. 51

శా. ధారాస్ఫారకృపాణబాణపటలీధారాంబుహారిం బచ్చనౌ
[1]ధారీశోణితశోణితద్రవనిపీతప్రీతభూతమ్ముఁ జే
స్ఫారం బన్నగయుద్ధరంగము లుదగ్రవ్యాప్తిఁ దీపిస్ఫురత్
స్ఫారస్ఫారవిహారసఘోరనటనారంభాటనస్ఫుటాటోపభూ. 52

క. తమనలుపురరుధిరంబును
సమరంబునఁ గ్రోలు బాణసైనికుల భుజం
గమయుతు రాక్షసులఁ గని
రమారమణుఁ బిలిచి నిలిచి రాముం డనియెన్. 53

క. ఆలంబులోన చక్కన
మేలంబులు గలపి మనలమేసులరుధిరం
బేలా క్రోలఁగ నిచ్చెదు
బేలా భూతములఁ బఱపు భీతంబులు గాఁ. 54

వ. అనుటయుఁ బాంచజన్యధరుండును పర్జన్యాస్త్రంబు వాయవ్యాస్త్రంబు
నొందించి దలంచి యాగ్నేయాస్త్రంబు ప్రయోగించెను.

మ. అసురాంతకాంతకనిరాసనాగమితేజమ్ము యాగ్నేయబాణంబు బా
ణాసురాంతఃపురావాసిస్ఫురదనేకాంగనాగ్ని పూర్వాగ్ని
శ్వసనానేకపక్షఘాతఘోషవనవాల్యఖ్యాపితనిస్వనంబు
భసితాకారత నొందఁజేసె హానిప్రాణిబ్బ ...

వ. ఇవ్విధంబున సర్వధనంబునం జింపబడినయపుడు ... రసికంబు
లనేకంబులు పొడసడంగి నిక్కనభయంబునం దక్కి సైన్యం
బునం గలబలంబులు గళవళించి మగిడి నిగిడి నగరంబు
చొచ్చిన వెనువెంట సంటం దాఁకెను స్థానకులుం డదియుం
డయి తోడన చొచ్చె నక్షీణుఁడు. 57

1 ధీవీరోద్యద్ధృతిప్రఘోణితప్రసవసంప్రీతిరాత్మ్యత్ర ... 2 బలాగ్నికాళి.

క. నానావిధాంగుధంబును
నానావిధసైన్యరవము నానావిధభ
ద్రానేకపఘోటకరథ
సైనికమును సైన్యప్రమథసైన్యము దోఁచెన్. 58

చ. పలకలునొడ్డనంబులును బాసటచేయఁగఁ గత్తిగొంతముల్
బలుసబళంబులు న్వెనుకఁ బన్నిన విండులవారు పైపయిం
బలముగఁ దోఁప వాయుపప్రచండము నేనికపిండు దేరుమూఁ
కలుఁ బరిపాటిమై సమరకౌతుకహేతుకమై చెలంగఁగన్.

సీ. నిస్సాణముల మ్రోఁత నింగి ముట్టి మురారి
పాంచజన్యముతోడ బాదరింపఁ
గరులతొండములసంగడి నిక్కి తాలాంకు
పలుఁదనాఁగటితోడ నక్కలింపఁ
దురగఖురోద్ధూతధూళి దిక్కులఁ బ్రాఁకి
భుజగారిటెక్కలఁ బూజ సేయఁ
గపవాలయుచులు భాస్కరకరంబులఁ ద్రోచి
ప్రద్యుమ్నశరములఁ బంత మడుపఁగ

తే. సరదపములు గాల్బలంబుల కడ్డమైనఁ
గ్రింప మీఁదను దెరువు లై క్రిక్కిఱియఁగ
దక్కపములుఁ గొంతములు జల్లెడెలు మలంగఁ
బ్రమథదైతేయుసైన్యంబు బయలు మెఱసె. 60

క. ము న్నాకసమున సేనలు
పన్ని హరినొంగ్ని చేత భస్మిత మగుటం
గన్నారఁ జూచి మఱియును
సన్నాహముతోడ నడిచె సైన్యము ధరణిన్. 61

వ. అట్టున్న సేనలం గనుంగొని సింగంబునుంబోలె పొంగిన
కిట్టునియె. 62

ఉ. ఈచతురంగసేనయు నెక్కుడు వేసవి నిక్క నాపటిం
జూచెద నా యుకింపనిది తూపులఁ దీవులతోడ ద్రుంచి వే
లాచలసీమ లట్టు కరులకా హయలాగ లయించి సుస్థిరా
వై చెద వైజయంతపులు నంచన బాహుబలిష్ఠ చించనన్.

వ. అనుటయును విశాలంభసంఘము 64

శా. నాచిత్తంబున నిత్యరంగపాడి పుణ్ నాగరిక నవ్యక్త్రదనం
బ్రాచీనజ్యోత్స్నఁ బ్రసనానుసరసం బ్రసన్నవక్త్రంబు సిన్నస హా
లాచాతుర్యము దానిలకా నలసిలా లక్ష్మీ నవారిని ధా
త్రీచారంబున మోహారిణి యముష్య దానిజ దేహ దిక్కులను.

వ. అనుటయును బలంగనత్త నుముకి ననత్తరించి ననుచేన
సుతునితలంపున కనుగుణంబుగ నడచి నడచి యుంగిర గ్గు
జాగిలనలు సుగోపాలుపాకిక బ్రబలంబులు గనలించియు
ననలించియుఁ గడంగి యాటడంగ నాశీనంబులు మెలుగు
పెలుచనం బోనివి పల్లాడివి హాస్తినులమస్తకంబులు ధర
సురలించియుఁ బొరలించియు మించి మయుజంచి మించిన
తురగపళంబులు బోలియుంచియు నిలయుంచియు నపదం
బులు చక్కలు నాయు తక్కల విద్రించియు నద్రించియుఁ
జేరెలమి పలపడినసీరుల నారెలం జట నాగులు ప్రసిట్టు
చేసియు మందుకొని యున్న తుండాలంబులతో గండంబులు
నట్టికొని గుండెలు నగులం దన్నియుఁ గడిమిఁ గడచన్న
పన్నగ యుటరాపసులఁ బెడచేత త్రసియు డాసియుఁ
బాసియు లాసియు వాసి చెడక కలకలంబులు సేసూపల

కలవారి నూఁగుటంబుల నింగికిం జిమ్మియు పఱిపఱిగా నఖం
బుల వ్రచ్చియు విచ్చియుఁ జొచ్చియుఁ బెచ్చు పెరిగి
నచ్చు బేతాళంబులం బాతాళంబు సొర నడిచియుఁ బిడిచి
వైచినచందంబున మడఁచి త్రోఁచియు సరసాన బెరసినం
